# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం
23 జనవరి 2026


# రోడ్డు భద్రత.. ప్రతి ఒక్కరి బాధ్యత

## ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**ట్రాఫిక్ నియమాలు పాటిస్తేనే ప్రమాదాలు నివారణ.. డీఎస్పీ సతీష్...**

**అశ్వారావుపేటలో 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా అవగాహన సదస్సు...**



**దమ్మపేట, జనవరి 22(నినాదం):**

రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టింది. దీనిలో భాగంగా అశ్వారావుపేట అగ్రికల్చర్ కాలేజీ ప్రాంగణంలో 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని గురువారం పాల్వంచ డీఎస్పీ సతీష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ హాజరై ప్రసంగించారు. విద్యార్థులు విద్యతో పాటు సమాజంపై బాధ్యత కలిగిన పౌరులుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. నేటి యువతే రేపటి దేశ భవిష్యత్తని, వారి చేతుల్లోనే సమాజ మార్పు ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రతిభ కలిగిన విద్యార్థులుగా మీరు ఎదుగుతూనే, సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడానికి వారధులుగా నిలవాలని ఎమ్మెల్యే సూచించారు. విద్య అనేది కేవలం ఉద్యోగం కోసమే కాకుండా బాధ్యతాయుత జీవన విధానాన్ని అలవర్చుకునేందుకు ఉపయోగపడాలని అన్నారు.

ముఖ్యంగా రోడ్డు భద్రత విషయంలో విద్యార్థులు ఆదర్శంగా నిలవాలన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడే బాధ్యతతో ఎల్లప్పుడూ విధుల్లో నిమగ్నమై ఉండే డాక్టర్లు, పోలీస్ అధికారులు తమ విలువైన సమయాన్ని కేటాయించి విద్యార్థుల కోసం ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు. విద్యార్థులలో ఆలోచనా విధానంలో మార్పు తీసుకురావడమే ఈ సదస్సు ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

జీవితంలో సురక్షిత ప్రయాణం అత్యంత ప్రాథమికమైన మరియు ముఖ్యమైన అంశమని, వేగం కంటే గమ్యాన్ని క్షేమంగా చేరుకోవడమే నిజమైన విజయమని హితవు పలికారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించడం వల్ల ఎన్నో కుటుంబాలు అనాథలవుతున్నాయని, ఒక్క క్షణం నిర్లక్ష్యం జీవితాంతం బాధను మిగుల్చుతుందని హెచ్చరించారు.

రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు ప్రభుత్వం చేపట్టిన 10 రోజుల ప్రత్యేక 'అరైవ్ అలైవ్' అవగాహన ప్రచార కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, యువత చురుగ్గా పాల్గొని ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని కోరారు. హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగించడం, మద్యం సేవించి వాహనం నడపకపోవడం వంటి అంశాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు.



**ట్రాఫిక్ నియమాలు పాటిస్తేనే ప్రమాదాలు నివారణ..డీఎస్పీ**

ఈ సందర్భంగా పాల్వంచ డీఎస్పీ సతీష్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా యువతే బలవుతుందని, చిన్న జాగ్రత్తలు పెద్ద ప్రమాదాలను నివారిస్తాయని తెలిపారు. ట్రాఫిక్ నియమాలు శిక్షల కోసం కాదని, ప్రజల ప్రాణాల రక్షణ కోసమేనని వివరించారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులు, స్నేహితులలో కూడా ఈ అవగాహనను విస్తరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ఇలాంటి అవగాహన సదస్సులు విద్యార్థుల జీవితాల్లో మార్పు తీసుకువస్తాయని, రోడ్డు భద్రతపై అవగాహన పెంచడంలో ప్రభుత్వ చర్యలు ప్రశంసనీయమని అన్నారు. అనంతరం సీఐ నాగరాజు, దమ్మపేట ఎస్సై సాయికిషోర్ రెడ్డి, అశ్వారావుపేట ఎస్సై యయాతి రాజు కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు, పోలీస్ అధికారులు కలిసి రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని, ఇతరులకు అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్

**నిర్మల్ ప్రతినిధి,(భైంసా) జనవరి 22 (నినాదం)**

కుభీర్ మండలంలోని కుప్తి గ్రామానికి చెందిన సర్పంచ్ పొదుగంటి గంగారాం ఇటీవలే ఎదుర్కొన్న ఘోర రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా, ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ నిజామాబాద్‌లోని మనోరామ ఆసుపత్రిలో బాధితుడిని పరామర్శించారు.ఈ సందర్భంగా బాధితుడి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, మెరుగైన వైద్య చికిత్స అందించాలని ఆసుపత్రి యాజమాన్యాన్ని సూచించారు. అలాగే బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన ఆయన, ప్రభుత్వం తరపున అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని బరోసా ఇచ్చారు.




## సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్లు

**నూతనకల్,జనవరి 22 (నినాదం):**

అభివృద్ధి,సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్లని,మండల కేంద్రంలో బక్కహేమ్లతండా పైలట్ ప్రాజెక్ట్ గా సమగ్రా అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తున్నామని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. గురువారం రూ.20 లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ, కళ్యాణ లక్ష్మి చెక్కులు,ఇందిరమ్మ నూతన గృహం స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేయడంలో ప్రజా ప్రతినిధుల పాత్ర కీలకమని రానున్న మున్సిపాలిటీ,ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు.పార్టీని నమ్ముకున్న వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువయ్యేలా చూడాలని పార్టీ కార్యకర్తలు,నాయకులకు సూచించారు.ఈనాటి కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి, ఎంపీడీవో సునీత,ఎమ్మార్వో శ్రీనివాసరావు,సర్పంచులు కృష్ణ నాయక్,దీపా శంకర్,నాగలక్ష్మి గణేష్,లింగయ్య,నాయకులు కృష్ణ ప్రశాంత్,అశోక్ యాదవ్, వీరన్న, మూడ్ రవీందర్,శంకర్,మోహన్,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక రాంపులను తనిఖీ చేసిన అశ్వాపురం తాసిల్దార్ మణిధర్

**అశ్వాపురం,జనవరి 22 (నినాదం)**



మండల పరిధిలోని రాంనగర్,బట్టిల గుంపు ఇసుక రాంపులను తాసిల్దార్ మణిధర్ గురువారం తనిఖీ చేశారు. ర్యాంప్‌లో జరుగుతున్న కార్యకలాపాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఇసుక తవ్వకాలకు సంబంధించిన అనుమతులు, రవాణా పత్రాలు, రికార్డులను పరిశీలించారు. ర్యాంప్ నిర్వహణ విధానం, రోజువారీ ఇసుక తవ్వకాల పరిమాణం, వాహనాల రాకపోకల వివరాలపై సమాచారం సేకరించారు.అలాగే ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయా? లోతు పరిమితులు పాటిస్తున్నారా? పర్యావరణ ప్రమాణాలు అమలు చేస్తున్నారా? అనే అంశాలపై తాసిల్దార్ ఆరా తీశారు.ర్యాంప్ పరిధిలో అక్రమ ఇసుక తవ్వకాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని, నిబంధనలు ఉల్లంఘిస్తే సంబంధిత నిర్వాహకులపై చర్యలు తప్పవని తాసిల్దార్ హెచ్చరించారు.ఇసుక తవ్వకాల్లో పారదర్శకత పెంచాలని, ప్రభుత్వ మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు.



## మంత్రి కొండా సురేఖకు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి, జనవరి 22.(నినాదం):**



జిల్లా కేంద్రానికి వచ్చిన రాష్ట్ర న్యాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ కు, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అటవీ శాఖ వసతి గృహంలో పూల మొక్కను అందించి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం ఇరువురు సమావేశమై పలు అంశాలపై చర్చించారు. మంత్రి కొండా సురేఖకు స్వాగతం పలికిన వారిలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఏఎస్పీ సాయికిరణ్, డీఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, ఆర్డీవో రత్నకళ్యాణి, తదితరులు ఉన్నారు.



## ఎల్ఓసి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్ ప్రతినిధి, జనవరి 22 (నినాదం):**

మామడ మండలం పరిమండల్ గ్రామానికి చెందిన ఇండ్ల రాజమణి కి అనారోగ్యం కారణంగా హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స నిమిత్తం రూ. 3.25 లక్షల CMRF LOC చెక్కును లబ్దిదారు కుటుంబ సభ్యులకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రంజిత్, పరిమండల్ గ్రామ సర్పంచ్ మల్లేష్, ఆరేపల్లి సర్పంచ్ మల్లయ్య, రవి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఓటుబ్యాంక్ రాజకీయాలకు తావులేదు..అభివృద్ధే లక్ష్యం

**జల్‌పల్లి-ఫహాడీషరీఫ్-షహీన్‌నగర్ డివిజన్లపై కాంగ్రెస్ ఫోకస్**

**బూత్ స్థాయిలో పని చేయాలి: కిచ్చెన్నగారు**

**జిహెచ్ఎంసి ఎన్నికల్లో అన్ని డివిజన్లు కైవసం: కే ఎల్ ఆర్ ధీమా**



**మహేశ్వరం, జనవరి 22 (నినాదం)**

తుక్కుగూడ జల్‌పల్లి, ఫహాడీషరీఫ్, షహీన్‌నగర్ డివిజన్ల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తోందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. గత పాలకుల మాదిరిగా ఓటుబ్యాంక్ రాజకీయాలు చేయబోమని, ప్రజల మౌలిక సదుపాయాల కల్పనకే ప్రాధాన్యం ఇస్తామని ఆయన స్పష్టంగా ప్రకటించారు. జల్‌పల్లి మున్సిపాలిటీలో రోడ్లు, డ్రైనేజీ, వీధిదీపాల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ వెంకట్రామ్‌ను లక్ష్మారెడ్డి కోరారు. జల్‌పల్లి మున్సిపాలిటీ జిహెచ్ఎంసి లో విలీనం కావడంతో జల్‌పల్లి, ఫహాడీషరీఫ్, షహీన్‌నగర్ డివిజన్లుగా విభజన జరిగిందని గుర్తుచేశారు. ఈ సందర్భంగా తుక్కుగూడ కార్యాలయంలో మూడు డివిజన్ల నాయకులతో కిచ్చెన్నగారు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిహెచ్ఎంసి ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో బలమైన కార్యాచరణ చేపట్టాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ, జనరల్ స్థానాల్లో పోటీ చేయబోయే అభ్యర్థులు ప్రజల్లోకి వెళ్లి సేవా కార్యక్రమాలతో నమ్మకం సంపాదించాలని హితవు పలికారు.

**బూత్‌మే విజయానికి పునాది**

ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కో-ఆర్డినేటర్లు, కమిటీ సభ్యులు కలిసి కట్టుగా బూత్ స్థాయిలో పని చేయాలని లక్ష్మారెడ్డి సూచించారు. ఓటు చోరీ జరగకుండా ఓటర్ల జాబితాను జాగ్రత్తగా పరిశీలించాలని, ప్రతి ఓటర్ లిస్ట్ పేజీకి ఒక ఇన్‌ఛార్జిని నియమించాలని ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరుతున్నాయా లేదా అన్నదాన్ని నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.

**డివిజన్ నాయకుడు– డివిజన్‌లోనే పని చేయాలి**

ఏ డివిజన్ నాయకుడు ఆ డివిజన్‌లోనే అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను అధికార యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లాలని, పరిష్కారానికి కృషి చేయాలని మైనార్టీ నాయకులు, కో-ఆర్డినేటర్లకు పలు సూచనలు చేశారు. అభివృద్ధే కేంద్రబిందువుగా పనిచేస్తే ప్రజల విశ్వాసం తప్పక కాంగ్రెస్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. జిహెచ్ఎంసి ఎన్నికల్లో జల్‌పల్లి, షహీన్‌నగర్, ఫహాడీషరీఫ్ సహా అన్ని డివిజన్లను కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని కే ఎల్ ఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ముస్లిం నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భక్తి విప్లవకారుడు రామదాసు!

**భక్త రామదాసు అనే పేరు నేటితరానికి అంతగా పరిచయం లేకపోవచ్చు కానీ శ్రీరామదాసు అనగానే మాత్రం రాముడు భక్తుడన్న విషయం వెంటనే గుర్తొస్తుంది. భక్తరామదాసు అసలు పేరు కంచర్ల గోపన్న.ఈయన 1620వ సంవత్సరంలో నేటి ఖమ్మం జిల్లా నేలకొండపల్లి గ్రామంలో బ్రాహ్మణ కుటుంబంలో లింగన్న కామాంభ దంపతులకు జన్మించారు.నేలకొండపల్లి సంతాన వేణుగోపాలస్వామి ఆశీర్వాదం వల్ల జన్మించడంతో ఆయనకు గోపన్న అని పేరు పెట్టినట్లుగా తెలుస్తోంది. గోపన్న తన చిన్నతనంలోనే తండ్రిని పోగొట్టు కోవడం వల్ల అనేక కష్టాలు ఎదుర్కొ న్నారు. చిన్నతనం నుంచే గోపన్న శ్రీరాము ని భక్తుడు కావడం వల్ల అందరు ఆయన్ను రామదాసుగా పిలిచేవారు.**

**పాలేరు జనవరి 22( నినాదం)**

**తహసీల్దారుగా నియామకం**

రామదాసు యుక్తవయసు రాగానే మేన మామ కూతురు కమలాంబతో వివాహం జరిగింది. కొంతకాలం తర్వాత నేలకొండపల్లి ప్రాంతంలో తీవ్ర కరువు కాటకాలు సంభవించాయి. అయినప్పటికీ తమ కష్టా లను బయటికి రానీయకుండా కంచర్ల గోపన్న దంపతులు జీవనం సాగిస్తుండే వారు. ఇదే సమయంలో గోపన్న మేనమామలు అక్కన్న మాదన్నలు కుతుబ్షాహీ లలో ఏడోవ రాజైన అబుల్ హసన్ తానీషా వద్ద పనిచేసేవారు. మాదన్న మహామంత్రి గా, అక్కన్న సైన్యాధికారిగా పరిపాలనా విధులు నిర్వర్తించేవారు. ఈ నేపథ్యంలో 1670లో గోపన్న కష్టాలను దగ్గరుండి చూసిన అతని మేనమామలు తమ మేనల్లుడికి ఏదైనా దారి చూపాలంటూ తానిషా వద్ద మొరపెట్టుకున్నారు. పరిస్థితిని అర్థం చేసు కున్న తానీషా కంచర్ల గోపన్నను పాల్వంచ పరగణాకు తహసీల్దారుగా నియమించారు. నాటి పాల్వంచ పరగణాలోనే భద్రాచలం గ్రామం ఉండేది.

**పన్నులతో రాముడికి గుడి!**

**భద్రాచలంలో గోదావరి ఒడ్డున తమ్మల**

చమ్మక్క శ్రీరాముని చెక్క విగ్రహాలను ఆరు బయట చిన్న పాకలో పెట్టి నిత్యం పూజలు చేస్తుండేది. ఆమె రాముడికి చేస్తున్న విశేష పూజల గురించి తెలుసుకున్న రామదాసు అక్కడికి వెళ్లి తన రాముడు సరైన గుడి లేక ఎన్నో కష్టాలు పడుతున్నారన్న విషయం తెలిసి చాలా బాధపడ్డారు. ఎలాగైనా రాముడికి గుడి కట్టించాలని నిశ్చయించుకున్న

రామదాసు శ్రీరాముడికి శాశ్వత దేవాలయం పేరుతో రాజు అనుమతి లేకుండానే నిర్మా ణం ప్రారంభించారు. అందుకు తాను వసూలు చేసిన పన్ను డబ్బులు, ఊరూరా వసూలు చేసిన విరాళాలను పోగుచేసి రాముడి దేవాలయాన్ని పూర్తి చేశారు. అయితే ఈ విషయం రామదాసు అంటే గిట్టనివాళ్ల చెవిలో పడడంతో తానీషా ప్రభువుకు ఫిర్యాదు చేశారు. దీంతో రాజాజ్ఞ మేరకు రామదాసు ను గోల్కొండలోని కారాగారంలో 12 సంవత్సరాల పాటు బంధించారు. కాలక్రమంలో తానీషా ప్రభువుకు ఒకరోజు రాత్రి కలలో ఇద్దరు తేజస్సు గల యువకులు కనిపించారు. వారి పేర్లు రామోజీ, లక్ష్మోజీ లుగా చెప్పుకున్న ఆ యువకులిద్దరు రామదాసు బాకీ ఉన్న మొత్తం సొమ్మును బంగారు నాణేల రూపంలో తానీషా ప్రభువుకు చెల్లించారు. రాజు మరునాడు లేచి చూసేసరికి ఎదుట బంగారు నాణేల కుప్ప కనిపించింది. దీంతో తన కలలో కనిపించింది స్వయంగా రామలక్ష్మణులే అన్న విషయం తెలుసుకున్న తానీషా తెగసంబరపడిపోయాడు.

ఆ తర్వాత
వెంటనే తానీషా ప్రభువు
స్వయంగా రామదాసు కారాగారానికి వచ్చి జరిగిన విషయం మొత్తం చెప్పి ఒకరోజు యాత్రికులకు భోజనం సమకూర్చే హడావుడిలో రామదాసు ఉండగా,ఆయన కుమారుడు రఘురాముడు పాకుతూ వెళ్లి గంజిగుంటలో పడిపోయి స్పృహ కోల్పో యాడు. స్పృహలో లేని తమ కుమారుడిని చూసి బోరున ఏడ్చిన రామదాసు 'సీతా రామ స్వామి.మేం చేసిన నేరములేమీ?..ఎందుకు మాకు ఈ శిక్ష అంటూ రాముడికి ప్రశ్నను సంధించారు. ఇక కర్మాగారంలో బంధీగా ఉన్నప్పుడు శిక్ష అనుభవించిన సమయంలో రామదాసు చిత్రహింసలకు గురయ్యాడు. భటులు రామదాసును కొరడాలతో కొట్టడం, తేళ్లతో కుట్టించడం లాంటివి చేస్తుండడం ఆయన్ను చాలా బాధించింది. ఈ సందర్భంలో 'ఎవడబ్బ సొ మ్మనీ.. కులుకుతూ తిరిగేవు రామచంద్రా... నీ తండ్రి దశరథ మహారాజు ఇచ్చేనా, నీ మామ జనక మహారాజు బంగారు నగలు చేపించేనా' అని ఆవేదనతో శ్రీరాముడిని ప్రశ్నోత్తరాలు సంధించారు. శ్రీరాముడు కర గలేదని



ఏకంగా సీతమ్మ తల్లి ద్వారా సిఫార్సు చేసినట్లు చెబుతారు. 'నను బ్రోవ మని చెప్పవే సీతమ్మ తల్లి.. నను బ్రోవమని చెప్పవే అని భోరున విలపిస్తూ మొరపెట్టుకున్నారు. అంతేకాదు తానీషా ప్రభువుకు తాను బాకీ ఉన్న సొమ్ము మొత్తాన్ని చెల్లించి విడిపించింది సాక్షాత్తు శ్రీరామచంద్ర ప్రభువు, లక్ష్మణస్వాములే అన్న విషయం తెలుసు కున్న రామదాసు.. స్వామి దర్శనం నవాబు తానీషాకు అయిందని, కానీ తనకు ఆ అదృష్టందక్కలేదంటూ పదేపదే విచారం వ్యక్తం చేసేవారు. ఆ తర్వాత కొంతకాలానికి శ్రీరాముడు ప్రత్యక్షమై రామదాసుకు మోక్షమార్గం ప్రసాదించినట్లు చరిత్ర పేర్కొంటుంది.

**ప్రాముఖ్యత ఇవ్వాలి..**

కాగా ఈ నెల 23, 24, 25 తేదీల్లో ఖమ్మం జిల్లా నేలకొండపల్లి గ్రామంలో భక్త రామదాసు జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం, శ్రీ భక్త రామదాసు విధ్వత్ కళా పీఠం వారి ఆధ్వర్యంలో జరగనున్నాయి.

ఈసందర్భంగా తెలంగాణ తొలి వాగ్గేయకారుడిగా పేరు పొందిన భక్త రామదాసుకు ప్రభుత్వాలు ఇవ్వాల్సినంత ప్రాముఖ్యత ఇవ్వడం లేదని నేలకొండపల్లి గ్రామస్థులు అభిప్రాయం వ్యక్తం చేశారు. తాళ్లపాక అన్న మాచార్యులు, త్యాగరాజులకు దక్కినంత గౌరవం, ప్రాముఖ్యత భక్త రామదాసుకు కూడా తెలంగాణ ప్రభుత్వం కల్పించాలని కోరుతున్నారు. భద్రాచలం దేవాయలం అభివృద్ధితో పాటు, నేలకొండపల్లిలోని భక్త రామదాసు ధ్యానమందిరం (రామదాసు ఇల్లు, ఆయన వాడిన బావి నేటికి ఉపయో గంలో ఉన్నాయి) అభివృద్ధి చేయాల్సిన అవసరముంది. భద్రాచలాన్ని, నేలకొండప ల్లిని రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక సర్క్యూట్లో చేర్చాలి. కేంద్ర ప్రభ్వుత్వం చొరవ తీసుకుని రామాయణ, శ్రీరామ తీర్థయాత్ర సర్క్యూట్ టూరిజంలో చేర్చాలనే డిమాండ్లు చాలా కాలంగా వినిపిస్తున్నాయి. ఈ విషయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టిలో ఉంచుకొని రాబోయే బడ్జెట్లో అభివృద్ధికి నిధులు కేటాయిస్తే బాగుంటుంది



## షాబాద్ రైతులకు బిఆర్ఎస్ అండగా ఉంటుంది

**డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**

**చేవెళ్ల జనవరి 22(నినాదం)**

పేద ప్రజల దగ్గర భూములు లేకుంటే ఊరుకునేది లేదని డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలంలోని తిమ్మారెడ్డిగూడ,రేగడి దోస్వాడ, మక్తగూడ గ్రామ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూమిని ప్రభుత్వం తీసుకోవడం,ఈ విషయంపై బిఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఈ బాధిత రైతులతో పట్నం అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.... తిమ్మారెడ్డిగూడ, మక్తగూడ రేగడి దోస్వాడ గ్రామ పరిధిలో గల దాదాపు 400 ఎకరాల భూమిని రేవంత్ ప్రభుత్వం ల్యాండ్ ఫుల్లింగ్ పేరుమీద ఎస్సీ,ఎస్టీ రైతుల దగ్గర నుంచి తీసుకుంటుందని అన్నారు. ఈ విషయంపై రైతులు విరోచితంగా పోరాడుతున్నా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు రైతులకు అండగా ఉంటుందని, గతంలో కూడా లగచర్లలో రైతుల నుంచి బలవంతంగా భూములను ఎలాగైతే తీసుకుందో అలాగే షాబాద్ లో కూడా రైతులకు మత్తుమందు జల్లి గుంజుకోవడం జరుగుతుందని అన్నారు.బతుకు తెరువు కోసం ఉన్న భూములను తక్కువ ధరకు తీసుకోని నీకు దగ్గరైన కాంట్రాక్టులకు ఎక్కువ ధరకు కట్టబెడుతున్నారని, 800,500 గజాల భూమి కానీ 1,2 లక్షల రూపాయలు ఇవ్వడం ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం చట్టం విరుద్ధం అని తెలిపారు.2023 చట్టం ప్రకారం ఫెయిర్ కంపోజిషన్ చట్టం తీసుకురావడం జరిగిందని దీని ప్రకారం మార్కెట్ రేటు విలువకు మూడంతలు రైతులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో గ్రామసభ నిర్వహించకుండా, గ్రామ ప్రజల అభిప్రాయం తీసుకోకుండా భూమిని గుంజుకోవడం మేము వ్యతిరేకిస్తున్నాం అని తెలిపారు. భూసేకరణ ఆపకపోతే విరోచితంగా పోరాటం చేసి అడ్డుకుంటామని, న్యాయపోరాటం చేస్తూ సుప్రీంకోర్టు వరకు వెళ్తాం అని అన్నారు.ఈ భూ సేకరణ ఎట్టి పరిస్థితుల్లో మేము సహించబోం అని, దీనిని కచ్చితంగా ఆపేస్తాం అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.



# నినాదం

తెలంగాణ ప్రాంతీయం — నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం
23 జనవరి 2026





## మోర్తాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన ప్రత్యేక అధికారి దాసరి ఒడ్డన్న

**ఆర్మూర్, జనవరి 22 (నినాదం):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల ను గురువారం హైదరాబాద్ డి.ఐ.ఈ. ఓ. ఉమ్మడి జిల్లాల ప్రత్యేక అధికారి దాసరి ఒడ్డన్న ఆకస్మికంగా సందర్శించి మోర్తాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను కళాశాలను సందర్శించి పరిశీలించారు. అనంతరం ప్రిన్సిపాల్ బి. గంగాధర్, అధ్యాపకులతో సమావేశమై జిల్లా విద్యాశాఖ అధికారి ఒడ్డెన్న మాట్లాడారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో త్వరలో జరగబోయే ప్రాక్టికల్ పరీక్షలు, ఎగ్జామ్స్ పై అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐ.ఎఫ్. పి. ఇంటరాక్టివ్ ప్లాట్ ప్యానెల్ ను కూడా పరిశీలించారు. అంతేకాకుండా విద్యార్థుల తల్లిదండ్రులతో జరిగే మెగా పేరెంట్స్ సమావేశాన్ని విజయవంతం చేయాలని మోర్తాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపక బృందం సభ్యులకు ఆదేశించారు. అంతేకాకుండా విద్యార్థులు విద్యాబోధన చేస్తూ ఉత్తమ ఫలితాలు సాధించేలా తీర్చిదిద్దాలని జిల్లా విద్యాశాఖ డి.ఐ.ఈ.ఓ. అధికారి ఒడ్డెన్న ఆదేశించారు. ఆయన వెంట కళాశాల ప్రిన్సిపాల్ బి. గంగాధర్, అధ్యాపక బృందం సభ్యులు, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# కొత్త శోభను తెచ్చిన ఎమ్మెల్యే

### భారీ లైట్లు, ఉపాధ్యాయులకు క్వార్టర్స్ ప్రారంభం అదనపు తరగతి గదులపై ప్రత్యేక దృష్టి







**దమ్మపేట, జనవరి 22(నినాదం):** మండల పరిధిలోని అంకంపాలెం ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునిలు అన్యంత కారణాలవల్ల ఇబ్బంది పడుతున్న గిరిజన విద్యార్థులు సమస్యలను పరిగణంలోకి తీసుకుని ఇటీవలే పాఠశాల ప్రాంగణంలో పూర్తి చేసిన ఆలోమ్స్ట్ లైట్లను గురువారం స్థానిక అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఉపాధ్యాయుల సమక్షంలో ప్రారంభించారు,
ఓ మాధురి నిర్మానిషంగా ఉన్న ప్రాంతంలో ఒక్కసారిగా స్పష్టమైన వెలుగు కాంతులు రావడంతో ఉపాధ్యాయులతోపాటు, విద్యార్థుల సైతం హర్షం వ్యక్తం చేశారు, అంకంపాలెం ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల కోసం అదనపు తరగతి గదులు ప్రారంభోత్సవానికి వచ్చిన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ, ఐటీడీఏ నిధులు విభిన్నం చేసి పాఠశాలలోని మౌలిక సదుపాయాలు మెరుగుపరుస్తానని తెలిపారు, విద్యార్థులకు సౌకర్యవంతంగా అదనపు తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజను కూడా చేస్తున్నానని తెలిపారు, అదేవిధంగా ఉపాధ్యాయులకు ప్రత్యేక కోటర్ల నిర్మాణం చేపట్టామని, గిరిజన ఆదివాసి విద్యార్థులకు నిరంతరం విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, విద్య పట్ల ఎవరు నిర్లక్ష్యం వహించరాదని, ప్రతి ఒక్కరు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని విద్యార్థులను ఆకాంక్షించారు, అదేవిధంగా ప్రస్తుత మాసంలో చలి తీవ్రంగా ఉండటంతో ఆశ్రమ పాఠశాలలో విద్యాభ్యాసం అందుకుంటున్న ప్రతి ఒక్క విద్యార్థినిలకు ఒక్కొక్క చలి కోటును అందజేశారు,

**ఆనందంలో ఉపాధ్యాయులు**

ఎంతో కీలకమైన పరిస్థితుల్లో అంకంపాలెం ఆశ్రమ పాఠశాల అభివృద్ధికి నిధులు కేటాయించి నందుకు ప్రధానోపాధ్యాయురాలు శారద, ఉపాధ్యాయిని నాగమణి, అలాగే ఉపాధ్యాయుల బృందం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు,
త్వరగాతిన అత్యుత్తమైన విద్యుత్ దీపాలను ప్రారంభించి, ఓవైపు ఉపాధ్యాయులకు క్వార్టర్లు, విద్యార్థులకు అదనపు తరగతు గదులు పనులు ప్రారంభించడంతో ఉపాధ్యాయుల ఆనందానికి అంతులేని రీతిలో స్పష్టమవుతుంది,

**హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు**

తరగతి గదిలో సమయపాలన పాటిస్తున్న ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపి, హాస్టల్లో ఉన్న ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడానికి ప్రత్యేక పాత్ర వహించిన ఉపాధ్యాయులకు విద్యార్థులు ధన్యవాదాలు తెలియజేశారు, క్రమశిక్షణ కు, ఆట పాటల్లోనూ శ్రద్ధ తీసుకుంటున్న, ఉపాధ్యాయుని నాగమణికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, అదనపు తరగదు గదులు, ఉపాధ్యాయుల క్వార్టర్స్, హైమాస్ట్ లైట్లు ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే తో పాటు పలువురు నాయకులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుబంధు ఆగిపోవడం ఘోర అన్యాయం

### సిట్ (SIT) విచారణ తప్పనిసరి

**మహేశ్వరం, జనవరి 22 (నినాదం)** తెలంగాణ రాష్ట్రంలో రైతుబంధు పథకం ఆగిపోయిన తీరు చూస్తుంటే, రైతులపై జరుగుతున్న అన్యాయానికి ఇది ప్రత్యక్ష ఉదాహరణగా మారిందని బిఆర్ఎస్ మహేశ్వరం నియోజక వర్గ సెక్రెటరీ సామ మహేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతుబంధు వంటి కీలకమైన సంక్షేమ పథకాన్ని రాజకీయ లెక్కలతో నిలిపివేయడం అనేది రైతాంగంపై చేసిన ఘోర ద్రోహం. రైతులు సాగు ఖర్చుల కోసం ఆశగా ఎదురు చూస్తున్న సమయంలో నిధులు ఆగిపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి ఎవరు బాధ్యత వహించాలి? నిధులు ఎందుకు ఆగిపోయాయి? ఇది నిర్లక్ష్యమా? లేక కావాలనే తీసుకున్న రాజకీయ నిర్ణయమా? అన్న సందేహాలు ప్రజల్లో బలంగా నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో మేము స్పష్టంగా డిమాండ్ చేస్తున్నాం ఆగిపోయిన రైతుబంధు పథకంపై సెట్ (SIT) విచారణ జరగాలి రైతుబంధు నిధులు ఎందుకు ఆగిపోయాయో ప్రజలకు తెలియాలి ఎవరి నిర్లక్ష్యం వల్ల రైతులు నష్టపోయారో తేలాలి నిధుల మళ్లింపు జరిగిందా లేదా అనేది బయటపడాలి



రాజకీయ నిర్ణయాల వల్ల రైతులకు నష్టం జరుగుతుందా అన్నది స్పష్టత రావాలిఅలాగే, కేసీఆర్ గారు ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ పథకాలపై కూడా సెట్ (SIT) విచారణ జరగాలి.అవి రైతుబంధు రైతు బీమా దళిత బంధు, ఆరోగ్యశ్రీ, షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి , మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, డబుల్ బెడ్రూమ్ పథకం, 24 గంటల ఉచిత విద్యుత్, ఈ పథకాలు నిజంగా ప్రజలకు పూర్తి స్థాయిలో అందాయా? మధ్యలో అవకతవకలు జరిగాయా? నిధులు దారి మళ్లించబడాయా? లబ్ధిదారుల ఎంపికలో అక్రమాలు జరిగాయా? ఈ ప్రశ్నలకు సమాధానాలు రావాలంటే ప్రజలకు నిజాలు తెలియాలంటే సెట్ (SIT) విచారణ తప్పనిసరి. ఇది రాజకీయ కక్ష కాదు. ఇది రైతుల కోసం ఇది ప్రజల హక్కుల కోసం ఇది తెలంగాణ భవిష్యత్తు కోసం. రైతు నష్టపోతే – రాష్ట్రం నష్టపోతుంది. రైతు బతికితే – తెలంగాణ బతుకుతుంది. కాబట్టి, రైతుబంధు ఆగిపోయిన అంశంపై సెట్ విచారణ జరగాలి. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన అన్ని సంక్షేమ పథకాలపై సెట్ విచారణ జరగాలి. ప్రజలకు నిజాలు బయటకు రావాలి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి ఇదే మా డిమాండ్. ఇదే మా పోరాటం. సామ మహేందర్ రెడ్డి సెక్రటరీ వివరించారు.

# ఉపాధి హామీ పనులకు శ్రీకారం

### బోయిని కుంటలో మట్టి పనులు ప్రారంభించిన సర్పంచ్ సరోజన సంపత్ రెడ్డి



**నల్లబెల్లి, జనవరి 22 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం మామిండ్ల వీరయ్యపల్లి గ్రామపంచాయతీ పరిధిలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టనున్న పనులను గ్రామ సర్పంచ్ ఏడాకుల సరోజన సంపత్ రెడ్డి గురువారం అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బోయిని కుంటలో పూటిక మట్టి పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామంలోని జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పనుల్లో తప్పనిసరిగా పాల్గొని ఉపాధి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ సూచించారు. అలాగే పని చేసిన ప్రతి కూలీకి ప్రభుత్వం నిర్దేశించిన విధంగా పనికి తగిన ప్రతిఫలం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామాభివృద్ధితో పాటు ఉపాధి అవకాశాలు పెంపొందించడమే లక్ష్యంగా ఉపాధి హామీ పనులు చేపడుతున్నామని, కుంటల అభివృద్ధి ద్వారా భూగర్భ జలాల పెంపుకు కూడా దోహదం జరుగుతుందని సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుధాకర్, ఉపసర్పంచ్ కదురు నాగరాజు, మాజీ సర్పంచులు ఆసం చంద్రమౌళి, ఎరుకల అమృత, ఫీల్డ్ అసిస్టెంట్లు గోనె సుకన్య, గోనె అశోక్, మామిండ్ల రవీందర్‌తో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పిల్లల ఆటల కోసం స్కూల్ ఆవరణంలో అభివృద్ధి చేసిన సర్పంచ్ మేకల రాజయ్య

**మల్హార్ జనవరి 22 (నినాదం):** మల్హర్ మండలం మల్లారం గ్రామంలో గ్రామ సర్పంచ్ మేకల రాజయ్య, జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల హెడ్మాస్టర్ ఆధ్వర్యంలో బడి పిల్లల సంక్షేమం కోసం ఒక ముఖ్యమైన కార్యక్రమం నిర్వహించబడింది. ఏ ఎం ఆర్ నుండి జె సి బి ని తెప్పించి, పిల్లలు సురక్షితంగా ఆనందంగా ఆడుకునేలా పాఠశాల గ్రౌండ్‌ను జె సి బి సహాయంతో సమతలపరచడం జరిగింది. ఈ చర్య ద్వారా విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి పెరిగి, శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, ఐక్యత అన్ని రంగాల్లో అభివృద్ధి చదువు పై శ్రద్ధ పెరుగుతుందని సర్పంచ్ మేకల రాజయ్య అన్నారు అతని వెంట ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో కల్వకుర్తిలో బీజేపీ జెండా ఎగరాలి

### బిజెపి సీనియర్ నాయకులు అందే శ్రీరాములు యాదవ్

### కల్వకుర్తి మున్సిపల్ బీజేపీ ఎన్నికల ఇంచార్జిగా అందే శ్రీరాములు యాదవ్







**కల్వకుర్తి, జనవరి 22 (నినాదం)** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కల్వకుర్తి గడ్డపై బీజేపీ జెండా ఎగరాలని కల్వకుర్తి మున్సిపల్ ఇన్చార్జిగా ఎన్నికైన అందే శ్రీరాములు యాదవ్ అన్నారు. గురువారం పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జాతీయ మాజీ బీసీ కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారి ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి కల్వకుర్తి మున్సిపాలిటీ బిజెపి ఎన్నికల ఇన్చార్జిగా మహేశ్వర నియోజకవర్గం బిజెపి సీనియర్ నాయకులు అందె శ్రీరాములు యాదవ్ హాజరయ్యారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ కల్వకుర్తి మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జిగా నియమించిన అందె శ్రీరాములు యాదవ్ మొదటిసారి కల్వకుర్తికి విచ్చేసిన సందర్భంగా ఆయనకు పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికలలో బిజెపి పార్టీ ఘన విజయం దిశగా పని చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు బాబిదేవ్, ఎన్నం శేఖర్ రెడ్డి, రాంభూపాల్ రెడ్డి, దుర్గ ప్రసాద్, రాఘవేందర్ గౌడ్, శేఖర్ రెడ్డి, బోడ నరసింహ, రవి గౌడ్, బిజెపి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## దశదిన కర్మలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు సోయం వీరభద్రం

**దమ్మపేట, జనవరి 22(నినాదం):** ములకలపల్లి మండలం పాత గంగారం శివారు పాలవాగు గ్రామంలో మిడియం ముత్యాలు దశదిన కర్మలో బిఆర్ఎస్ పార్టీ అశ్వారావుపేట నియోజకవర్గ నాయకులు సోయం వీరభద్రం గురువారం పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులార్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యం నింపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఉప సర్పంచ్ బుద్దుల శ్రీను, సోయం సత్యనారాయణ, వెంకన్నబాబు, జోను బోయిన సుబ్బారావు, కిసరి మల్లికార్జునరావు పలువురు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

### సర్పంచ్ రాయి కంటి బిక్షపతి

**కల్వకుర్తి, జనవరి 22 (నినాదం)**



గ్రామ ప్రజలకు మౌలిక వసతులను కల్పించడమే లక్ష్యమని సర్పంచ్ రాయికంటి బిక్షపతి అన్నారు. గురువారం కల్వకుర్తి నియోజకవర్గంలోని కడ్తాల్ మండల కేంద్రంలోని 14వ వార్డులో కొత్తగా నల్ల పైప్ లైన్ వేసి ప్రజలకు తాగునీరు అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వార్డుల్లో ఎక్కడ సమస్యలు ఉన్న వెంటనే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే సహకారంతో గ్రామ ప్రజల సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తానన్నారు. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అల్లాజీ,కాలనీవాసులు తదితరులు ఉన్నారు.



## నూతన ఉప సర్పంచ్ సన్మానించిన నాగులమ్మ ఆలయ కమిటీ చైర్మన్ కండెల స్వామి

### ఉప సర్పంచ్ లకవత్ సవేందర్ కొయ్యూరు

**మల్హార్ జనవరి 22 (నినాదం):** మల్హర్ మండలం నాగులమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ లాకావత్ సవేందర్ నీ సన్మానించిన నాగులమ్మ ఆలయ కమిటీ చైర్మన్ కండెల స్వామి, నాయక పోడు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి రమేష్, వార్డు మెంబర్లు కూన పోశం, పంతకాని శశివర్ధన్, లకావత్ లక్ష్మి, తిరుపతి, ఎడ్ల మధు సూదన్, కోలకాని రవళి, ప్రశాంత్, మాజీ వార్డ్ మెంబర్ ఎడ్ల రామ్, జంగ బాబు, బొడ్డు రమేష్, కండెల లక్ష్మయ్య, నాయకులు కార్యకర్తలు గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘర్షణలో ఇరువర్గాల పై కేసు నమోదు

**దమ్మపేట, జనవరి 22(నినాదం):** మండల పరిధిలోని దురదపాడు గ్రామానికి చెందిన ఇరువర్గాలపై పోలీసులు కేసు నమోద చేశారు. వ్యవసాయ బోరు విషయంలో గురువారం సున్నం కరుణ కుమారి, సున్నం జయరాజు ఇరువర్గాల మధ్య వివాదం చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో వారి మధ్య జరిగి ఘర్షణలో గాయాలుపాలైన ఇరు వర్గాలు స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు ఇవ్వగా పిర్యాదులను పరిశీలించి ఇరువురి పై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై సాయికిషోర్ రెడ్డి తెలిపారు.



## వీధి దీపాలు ఏర్పాటు

**చేవెళ్ల జనవరి 22 (నినాదం):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు (కమలానగర్ కాలనీ) లో గురువారం దేవర సమతా వెంకటరెడ్డి, బండారు శైలజ అగిరెడ్డి వీధి దీపాలు ఏర్పాటు చేయించారు. కార్యక్రమంలో నాయకులు మధుసూదన్ రెడ్డి, ఫిరోజ్, ఖదీర్ పాషా, రఫీక్, మహమూద్, ఆజం, బషీర్, సలీం తదితరులు పాల్గొన్నారు. కాలనీవాసుల తరఫున వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నాం.



## విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిబిరం

**కల్వకుర్తి, జనవరి 22 (నినాదం) :** ఊరుకొండ మండల పరిధిలోని తిమ్మన్నపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గురువారం సర్పంచ్ పాతర్ల రేణమ్మ తిరుపతయ్య ల ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి వైద్య శిబిరానికి గ్రామంలోని కంటి సంబంధ బాధితులు తరలివచ్చారు. బాధితులకు ఎల్వి ప్రసాద్ కంటి ఆస్పత్రి వైద్య సిబ్బంది కంటి పరీక్షలు నిర్వహించారు. మొత్తం 50 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. అందులో 8 మందికి కంటి ఆపరేషన్లు అవసరంగా గుర్తించారు.11 మందికి కంటి అద్దాల అవసరమన్నారు. మిగతా వారికి ఎలాంటి కంటి సమస్యలు లేవని గుర్తించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాతర్ల రేణమ్మ తిరుపతయ్య మాట్లాడుతూ ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది ఆంజనేయులు, గణేష్,వంశీ, వార్డ్ మెంబర్ సల్వాది కృష్ణ, మాజీ వార్డ్ మెంబర్ సల్వా శేఖర్, సల్వాది చిన్నబాలయ్య, పాతర్ల లింగమ్మ, బాలకిష్టమ్మ తదితరులు పాల్గొన్నారు.

### ఏ.ఎన్.గ్రాండ్ హోటల్‌ను ప్రారంభించిన

# కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్





**మహేశ్వరం, జనవరి 22 ( నినాదం)** కడ్తాల్ మండలంలో ఏ.యన్.గ్రాండ్ హోటల్ ను మాజీ జడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మాజీ సర్పంచ్ సేవ్య బావోజి తో కలిసి ఏ.యన్ గ్రాండ్ హోటల్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడంజరిగింది.ఈ సందర్భంగా కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ మాట్లాడుతూ యువత స్వయం కృషితో ఎదగడం ఎంతో గొప్ప విషయమని కడ్తాల్ స్థానికులకు నాణ్యమైన భోజనాన్ని కుటుంబ వాతావరణంలో అందించాలనే లక్ష్యంతో గ్రాండ్ హోటల్ యజమాని నరేష్ ఏఎన్ గ్రాండ్ హోటల్ పెట్టడం జరిగిందని తెలుగు సాంప్రదాయ వంటకాల ఘనతను ప్రజలకు చేరువ చేయాలనే ఉద్దేశంతో హోటల్ యజమానులు కడ్తాల్ ప్రజలకు అందుబాటులోకి తెచ్చారన్నారు.ఈ ఏ.ఎన్. గ్రాండ్ హోటల్ ప్రత్యేక వంటకాలు రాయలసీమ కారం ఆంధ్ర వంటకాల పులుపు తెలంగాణ గ్రామీణ రుచుల సమేతంగా ఇక్కడి వంటకాలు ప్రత్యేకమని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ మాజీ డైరెక్టర్ లాయక్ అలీ నాయకులు ఆసిఫ్ అలీ కోటియా పాండు నాగార్జున రాజు గణేష్ శంకర్ శీను అమర్ సింగ్ జై మేకలు తదితరులు పాల్గొన్నారు

# నినాదం

శుక్రవారం
23 జనవరి
2026

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం


## మూడు చెక్కలపల్లిలో నూతన పాలకవర్గానికి ఘన సన్మానం

**పాఠశాల అభివృద్ధి, గ్రామ సంక్షేమానికి సమిష్టి కృషి చేయాలి**



**నల్లబెల్లి, జనవరి 22 (తనినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం ఇటీవల జరిగిన స్థాని క సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన మూ డు చెక్కలపల్లి గ్రామ సర్పంచ్ సపావట్ కవిత దేవు నాయక్?, ఉపసర్పంచ్ ఇస్లావత్ స్వరూప నెహ్రూ, వార్డు సభ్యులకు గురువారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ గిరిజన ఉన్నత పాఠశాల ప్రాంగ ణంలో,ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో జరిగిన ఈ కార్యక్ర మానికి గ్రామ పెద్ద లు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గాన్ని శాలువా లతో సత్కరించి పుష్పగు చ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లా డిన,ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ మాట్లాడు గ్రామ భవిష్యత్తు విద్యపై ఆధారపడి ఉంటుం దని, పాఠశాల మౌలిక సదుపాయాల మెరుగుదల, విద్యార్థుల హాజరు పెంపు, డ్రాప్అవుట్ల నివారణకు గ్రామ పంచాయతీ పూర్తి సహకారం అందించాలని కోరారు. అలాగే పరిశుభ్రత, తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, అంతర్గత రహదారుల అభి వృద్ధి వంటి అంశాల్లో నూతన పాలకవర్గం ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని, సూచిం చారు. సర్పంచ్ సపావట్ కవిత దేవు నాయక్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వృథా చేయకుండా గ్రామ సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. విద్య, ఆరోగ్యం, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని, పాఠశాల అభివృద్ధికి ప్రత్యేకంగా సహకరిస్తామని తెలిపారు. ఉపసర్పంచ్ ఇస్లావత్ స్వరూప నెహ్రూ మాట్లాడుతూ,సర్పంచ్, వార్డు సభ్యులందరూ, సమన్వయంతో పనిచేసి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని అన్నారు. ప్రజల సమస్యలకు వెంటనే స్పందించే పాలకవర్గంగా నిలుస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు భూక్య రమేష్?, ఇస్లావత్ రవీందర్, సపావట్ స్వరూప, బానోతు విజయ, బానోతు ప్రేమ్కుమార్, బానోతు లక్ష్మణ్, వనిత, సపావట్ యాకూబ్, బానోత్ అరుణ, శ్రీను, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, ఉపాధ్యాయులు పీడీ దేవిలాల్?, వార్డెన్ స్వరూప, ఉపాధ్యాయ బృందం, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎంపీడీఓ లేక కుంటుపడుతున్న మండల కార్యాలయ పనులు

**వెంటనే ఇంచార్జ్ ఎంపీడీఓ నియమించాలి : తడుక వినయ్ గౌడ్**



**నల్లబెల్లి, జనవరి 22 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో ఎంపీడీఓ నియామకం లేకపోవడంతో కార్యాలయ పనులు పూర్తిగా కుంటుపడుతున్నాయని బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు తడుక వినయ్ గౌడ్ అన్నారు. గురువారం మండల పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. 31-12-2025 నుంచి ఇప్పటి వరకు 23 రోజులుగా ఎంపీడీఓ లేకపోవడం వల్ల అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, పలు కీలక ఫైళ్లు పెండింగ్?లో ఉన్నాయని తెలిపారు. కార్యాలయంలో బాధ్యత వహించే అధికారి లేకపోవడంతో ప్రజలు తమ సమస్యలను ఎవరికీ చెప్పాలో తెలియక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిపై జిల్లా కలెక్టర్, సీఈవో వెంటనే స్పందించి, తక్షణమే ఇంచార్జ్ ఎంపీడీఓను నియమించి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నాగరాజు, మండల ఉపాధ్యక్షుడు బత్తిని కుమారస్వామి, సీనియర్ నాయకులు బచ్చు శంకటేశ్వర్ రావు, వల్లె పర్వతాలు, బోట్ల ప్రతాప్, మండల కార్యదర్శులు బూర కృష్ణ, ఓదెల అశోక్, మండల నాయకులు నాగిరెడ్డి రాజిరెడ్డి, ఊటుకూరి చిరంజీవి, నాగపూరి సాగర్, కొనుకటి మధుకర్, చెంచు వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం కార్పొరేషన్‌లో బీజేపీ జెండా ఎగరవేత ఖాయం

**విజయ సంకల్ప సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ధీమా**



**కొత్తగూడెం, జనవరి22(నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కొత్తగూడెం కార్పొరేషన్?కు సంబంధించి విజయ సంకల్ప సమావేశం జిల్లా పార్టీ కార్యాలయం, లక్ష్మీదేవిపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు, కొత్తగూడెం కార్పొరేషన్ ఇంచార్జ్ మార్తినేని ధర్మారావు, జిల్లా సంస్థ గత ఇంచార్జ్ విజయ చంద్రారెడ్డి, మాజీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు జీవీకే మనోహర్రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, కొత్తగా ఏర్పడిన కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లలో భారతీయ జనతా పార్టీ బలంగా ఉందని, తొలిసారిగా ఏర్పడిన ఈ కార్పొరేషన్?లో బీజేపీ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే కార్పొరేషన్ పరిధిలోని అన్ని బూత్?లలో బూత్ కమిటీలు, ఇంచార్జ్లు, కన్వీనర్లు, సోషల్ మీడియా కన్వీనర్లు, అలాగే సీనియర్ నాయకులతో కూడిన అబ్జర్వింగ్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పార్టీని గ్రామస్థాయి నుంచి కార్పొరేషన్ స్థాయి వరకు మరింత పటిష్టంగా నిర్మించేందుకు ఈ నిర్మాణం దోహదపడుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో కొత్తగూడెం అభివృద్ధికి భారీ నిధులు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. అమృత్ 2.0 పథకం కింద రూ.120 కోట్ల నిధులు, అలాగే కొత్తగూడెం ఔటర్ రింగ్ రోడ్డుకు సుమారు రూ.400 కోట్లు మంజూరు చేసినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం మరియు స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యం కారణంగా ఆ నిధులు సద్వినియోగం కావడం లేదని విమర్శించారు. అదేవిధంగా భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ అభివృద్ధికి సుమారు రూ.100 కోట్లతో కేంద్ర ప్రభుత్వం కార్యాచరణ రూపొందించిందని తెలిపారు. యువత, ముఖ్యంగా చదువుకున్న విద్యార్థులు పెద్ద సంఖ్యలో బీజేపీ నుంచి పోటీ చేయడానికి ముందుకు వస్తూ జిల్లా పార్టీని సంప్రదిస్తున్నారని, ఈ ఉత్సాహం కొనసాగితే కొత్తగూడెం కార్పొరేషన్ మొత్తం బీజేపీ వర్షంగా మారుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎలక్షన్ కన్వీనర్ వీర మధుసూదన్, కో-కన్వీనర్ యానాల ముకుంద రెడ్డి, కొత్తగూడెం కార్పొరేషన్ కన్వీనర్ గొడుగు శ్రీధర్ యాదవ్, కో-కన్వీనర్ మాడ కృష్ణారెడ్డి, భూక్యా రవి నాయక్, కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు శీలం విద్యాసాగర్, పాల్వంచ పట్టణ అధ్యక్షుడు రాపాక రమేష్, సుజాతనగర్ మండల అధ్యక్షుడు వెంకన్న యాదవ్తో పాటు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### బీసీ అభ్యర్థులకు 50 శాతం

## సీట్లను కేటాయించాలి

**బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్‌కు బీసీ సంక్షేమ సంఘం నాయకుల వినతి**



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 22 (నినాదం) :** రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో బీసీ అభ్యర్థులకు 50 శాతం సీట్లను కేటాయించాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం నాయకులు బిజెపి జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేష్ కు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ మాట్లాడుతూ జనాభాలో దాదాపు 60 శాతం ఉన్న బీసీలకు 32 శాతం రిజర్వేషన్లు సరిపోవు కాబట్టి జనరల్ స్థానాల్లో 50 శాతం సీట్లను బీజేపీ పార్టీ కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లను బీసీలకు కల్పించాలని చూస్తే.. కొందరు బీసీ వ్యతిరేకులు కోర్టుకు వెళ్లడంతో బీసీలకు న్యాయంగా దక్కవలసిన రిజర్వేషన్లు దక్కకుండా పోయాయని అన్నారు. కాబట్టి ఈ పరిస్థితుల్లో రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో 50 శాతం సీట్లను బీసీ అభ్యర్థులకు కేటాయించాలని కోరారు. దీనిపై బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి మాట్లాడుతూ తాము జనరల్ స్థానాల్లో సింహాభాగం బీసీలకు కేటాయిస్తున్నట్లు తెలిపారు. బీసీలకు జనరల్ స్థానాల్లో సీట్లు కేటాయిస్తానని చెప్పినందుకు బీసీ సంఘం నాయకులు హర్షం వ్యక్తపరిచారు. వినతి పత్రం సమర్పించిన వారిలో బుస్స ఆంజనేయులు, దర్శనం దేవేందర్, శ్రీలత, కొట్టూర్ చంద్రకాంత్, రేఖ, బాలన్న, ఆర్టీసీ శ్రీనివాస్, కర్లం రాములు, నారాయణ, సుదర్శన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### పేదరికంతో ఏ విద్యార్థి కూడా చదువుకు

## దూరం కాకూడదు : రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** ఆధునిక యుగంలో పేదరికంతో ఏ విద్యార్థి కూడా చదువుకు దూరం కాకూడదన్న ఉద్దేశంతోనే విద్యారంగాన్ని సేవా రంగంగా ఎంచుకొని విద్యాభివృద్ధికి గత కొన్ని సంవత్సరాలుగా సందయ్య మెమోరియల్ ట్రస్ట్, ఆర్.కే.వై ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి, ట్రస్ట్ సెక్రటరీ, ఫౌండేషన్ ఛైర్మన్ రవికుమార్ యాదవ్ అన్నారు. గురువారం శంషి గూడ, ఎల్లమ్మ బండ జడ్.పి.హెచ్ పాఠశాలలో దాదాపు 270 మంది విద్యార్థినీ, విద్యార్థులకు నిపుణులైన ఉపాధ్యాయుల సలహాలు సూచనలతో ప్రత్యేకంగా తయారు చేయించిన ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ ను రవికుమార్ యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా నాన్న మాజీ శాసన సభ్యులు బిక్షపతి యాదవ్ విద్యారంగంలో ప్రతి ఏటా ప్రభుత్వ పాఠశాలలో ఏదో ఒక కార్యక్రమం తీసుకొని విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలని, వారు ఉన్నత చదువులు చదువుకుని సమాజానికి, వారి యొక్క కుటుంబానికి మంచి పేరు తీసుకొస్తారనే సదుద్దేశంతో ఎప్పుడూ ఆలోచిస్తూనే ఉండేవారని అన్నారు. ఆయన వారసుడిగా కొన్ని సంవత్సరాల నుండి నేను ఉచితంగా పదవ తరగతి చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం జరుగుతుందని, ఈ స్టడీ మెటీరియల్ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే రానున్న పరీక్షలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేకంగా తయారు చేయించామని తెలిపారు. విద్యార్థులు బాగా సద్వినియోగపరచుకుని 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి ఆర్థికంగా వెనుకబడిన వారికి కూడా పై చదువుల కోసం మా ట్రస్టు ద్వారా ఆర్థిక సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే విద్యార్థులకు సర్టిఫికెట్స్ దాచుకోవడానికి ఫైల్స్ కావాలని ప్రాధానోపాధ్యాయులు కోరగా తప్పకుండా ప్రత్యేకంగా తయారుచేయించి అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామరాజు, కేశవరావు, నర్సింగ్ యాదవ్, మని భూషణ్, నరసింహ చారి, వెంకటస్వామి రెడ్డి, నర్సింగ్ రావు, గోపాల్ రావు, ఆంజనేయులు, విష్ణువర్ధన్ రెడ్డి, రాజు, ఎస్. కె చాంద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర పథకాలతో సోకులు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ**



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 22 (నినాదం) :** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో నిజామాబాద్ కార్పొరేషన్లో కమలం వికసిస్తుందని ఇందూరు గడ్డపై కాషాయ జెండా రెపరెపలాడుతుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. గురువారం కార్పొరేషన్ పరిధిలోని 43, 52, 28, 51, 14 , 15వ డివిజన్ లలో కోటి రూపాయల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు భూమి పూజలు చేశారు. ఈ సందర్భంగా ధన్ పాల్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రధానమంత్రి పదవిలోకి వచ్చిన తర్వాత భారతదేశం తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని ప్రపంచం లోని అనేక దేశాల్లో యుద్ధ వాతావరణం నెలకొని ఆర్థికంగా చతికిలబడిపోయాయని, ఆ దేశాల్లో జీవిస్తున్న ప్రజల ప్రాణాలకు రక్షణ కూడా లేకుండా పోయిందని అన్నారు. కానీ మోడీ నాయకత్వంలో ఉన్న భారతదేశం తిరుగులేని శక్తిగా విశ్వగురువుగ ఎదుగుతుందన్నారు. ప్రధాని మోదీ పాలనలో దేశభక్తి ఆధ్యాత్మిక చింతన సనాతన ధర్మం రోజురోజుకు పెరుగుతున్నాయని భారతీయులంతా బిజెపి వైపు ముగ్గు చూపుతున్నారని తెలిపారు. ఇటీవల జరిగిన మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి సాధించిన తిరుగులేని విజయమే ఇందుకు నిదర్శనంగా నిలుస్తుంది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సన్నబియ్యం, ఇంటింటికి మంచినీరు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు , రేషన్ కార్డులు ఇలా ప్రతి పథకంలో కేంద్ర ప్రభుత్వం వాటా ఉందని, కానీ అంతా తామే చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం వింతగా ఉందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, టిఆర?స్ రెండూ కూడా కుటుంబ పార్టీలేనని, నిజమైన ప్రజాస్వామ్యంతో నడిచే బిజెపి పార్టీ మాత్రమే సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ మరియు సబ్ కా ప్రయాస్ అనే నినాదాలతో పనిచేస్తుందని అన్నారు. గతంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించినప్పటికీ కేవలం రెండు, మూడు సీట్ల తేడాతో కార్పొరేషన్ సీటు కోల్పోయామని, అనైతిక హక్కులతో మేయర్ పీఠం దక్కించుకున్న ఎంఐఎం, టిఆర?స్ నగరానికి చేసిందేమీ లేదని గుర్తు చేశారు. ఈ ఎన్నికల్లో బిజెపి తిరుగులేని విజయం సాధించి మేయర్ పీఠం కైవసం చేసుకుంటుందని, నగరాన్ని రాష్ట్రంలోనే ఉత్తమ కార్పొరేషన్ గా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే ధన్ పాల్ దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాలలో పబ్లిక్ హెల్త్ ఏఈ శంకర్ పాల్గొన్నారు.

### డివిజన్ లో శాశ్వత ప్రతి పాదికన

## సివరేజ్ సమస్యల పరిష్కారం

**కార్పొరేటర్ శ్రీనివాసరెడ్డి**



**అల్వాల్, జనవరి 22 (నినాదం) :** అల్వాల్ డివిజన్ లో శాశ్విత ప్రతిపాదక న మురుగునీటి పారుదల వ్యవస్థ కు సంబంధించి సమస్యలను అధికమించే దిశలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు శివరేజి సమస్యకు సంబంధించి గురువారం డివిజన్ పరిధిలోని నాగిరెడ్డి కాలనీ నేలు కొని ఉన్న మురుగు నీటి పారుదల సమస్యను జలమండలి అధికారులతో పరిశీలించడం జరిగిందని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రశాంతి డిఇ, వర్క్ ఇన్స్పెక్టర్ రామారావు, టిఆర?స్ నాయకులు ప్రేమ్, సాజిత్, పోచయ్య, అంజయ్య, లో పాల్గొన్నారు

## జాతీయ పురస్కారానికి డాక్టర్ శ్రీనివాస్ ఎంపిక

**ఈ నెల 25 న వరంగల్ లో ప్రధానం**



**సిద్దిపేట, జనవరి 22 (నినాదం):** ప్రముఖ దంతవైద్యులు డాక్టర్ శ్రీనివాస్ నాయక్(శ్రీనివాస సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల)తెలుగు వెలుగు మహానంది పురస్కారానికి ఎంపికయ్యారు. వైద్య సేవా రంగంలో చేస్తున్న కృషిని గుర్తించి తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ చైర్మన్ విశ్వకళ రత్న పోలోజు రాజ్ కుమార్ ఆచార్య నేతృత్వంలో స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాలు 2026 సందర్భంలో ఈ నెల 25 న ఉదయం 10 గంటలకు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో పురస్కార ప్రదానోత్సవం జరగనుంది. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎల్ శ్రీనివాస్ నాయక్ వైద్య సేవారంగంలో తెలుగు వెలుగు మహానంది జాతీయ పురస్కారం అందుకోనున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా వైద్య రంగంలో చేస్తున్న విశేష కృషిని గుర్తించి తెలుగు వెలుగు జాతీయ పురస్కారం కోసం డాక్టర్ శ్రీనివాస్ ఎంపిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అరుంధతి నగర్ నెలకొన్న.. విద్యుత్ సమస్యలను పరిష్కరించండి

**యూత్ అధ్యక్షుడు విక్రమ్**



జవహర్ నగర్, జనవరి 22 (నినాదం) బృహత్ మహానగర పరిధిలోని జవహర్ నగర్ అరుంధతి నగర్ లో నెలకొన్న విద్యుత్ లైన్ల సమస్యలతో పలు ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రమాదాల నివారణకు వెంటనే విద్యుత్ లైన్ల సమస్యను పరిష్కరించాలని అరుంధతి నగర్ యూత్ అధ్యక్షుడు విక్రమ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డిని కలిసి అరుంధతి నగర్ లో నెలకొన్న విద్యుత్ లైన్ల సమస్యను పరిష్కరించేలా చూడాలని విన్నవించారు. సావదానంగా విన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి కీసర ఈడికి సమస్యను పరిష్కరించాలని ఆదేశించినట్టు ఈ సందర్భంగా మీడియాతో విక్రం తెలిపారు. అనంతరం ఈడిని కలసి వినతి పత్రం సమర్పించారు. గతంలో పలుమార్లు స్థానిక మున్సిపల్ కమిషనర్ కు విద్యుత్ అధికారులకు కలిసి విన్నవించినా పరిష్కారం లభించలేదని తెలిపారు.

### లోక కళ్యాణార్థం సిద్దిపేటలో

## అంగరంగ వైభవంగా సీతారామచంద్రుల కళ్యాణం



**సిద్దిపేట, జనవరి 22( నినాదం):** లోక కళ్యాణార్థం సిద్దిపేట లో శ్రీ సీతారామ చంద్రుల కళ్యాణం నిర్వహిం చామని కౌన్సిలర్ దీప్తి నాగ రాజు, ఉత్సవ నిర్వాహక కమి టీ నాయకులు లక్ష్మీనాథం తెలి పారు. సిద్దిపేట జిల్లా కేంద్రం లోని సుభాష్ రోడ్డులో శివ్వ కాంప్లెక్స్, సుభాష్ రోడ్డు దుకాణ సముదాయాల ఆధ్వ ర్యంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణం అనంతరం భక్తులకు అన్నప్రసాద వికరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయోధ్యలో బాల రాముడి ప్రాణ ప్రతిష్ట జరిగి రెండు సంవత్సరాలు నిండిన సందర్భంగా ద్వితీయ వార్షికోత్సవంలో భాగంగా సిద్దిపేటలో కళ్యాణం నిర్వహించామన్నారు. ఆ సీతారాముల చల్లని దీవెనలు ప్రజలందరిపై ఉండాలని.... వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కడవేర్గు మంజుల రాజ నర్స్ తదితరులు పాల్గొన్నారు

## సిద్దిపేట యువత కోసం హరీష్ అన్న ఉద్యోగ యాప్

**హైదరాబాద్ వెళ్లి కోచింగ్ సెంటర్ ఖర్చు లేకుండా సిద్దిపేట యువత కోసం ప్రత్యేక యాప్**


**గూగుల్ ప్లే స్టోర్‌లలో హరీష్ అన్న ఉద్యోగ యాప్**

**57 పోటీ పరీక్షలకు, 400 నమూనా ప్రశ్నపత్రాలతో ఉచితంగా ఆన్ లైన్ క్లాస్ లు**

**తన స్వంత ఖర్చు లతో ప్రత్యేక యాప్ రూపొందించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు**

**త్వరలో సిద్దిపేట లో యాప్ ప్రారంభించనున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**






**సిద్దిపేట జనవరి 22,(నినాదం):** నిరుద్యోగ యువతకు అండగా ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు అదే స్ఫూర్తి తో యువత కు అండగ నిలిచేందుకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు మరో గుడ్ న్యూస్ చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన 57 రకాల పోటీ పరీక్షలకు సిద్ధం చేసేలా ' హరీశ్ అన్న ఉద్యోగ యాప్ ను రూపొందించారు. ఇందులో 2 వేల గంటల వీడియో రికార్డింగ్ పాఠాలు, 400 నమూనా ప్రశ్నాపత్రాలు ఉంటాయి. ఆన్లైన్ వేదికను త్వరలో సిద్దిపేట యువత కోసం ఉచితంగా తరగతులు వీక్షించే సదుపాయాన్ని ప్రారంభించనున్నారు.. సిద్దిపేట నిరుద్యోగ యువత కోసం తన స్వంత ఖర్చులతో యాప్ ను రూపొందించారు..గత ప్రభుత్వం లో హరీష్ రావు గ్రూప్ 1 గ్రూప్ 2 పోలీస్ కానిస్టేబుల్, టెట్, ఉపాధ్యాయ ఇలా ఉచితంగా కొంచింగ్ లు ఇప్పించారు.. ఎంతో మంది యువత కు ఉద్యోగాలు వచ్చాయి.. అదే స్ఫూర్తి తో నెటి సాంకేతికత పెరగడం అదేవిదంగా హైదరాబాద్ కి వెళ్లి, కోచింగ్ సెంటర్ లలో కోచింగ్ తీసుకోవడం, రూమ్ కిరాయి ఇలా ఒక్కో యువత కు దాదాపు 50వేల ఖర్చు చేసి ఎన్నో వ్యయ ప్రయాసలు పడుతున్న దృష్ట్యా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు యువత ఇంటి వద్ద ఉండి ఉచితంగా కోచింగ్ తరహా లో ఆన్ లైన్ క్లాస్ లు వినే వీలుగా ఈ ఉద్యోగ యాప్ ను ఏర్పాటు కు సంకల్పించుకున్నారు.. దీనితో ఎంతో మంది పేద విద్యార్థుల కు మేలు జరగ నుంది.. నిరుద్యోగులకు ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం, సంస్థల ఉద్యోగాల సమాచారం తెలియని పరిస్థితి. పదో తరగతి నుంచి పీజీ వరకు అంతకు పైన చదివిన యువత కోసం ఉద్యోగాల కోసం ఈ యాప్ ఎంతో ఉపయోగ పడుతుంది.

**మొదటి విడతలో వేయి మందికి అవకాశం**

- చదివిన వారికి ఏ స్థాయిలోనైనా కొలువుల సాధనకు ఈసిద్దిపేట నియోజకవర్గ నిరు ద్యోగ యువతలో సంవత్సరం పాటు వేయి మందికి అవకాశం ఇవ్వనున్నారు. ఒకసారి రిజిస్టర్ అయితే ఎన్నిసార్లైనా ఆన్లైన్ వీడియోలు చూడొచ్చుమా. 4 వేల స్టడీ మెటీరియల్ పీడీ ఎఫ్ నిక్షిప్తం చేశారు. ఇది సంవత్సరం యాక్టివేషన్ సదుపాయం ఉంటుంది. రోజూ టెస్టు లుంటాయి. ఇది గూగుల్ ప్లే స్టోర్ లో డౌన్లోడ్ చేసుకోవాలి..సందేహాల నివృత్తికి సమయాన్ని నిర్దేశిస్తారు. రీజనింగ్, ఆర్థమే టిక్, ఆంగ్లం, కరెంట్ అఫైర్స్, చరిత్ర, రాజనీతి, ఆర్థిక, భౌగోళిక తదితర ముఖ్య మైన సబ్జెక్టుల పాఠాలు ఉంటాయి. తెలుగు, ఆంగ్ల బాషలలో చూసే సదుపాయం కల్పి స్తారు. ఉద్యోగ ప్రకటనలు ప్రదర్శిస్తారు. క్యాంపస్ రిక్రూట్మెంట్లకు సైతం ఇందులో ఎప్పటికప్పుడు సమాచారం ఉండేలా ఈ యాప్ లో పొందు పరిచారు.

**యువత కు ఎంతో మేలు... ఆర్థిక వెసులుబాటు**

మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఉద్యోగం రాక ఒక వైపు ఆర్థిక ఇబ్బందులు మరో వైపు తో ఇబ్బందులు పడుతున్న యువత కోసం ఏదో చేయాలని సంకల్పించుకున్నని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ఉద్యోగం సాదించాలనే తపన తో హైదరాబాద్ ఇతర ప్రాంతాలకి వెళ్లి కోచింగ్ తీసుకోని డబ్బులు, రూమ్ కిరాయి దాదాపు 50వేల నుండి లక్ష రూపాయల వరకు ఖర్చు చేసుకొని ఇబ్బందులు పడుతున్నారు.. అలా ఇబ్బందులు పడొద్దని ఉద్దేశ్యం తో నిరుద్యోగ యువత కోసం ఉచితంగా వారు క్లాస్ లు వినేల ఈ యాప్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.. సిద్దిపేట నియోజకవర్గం యువత ఈ యాప్ ను సద్వినియోగం చేసుకోని ఉద్యోగం సాదించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఆకాంక్షించారు.

## 25 న మౌంటెన్ బైక్ రాష్ట్రస్థాయి ఎంపిక పోటీ

**సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బండారుపల్లి శ్రీనివాస్**

**సిద్దిపేట జనవరి 22,(నినాదం):** మౌంటెన్ బైక్ రాష్ట్రస్థాయి ఎంపిక పోటీ సిద్దిపేట రూరల్ మండలం ఇర్కోడ్ గ్రామం వద్ద నిర్వహించ నున్నట్లు సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బండారుపల్లి శ్రీనివాస్, కార్యదర్శి జంగాపల్లి వెంకట నరసయ్య గురువారం ప్రకటన లో పేర్కొన్నారు. మౌంటెన్ బైక్ రాష్ట్రస్థాయి ఎంపిక పోటీ లో భాగంగా ఎలైట్ మెన్ అండ్ ఉమెన్, మెన్ అండర్ 23, మెన్ అండ్ ఉమెన్ జూనియర్స్, యూత్ బాయ్స్ అండ్ గర్ల్స్ విభాగాల్లో ఎంపికలు నిర్వహించినట్లు తెలిపారు. ఎంపికైన సైకిల్ లిస్టులు అరుణాచల్ ప్రదేశ్ లో ఫిబ్రవరి 12 నుంచి 15 తేదీల్లో జరిగే జాతీయస్థాయి మౌంటెన్ బైక్ పోటీ లో పాల్గొనే అవకాశం దక్కుతుంది. ఆసక్తి గల క్రీడాకారులు ఈనెల 24 వ తేదీ లోపు సిద్దిపేట జిల్లా కేంద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మినీ క్రికెట్ స్టేడియం ప్రక్కనగల కే లో ఇండియా సైక్లింగ్ సెంటర్ ఎంట్రీ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. మరిన్ని వివరాల కోసం 9618711446 సెల్ నెంబర్ లో సంప్రదించాలని సూచించారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం
23 జనవరి
2026

# పేదరికం పోవాలంటే బాగా చదువుకోవాలి

**లీడ్ ఇండియా శిక్షణతో ప్రపంచస్థాయి పోటీకి సిద్ధం**

**నీట్, ఎంసెట్ విద్యార్థులతో మాజీ లెక్చరర్ కేఎల్ఆర్**



**మహేశ్వరం, జనవరి 22 ( నినాదం) :** పేదరిక నిర్మూలనకు విద్యే ఆయుధమని, మంచి చదువు, జ్ఞానం ద్వారానే ఉన్నత స్థాయికి ఎదగడం సాధ్యమని కేఎల్ఆర్ ట్రస్ట్, లీడ్ ఇండియా అధినేత కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ నాగోల్?లోని మహాత్మా జ్యోతిరావు పూలే సంక్షేమ వసతి గృహంలో ఎంసెట్, నీట్?కు సిద్ధమవుతున్న బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు ప్రత్యేక నైపుణ్య శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో అపారమైన శక్తి, తెలివితేటలు, సృజనాత్మకత దాగి ఉన్నాయని, వాటిని వెలికి తీసేందుకు లీడ్ ఇండియా శిక్షణ ద్వారా ప్రపంచ స్థాయి నైపుణ్యాలు అందిస్తున్నామని తెలిపారు. పేదరికం నుంచి బయటపడాలంటే చదువే మార్గమని, విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదువుకోవాలని సూచించారు.
ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తితో రూపొందించిన ఇన్?స్పైర్ అండ్ ఇగ్నైట్ కార్యక్రమం ద్వారా తల్లిదండ్రులు, సమాజం, గురువులు, చదువు పట్ల గౌరవం పెంపొందేలా శిక్షణ ఇస్తున్నట్లు లీడ్ ఇండియా ప్రోగ్రాం కో-ఆర్డినేటర్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో చదువుతున్న దాదాపు లక్షన్నర మంది పేద విద్యార్థులకు ఇప్పటికే కేఎల్?ఆర్ ట్రస్ట్ సౌజన్యంతో లీడ్ ఇండియా శిక్షణ తరగతులు అందించినట్లు టీమ్ సభ్యులు రంజిత్ వెల్లడించారు. ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి, పోటీ పరీక్షల్లో విజయానికి దోహదపడతాయని నిర్వాహకులు అభిప్రాయపడ్డారు.

## గిరిజన తండా నుండి ఆణిముత్యాలు



**నూతనకల్,జనవరి 22(నినాదం):** విద్య ఉంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చుని,విద్య అన్నిటికంటే పెద్ద ఆస్తి అని యువ లోకం జీవితంలో క్రమశిక్షణతో మెలిగి విద్యాభ్యాసం పూర్తి చేసి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని యువతకు ఆదర్శంగా నిలిచారు. ఆ తండా ఆణిముత్యాలు. వివరాలలోకి వెళ్తే నూతనకల్ మండల పరిధిలోని జాల్ తాండకు చెందిన గుగులోతు లింగా నాయక్ కు ప్రభుత్వం బుధవారం ఐఏఎస్ హోదా కల్పిస్తూ పదోన్నతి కల్పించింది. ఈ సందర్భంగా గూగులోత్ లింగానాయక్ మాట్లాడుతూ గిరిజన పేదల కష్టాలు చూసి చలించిపోయి పట్టుదలతో చదివటం ద్వారా నేడు ఐఏఎస్ పదవి ఫలించిందని ఆనందం వ్యక్తపరిచారు. కన్నవాళ్ళ కష్టాలను గట్టెక్కించాలంటే ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే ఏకైక లక్ష్యం ?అని పట్టుదలతో చదివానని అన్నారు. ఎమ్మార్వో ,ఆర్డీవో, అదనపు కలెక్టర్,రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కార్యదర్శిగా ప్రభుత్వానికి నా సేవలు అందించడంలో కీలక పాత్ర ఉందని అన్నారు. అదే తండాకు చెందిన మరో ఆణిముత్యం గూగులోత్ దేశ్యనాయక్ పట్టుదలతో చదివి నేడు తహసిల్దార్ గా సేవలు అందించడం జరుగుతుంది. ఈ సందర్భంగా దేశ్య నాయక్ మాట్లాడుతూ పెదనాన్న కొడుకు అయిన లింగా నాయక్ చదివిన పుస్తకాలను చదివి 1999 లో సమాచార పౌర సంబంధాల శాఖ లో ఉద్యోగం పొందాను. తిరిగి తను 2001 లో రెవిన్యూ డిపార్ట్మెంట్ లో టైపిస్టు గా చేరి అనంతరం తాసిల్దారుగా విధులు నిర్వహిస్తున్నానని తెలిపారు.

## దుర్గమ్మ గట్టు శివాలయంపై పాలకుల నిర్లక్ష్యం వీడాలి

**శివరాత్రి లోపు ఆలయాన్ని అభివృద్ధి చేయాలి**

**బీజేపీ నాయకుల డిమాండ్**





**దమ్మపేట, జనవరి 22(నినాదం):** వందల ఏళ్ల చరిత్ర, వేల ఏళ్ల ఆధ్యాత్మిక ప్రాముఖ్యత కలిగిన దుర్గమ్మ గట్టు స్వయంభూ శివాలయం నేడు పాలకుల నిర్లక్ష్యానికి సజీవ సాక్ష్యంగా మారిందని బీజేపీ మండల అధ్యక్షుడు పల్లపు వెంకటేశ్వరరావు మండిపడ్డారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గుర్రాయిగూడెం గ్రామంలోని దుర్గమ్మ గట్టును గురువారం బీజేపీ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే మరియు ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. గత ఏడాది పండుగ సమయంలో ఆలయాన్ని అద్భుతంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చిన స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, ఆ తర్వాత ఆ ఊసే ఎత్తకపోవడం భక్తులను వంచించడమేనని ఇచ్చిన మాటను గాలికి వదిలేశారని ఆరోపించారు. నాయకుల పొలాలకు రోడ్లు..దేవుడికి దారి లేదా..? అధికార పార్టీ నాయకుల పొలాలకు వెళ్లేందుకు రోడ్లు వేసుకుంటున్న పాలకులకు వేలాది మంది భక్తులు వచ్చే పుణ్యక్షేత్రానికి కనీసం కాలిబాట నిర్మించాలనే ఆలోచన లేకపోవడం దారుణం అన్నారు. పెద్ద పెద్ద బండరాళ్లు, అడ్డంకుల మధ్య ప్రాణాలకు తెగించి నానా అవస్థలు పడుతూ ఆలయానికి వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మరోసారి మహాశివరాత్రి వస్తున్నామని ప్రభుత్వం కనీస ఏర్పాట్లు చేయకపోవడం వారి నిర్లక్ష్యానికి పరాకాష్ట దేవుడితో చెలగాటం వద్దని రాష్ట్రంలో రేవంత్ రెడ్డి అసాధ్యమైన వాగ్దానాలతో ప్రజలను నమ్మించినట్టే ఇక్కడ ఎమ్మెల్యే కూడా దేవుడి సాక్షిగా అబద్ధాలు చెబుతున్నారు. దేవుడిని, భక్తులను మోసం చేయడం మీకు తగదని హెచ్చరించారు. వెంటనే ఆలయ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని, శివరాత్రి లోపు భక్తులకు సౌకర్యవంతమైన రహదారిని ఏర్పాటు చేయాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది. లేని పక్షంలో భక్తుల పక్షాన పోరాటాన్ని ఉధృతం చేస్తామని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకుడు తంబళ్ల రవి, జిల్లా నాయకులు గూడ ముత్యాలరావు, కారం రత్నకుమారి, పల్లపు శిరీష మరియు ఇతర బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాకు అనుగుణంగా సవరించే మ్యాపింగ్ ప్రక్రియలో నిర్లక్ష్యం వహించవద్దు

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి**



**అల్వాల్,జనవరి 22 (నినాదం) :** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా 2002 నుండి ఉన్న ఓటరు జాబితాను 2025 ఓటరు జాబితాకు అనుగుణంగా సవరించే మ్యాపింగ్ ప్రక్రియలో నిర్లక్ష్యం వహించే సూపర్ వైజర్లను, బిఎల్ ఓలను సస్పెండ్ చేయడం జరుగుతుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మనుచౌదరి తెలిపారు. గురువారం మల్కాజిగిరి డిప్యూటి కమీషనర్ కార్యాలయంలో ఓటరు జాబిత అనుసంధాన ప్రక్రియ పురోగతి పై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూఓటరు జాబితా మ్యాపింగ్ ప్రక్రియలో రాష్ట్రంలోనే మన జిల్లా చివరిస్థానంలో ఉందని, ఈ నెలాఖరు వరకు ప్రక్రియలో ప్రత్యేక శ్రద్ద వహించి పురోగతి సాధించాలని సూపర్ వైజర్లను ఆదేశించారు. తమ తమ బిఎల?లతో సమావేశమై వారికి ప్రక్రియ పై పూర్తి అవగాహన లికల్పించాల్సిన బాధ్యత సూపర్ వైజర్లదే అన్నారు. మ్యాపింగ్ ప్రక్రియ పై సింగిల్ నంబరు శాతం ఉండడానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. బిఎల?లు వైద్య, వ్యక్తిగత కారణాల వల్ల హాజరు కాని వారి స్థానంలో చురుకుగా పనిచేసే వారిని నియమించి ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎఈఆర?లు పూర్తి బాధ్యత తీసుకొని సూపర్ వైజర్లకు, బిఎల?లకు రోజువారి లక్ష్యాలను ఇచ్చి ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. బిఎల?లతో ఇంటింటికి వెళ్లి ప్రత్యక్షంగా పరిశీలన చేయాలని ఆదేశించారు. మ్యాపింగ్ ప్రక్రియలో నిర్లక్ష్యం వహించిన వారిని సస్పెండ్ చేయడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో మల్కాజిగిరి డిప్యూటి కమీషనర్ ఝకీరా సుల్తానా, మల్కాజిగిరి ఆర్డిఓ శ్యాంప్రకాష్, మల్కాజిగిరి తహసీల్దారు సీతారామ్, ఏఈఐఓలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## కోనగట్టు శివాలయ అభివృద్ధికి రూ.50 వేల విరాళం



**కాంగ్రెస్ యువ నాయకుడు పొట్ట ప్రశాంత్ సేవాభావం**

**చేవెళ్ల జనవరి 22( నినాదం):** కాంగ్రెస్ యువ నాయకుడు పొట్ట ప్రశాంత్ కోనగట్టు శివాలయ అభివృద్ధికి 50 వేల రూపాయలను అందించి సేవాభావాన్ని చాటుకున్నాడు. గురువారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని ప్రసిద్ధ కోనగట్టు శివాలయ అభివృద్ధి కార్యక్రమాలకు చేవెళ్ల వాస్తవ్యులు, కాంగ్రెస్ యువ నాయకుడు పొట్ట ప్రశాంత్ రూ. 50,000/- యాభై వేల రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ విరాళాన్ని ఆలయ చైర్మన్ సున్నపు వసంతం, ఆలయ కమిటీ సభ్యులకు ఆయన అందజేసారు. ఈ సందర్భంగా పొట్ట ప్రశాంత్ మాట్లాడుతూ... గ్రామాల్లోని దేవాలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలే కాకుండా సామాజిక ఐక్యతకు ప్రతీకలని తెలిపారు. కోనగట్టు శివాలయం మరింత అభివృద్ధి చెంది భక్తులకు సౌకర్యాలు మెరుగుపడేలా తన వంతు సహకారం కొనసాగిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఆలయ చైర్మన్ సున్నపు వసంతం మాట్లాడుతూ... ఆలయ అభివృద్ధికి యువ నాయకుడు పొట్ట ప్రశాంత్ చేసిన ఆర్థిక సహకారం ఎంతో విలువైనదని పేర్కొంటూ ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సహకారంఅందించాలని కోరారు. ఆలయ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, యువ నాయకులు ముందుకు రావడం అభినందనీయమని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలోఅర్థ శేఖర్ రెడ్డి, తలారి కృష్ణ, మాల దేవేందర్, రవీందర్, గుండాల రాములు, సత్యనారయన, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి చూపుదాం

**మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం**



**చేవెళ్ల జనవరి 23(నినాదం):** మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డుల్లో బిజెపి అత్యధిక స్థానాలను గెలిచి సత్తా చూపాలని మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం అన్నారు. గురువారం చేవెళ్ల మున్సిపాలిటీ లో 18 వ వార్డుకు సంబంధించిన నాయకులు చేవెళ్ల మాజీ వార్డ్ మెంబెర్ శ్రీనివాస్ రెడ్డి బంటు జనార్ధన్ తెలుగు శ్రీనివాస్ బంగారు శివకుమార్ కావాలి భార్గవ్ ఋషి కుమార్ శివ సాయి గుడిసె మహేందర్ తుప్పరి నరేందర్ దాసరి వెంకటేష్ బురాన్ మహేష్ సాకలి మహేందర్ బీజేపీ మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు అత్తిలి అనంతరెడ్డి యువ నాయకుడు డాక్టర్ వైభవరెడ్డి ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం సీనియర్ నాయకులు రమణ రెడ్డి పాండురంగ రెడ్డి వారికీ శాలువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రత్నం మాట్లాడుతూ చేవెళ్ల మున్సిపల్ అన్ని వార్డుల్లో బిజెపి అభ్యర్థులు అత్యధిక మెజారిటీతో గెలుపొందినందుకు ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ఐక్యమత్యంతో కృషి చేయాలని సూచించారు. మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పదంలో ఉంటుందని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ఈ సంక్షేమ పథకాలకు యువకులు ఆకర్షితులై బిజెపి పార్టీలో చేరుతున్నారని, అందరూ కలిసికట్టుగా, ఐక్యమత్యంగా పనిచేస్తే మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు, వివిధ పార్టీలో నుంచి చేరిన యువకులు తదితరులు పాల్గొన్నారు..

## భీంగల్‌లో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం




**ఆర్మూర్, జనవరి 22(నినాదం):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ పట్టణ కేంద్రంలో గురువారం రోజున జనసేన పార్టీ నాయకుల, కార్యకర్తల, అభిమానుల ఆనందోత్సవాల మధ్య, అత్యంత ఉత్సవ భరిత వాతావరణంలో జనసేన పార్టీ జిల్లా కోఆర్డినేటర్ మచ్చ సుధాకర్ ముఖ్య అతిథిగా విచ్చేసి జనసేన పార్టీ కార్యాలయాన్ని ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ జిల్లా కోఆర్డినేటర్ మచ్చ సుధాకర్ మాట్లాడుతూ, సమాజంలో మార్పు కోసం, పారదర్శకమైన రాజకీయాల కోసం ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్థాపించిన జనసేన పార్టీ ఆశయాలను, సిద్ధాంతాలను ప్రతి ఇంటికి చేరుస్తామని ఆయన పేర్కొన్నారు. బాల్కొండ నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజల సమస్యల పరిష్కారం కోసం భీమ్గల్ మండల కేంద్రంలో జనసేన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి ప్రజలకు వేదికగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బాల్కొండ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ, నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించడం కోసం ఈ పార్టీ కార్యాలయాన్ని ఒక వేదికగా నిలపడం జరిగిందని జనసేన పార్టీ కోఆర్డినేటర్ శివ సారి ఫణీంద్ర తెలియజేశారు. జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, సైనికుల్లాగా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని, తాము సైతం కార్యకర్తలకు అండగా నిలుస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ముఖ్య నాయకులు గణేష్ తేజ, నవీన్ రెడ్డి, జి. శ్రీనివాస్, డాక్టర్ శ్రీకాంత్ రమావత్, డి. నవీన్ కుమార్, బి.దిలీప్, తిరుపతి గౌడ్, మైస రమేష్, బొద్దిరే నరేష్, వీర మహిళలు సరిత, సునీత, పలువురు పాల్గొన్నారు.

## బైరి నవీన్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే




**కాప్రా, జనవరి 22 ( నినాదం ) :** మల్లారెడ్డి గార్డెన్ ఎల్లారెడ్డి గూడ లో జరిగిన బీఆర?స్ పార్టీ కాప్రా డివిజన్ అధ్యక్షుడు బైరీ నవీన్ గౌడ్ జన్మదిన వేడుకల్లో పాల్గొని పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో బీఆర?స్ పార్టీ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షులు కె. మహిపాల్ రెడ్డి, చర్లపల్లి డివిజన్ అధ్యక్షులు మహేష్ గౌడ్ బీఆర?స్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పలు ఆత్మీయ కుటుంబాలను పరామర్శించిన బాల్కొండ ఎమ్మెల్యే



**ఆర్మూర్, అక్టోబర్ 22 ( నినాదం):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం లో గల మోర్తాడ్, వేల్పూర్ మండలాల్లో గురువారం మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆయా గ్రామాల్లో పర్యటించి పలువురు ఆత్మీయ కుటుంబాల సభ్యులను పరామర్శించారు. వేల్పూర్ మండలంలోని పడగల్ గ్రామ మాజీ ఎంపీటీసీ యాసీన్ తండ్రి ఇటీవల కాలం చేయడంతో వారి కుటుంబ సభ్యులను సందర్శించి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పరామర్శించారు. అంక్సాపూర్ గ్రామ టిఆర?స్ యువ నాయకులు వినయ్ తల్లి ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను సందర్శించి పరామర్శించారు. మోర్తాడ్ మండలంలోని గాండ్ల పెట్ గ్రామానికి చెందిన టిఆర?స్ నాయకులు మామిడి రాజారెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాల పాలయ్యారు. ఈ విషయం నాయకులు ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి వారి కుటుంబాన్ని సందర్శించి పరామర్శించారు. టిఆర?స్ నాయకుడు రాజారెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పాలెం గ్రామానికి చెందిన టిఆర?స్ నాయకులు అబ్బుల రామా గౌడ్ తల్లి అకాల మరణం చెందడంతో వారి కుటుంబ సభ్యులను సందర్శించి పరామర్శించారు. దోన్ పాల్ గ్రామ టిఆర?స్ నాయకులు ఆడెపు రమేష్ ఇటీవల ప్రమాదానికి గురి కావడంతో వారి కుటుంబ సభ్యులను సందర్శించి పరమార్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మోర్తాడ్ గ్రామానికి చెందిన నెల్ల రాకేష్ గల్ఫ్లో మృతి చెందడంతో వారి కుటుంబమును సందర్శించి పరామర్శించారు. అంతేకాకుండా వారి కుటుంబ సభ్యులకు తాత్కాలికంగా 10,000 రూపాయల ఆర్థిక సాయం పాల్గొన్న ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. అంతేకాకుండా గల్ఫ్ లో మృతి చెందిన రాకేష్ కుటుంబానికి ప్రభుత్వపరంగా ఎక్స్గ్రేషియా అందించేలా, ప్రభుత్వ పరంగా సహాయం అందిస్తానని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి హామీ నిచ్చారు. ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి వెంట ఆయా గ్రామాల,మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, స్థానిక గ్రామ ప్రజలు,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



## బీసీల పట్ల కాంగ్రెస్ కపట ప్రేమ

**బీసీలను మోసం చేస్తే కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పడం ఖాయం.**



**ఆర్మూర్, జనవరి 22 ( నినాదం) :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అధిష్టానం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని హామీనిచ్చి, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలను మోసం చేసిందని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి మూర్తి గురువారం విలేకరుల సమావేశంలో అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బిసి డిక్లరేషన్ అమలు చేస్తామని చెప్పి, మొన్న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో 17 శాతం అమలు చేసి బీసీలను మరోసారి మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతం నుండి నేటి వరకు బీసీల పట్ల ప్రేమ చూపిస్తుందని ఆయన ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన వచ్చాము కదా, బీసీల తోటి ఏమి కాదు, బీసీలు ఎదిరించలేరు, బీసీలు ఏమి చేయలేరు, ప్రభుత్వాలను ఎదిరించే సత్తా బీసీలకు లేదని కాంగ్రెస్ ప్రభుత్వం భ్రమలో ఉందన్నారు. బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ అంచనా వేస్తే, అది కాంగ్రెస్ ప్రభుత్వం భ్రమలో ఉంటే కాంగ్రెస్కే నష్టం అని కుర్తి గుర్తెరగాలన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండానే స్థానిక సర్పంచ్ ఎన్నికలు నిర్వహించారని, ఇప్పుడు మళ్లీ బీసీల న్యాయమైన 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండానే, మళ్లీ మున్సిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవుతుందని, బీసీ రిజర్వేషన్లు అమలు చేయకుండా మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తే, మున్సిపల్ ఎన్నికల్లోనూ బీసీలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన జీవో 56 ప్రకారం 17.39 శాతమే అమలు చేసి బీసీలను మోసం చేసిందన్నారు. 17% బీసీ రిజర్వేషన్లు ప్రకటించినప్పటికీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో 52 శాతం బీసీ సర్పంచులు గెలిచారని, బీసీల ఐక్యత ఇందుకు నిదర్శనం అని అన్నారు. బీసీల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నచూపు చూస్తే, ఇచ్చిన హామీ మేరకు బీసీ రిజర్వేషన్లు అమలు చేయకుంటే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో, తెలంగాణలోని అన్ని బీసీ సంఘాల నాయకులు, అన్ని బీసీ సంఘాల సభ్యులు ఏకమై, ఎస్సీ ఎస్టీ వర్గాల ప్రజల మద్దతుతో తెలంగాణ ఉద్యమాన్ని మైమరిపించేలా, ఉద్యమాన్ని తీవ్రతరం చేసి కాంగ్రెస్కు తెలంగాణలో అడ్రస్ లేకుండా బీసీలు తమ సత్తా చూపిస్తారని ఆయన అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల అమలుకై, అసెంబ్లీలో తీర్మానం చేసి, అఖిలపక్షంతో కేంద్ర ప్రభుత్వాన్ని వద్దకు వెళ్లి జనాభా ప్రతిపాదికన బీసీ రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని, లేనియెడల టిఆర?స్కు పట్టిన గతే కాంగ్రెస్కు పడుతుందని, వచ్చే ఎన్నికల్లో బీసీల రాజ్యమే వస్తుందని, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి మూర్తి పేర్కొంటూ హెచ్చరించారు.

# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం 23 జనవరి 2026


## మైనారిటీ గురుకులాల్లో ప్రవేశాల పోస్టర్ ఆవిష్కరణ




**మహబూబాబాద్ జనవరి 22(నినాదం):** గురువారం జిల్లా కేంద్రంలోని మైనారిటీ బాలుర గురుకుల పాఠశాలలో, ముస్లిం మతపెద్దలతో, ఏర్పాటు చేసిన మైనారిటీ గురుకులాల్లో ప్రవేశాల సమావేశంలో, జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి బి శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా పాల్గొని, 2026- 27 విద్యా సంవత్సరానికి, అడ్మిషన్స్ పోస్టర్ ను ఆవిష్కరణ చేశారు.. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఐదో తరగతి, ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ లోకి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. మైనారిటీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. శ్రీనివాసరావు మాట్లాడుతూ 6,7,8 వ తరగతులలో బ్యాక్ లాగ్ ఖాళీలకు కేవలం ముస్లిం మైనారిటీ విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. 5వ తరగతిలో 75 శాతం సీట్లు ముస్లిం మైనారిటీలకు , 25 శాతము సీట్లు ఇతరులకు రిజర్వ్ అయినాయని తెలిపారు. అభ్యర్థులు ట్రీజూం:7/స్త్రవతీవఅర్శ్రీఖఅస్త్రుఖు.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ వెబ్సైట్ ద్వారా ఫిబ్రవరి 28 వరకు 5వ తరగతి మరియు ఇంటర్ మొదటి సంవత్సరం లోకి దరఖాస్తు చేయాలని కోరారు. ముస్లిం విద్యార్థులకు నేరుగా మరియు మైనారిటీయేతర విద్యార్థులకు లక్కీ డీప్ ద్వారా ఐదవ తరగతిలోకి సీట్లు కేటాయిస్తామన్నారు. తొర్రూరు మరియు డోర్నకల్ పట్టణములో బాలికలకు మైనారిటీ స్కూల్ మరియు జూనియర్ కాలేజీలు ఉన్నాయని , బాలికలు అక్కడ దరఖాస్తు చేసుకోవాలని తెలిపినారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మైనారిటీ గురుకుల కాలేజీ ప్రిన్సిపల్ యం .డి. రహీం హుస్సేన్ , ఇస్లామే మాశీర కమిటీ అధ్యక్షులు మహమ్మద్ ఇక్బాల్, జాకీర్ హుస్సేన్, వాహెద్, వక్ఫ్ బోర్డు సభ్యులు అలీం పాషా , సయ్యద్ ఇన్న, నదీమ్ ఖాన్, షేక్ చాంద్, అఖిల్ ఉల్లా , యూసఫ్,యం.డి. అప్సర్, యం.డి. సాబీర్ అలీ, ఇబ్రాహీం, ఇస్మాయిల్ నాయక్ ,షకీల్ తో పాటు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి సాయం

**వనపర్తి ప్రతినిధి, జనవరి 22 (నినాదం):**



గోపాల్ పేట మండలం పోల్కెపహాడ్ గ్రామానికి చెందిన మిట్ట కడుపుల బాలమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయాన్ని గ్రామ మాజీ సర్పంచ్, ఉమ్మడి గోపాల్ పేట మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మంద సత్యశీలా రెడ్డి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే మానవతా దృక్పథంతో వారి కుటుంబానికి రూ.5000 వేల ఆర్థిక సహాయాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా అందించారు. గ్రామ సర్పంచ్ నక్క బంగారయ్య మిట్ట కడుపుల బాలమ్మ కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి తన వంతుగా రూ.2000 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## ఎస్టీ లైజన్ ఆఫీసర్ కు ఘన సన్మానం...



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**
సింగరేణి గిరిజన ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా పదోన్నతి పొందిన వన్ గ్రూప్ ఏజెంట్ ఏజెంట్ తిరుపతి, కేటికే -5 ఇంక్లైన్ గని మేనేజర్ మాచర్ల రమేష్ లను ఘనంగా సన్మానించారు. అలాగే ఎస్టీ లైజన్ ఆఫీసర్గా నియమితులైన బుక్య మోహన్ ను ఏజెంట్ ఎం. తిరుపతి చేతుల మీదుగా గిరిజన ఉద్యోగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. లైజన్ ఆఫీసర్ బుక్యా మోహన్ సెక్రటరీ గుగులోత్ హేమ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ విక్రం శ్రీనివాస్ మాట్లాడుతూ గిరిజన సమస్య ఏమైనా ఉంటే వెంటనే పరిష్కారం చేయాలని ఆర్ఓఆర్ ప్రకారంగా రావాల్సిన చట్ట ప్రకారం గిరిజనకు పదోన్నతులు కల్పించాలని కోరగా ఏజెంట్ తిరుపతి, గని మేనేజరు రమేష్ సానుకూలంగా స్పందించి తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా గిరిజన సంక్షేమ సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## క్రీడలతో శారీరక మానసిక ఆరోగ్యం




**మహాముత్తారం, జనవరి 22(నినాదం):**
క్రీడలతో శారీరక మానసిక ఆరోగ్యం కలిగి దృఢంగా ఉంటారని మహాముత్తారం మండలం ములుగుపల్లి గ్రామ సర్పంచ్ పురుషోత్తం సునీత శ్రీనివాస్, ఉన్నత పాఠశాల హెచ్ ఎం కే సాంబశివరావు అన్నారు. సిఎం కప్ రెండవ ఎడిషన్ క్రీడా పోటీలలో బాగంగా ములుగుపల్లి క్లస్టర్ స్థాయి సిఎం కప్ 2026 పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. క్రీడాకారులతో ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడారు. కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్, అథ్లెటిక్స్, యోగ అంశాలలో ఈ పోటీలను నిర్వహించారు. ఇక్కడ గెలుపొందిన క్రీడాకారులు మండల జిల్లా స్థాయిలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పొలారం గ్రామ సర్పంచ్ బాబు, ఉప సర్పంచ్ లచ్చిమల్లు, వార్డుమెంబర్ లక్ష్మయ్య, కార్యదర్శులు లక్ష్మి, సంపత్ హైస్కూల్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ పి.వెంకటేష్, హైస్కూల్ టీచింగ్ స్టాఫ్ డి.రాజేంద్రప్రసాద్, ఎ.అనిల్,హెచ్.సక్కరం నాయక్, కామిడి సతీష్ రెడ్డి, సుంకు చంద్రకళ, జిసుధాకర్ రెడ్డి, సీఆర్పీ బాపు రెడ్డి పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ అంకితభావంతో పని చేయాలి

### ఎస్పీ డా. శబరీష్



**మహబూబాబాద్ జనవరి 22(నినాదం):**
గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీడా. శబరీష్ ఆధ్వర్యంలో జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు మరియు ఇతరపోలీస్ అధికారులతో క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలోజిల్లా వ్యాప్తంగా శాంతి భద్రతల పరిస్థితి, నేరాల నియంత్రణ, కేసులదర్యాప్తు పురోగతి, కోర్టు ఫలితాలపై విస్తృతంగా సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో నేరాల గుర్తింపు మరియు డిటెక్షన్లో సీసీ కెమెరాల వినియోగంపైచర్చించారు. కీలక ప్రాంతాలు మరియు సున్నిత ప్రాంతాల్లో సీసీ కెమెరాలపర్యవేక్షణను సమర్థవంతంగా కొనసాగించాలని అన్నారు.జిల్లా వ్యాప్తంగా నమోదైన పెండింగ్ కేసులు, డిటెక్టెడ్ కేసులు మరియుకన్విక్షన్ సాధించిన కేసుల పురోగతిని సమీక్షించారు. తీవ్రమైన మరియువివాదాస్పద కేసుల్లో నాణ్యమైన దర్యాప్తు జరిపి, బలమైన సాక్ష్యాలతో చార్జ్షీట్లు దాఖలు చేయడం ద్వారా కోర్టుల్లో శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలనిఅధికారులను ఆదేశించారు. పెండింగ్ కేసుల తగ్గింపును లక్ష్యంగా చేసుకునిప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు అమలు చేయాలని సూచించారు.గంజాయి,డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన కేసులపై కఠిన చర్యలుతీసుకోవాలని స్పష్టం చేశారు. అక్రమ రవాణా, నిల్వ మరియు విక్రయాలపై జీరో టాలరెన్స్ విధానం అమలు చేయాలని, అంతర్ జిల్లా మరియు అంతర్ రాష్ట్రస్థాయి, సమన్వయంతో దర్యాప్తు చేపట్టాలని తెలిపారు.అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా నైట్ పెట్రోలింగ్ను మరింత పటిష్టంగానిర్వహించాలని సూచించారు. రాత్రి వేళల్లో పట్టణాలు, గ్రామాలు, హైవేలు,ఒంటరి ప్రాంతాలు మరియు సున్నిత ప్రాంతాల్లో నిరంతర గస్తీ నిర్వహించడం ద్వారా నేరాలను ముందుగానే నివారించాలని, ప్రజల్లో భద్రతా భావన పెంపొందేలాచర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో పోలీస్ శాఖలోని అన్ని స్థాయిల, అధికారుల మధ్య సమన్వయం మరింత బలోపేతం కావాలని తెలిపారు. ఫీల్డ్ పోలీసింగ్, దర్యాప్తు మరియుప్రాసిక్యూషన్ విభాగాలు సమన్వయంతో పనిచేస్తేనే మెరుగైన ఫలితాలుసాధ్యమవుతాయని పేర్కొన్నారు.అనంతరం వివాదాస్పద కేసుల్లో సమర్థవంతమైన దర్యాప్తు నిర్వహించి,కోర్టుల్లో కన్విక్షన్లు సాధించిన పోలీస్ అధికారులకు అభినందన పత్రాలు అందజేశారు.

## దక్షిణ భారత సైన్స్ ఫెస్టివల్లో మదర్స్ ల్యాప్ విద్యార్థులు





**వనపర్తి ప్రతినిధి, జనవరి 22 (నినాదం):**
సంగారెడ్డిలో జరిగిన దక్షిణ భారత సైన్స్ ఫెస్టివల్ 2026 లో వనపర్తి జిల్లా కేంద్రంలోని మదర్స్ ల్యాప్ హైస్కూల్ విద్యార్థులు పాల్గొనే అవకాశం లభించించడం ఎంతో ఆనందంగా ఉందని పాఠశాల కరస్పాండెంట్ అబ్దుల్ ముబీన్ తెలిపారు. మా పాఠశాల విద్యార్థులు ప్లానెటరీ సొసైటీ ఆఫ్ ఇండియా తరఫున పాఠశాలను ప్రాతినిధ్యం వహించి "స్పేస్ ఆఫ్ వీల్స్" అనే ప్రాజెక్టును ఆత్మవిశ్వాసంతో వివరించారని చెప్పారు.ఈ కార్యక్రమం ప్లానెటరీ సొసైటీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ శాస్త్రవేత్తరఘునందన్ మార్గదర్శకత్వంలో నిర్వహించడం జరిగిందన్నారు. నాతోపాటుగైడ్ టీచర్ ఫిర్దౌస్ ప్రోత్సాహం, మార్గనిర్దేశంతో విద్యార్థులు మంచిశిక్షణ పొందారని ఆయన వివరించారు. విద్యార్థులు ఈ కార్యక్రమంలో విజయవంతంగాపాల్గొని వారి ప్రదర్శనలు ఇచ్చారని, వారి ప్రతిభకు పలువురు ప్రశంసించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇస్రో శాస్త్రవేత్త శాఫాలి కూడా పాల్గొని విద్యార్థుల ప్రతిభను అభినందించారు.ఈ విజయం మా పాఠశాల విద్యార్థుల్లోవిజ్ఞానం, సృజనాత్మకతపై మరింత ఆసక్తిని పెంచిందని ప్రిన్సిపాల్ అబ్దుల్ ముబీన్ చెప్పారు.

## ప్రతి కేసులో బాధ్యతాయుతమైన దర్యాప్తు ఉండాలే





**- పెండింగ్ కేసుల్లో జాప్యం లేకుండా విచారణ పూర్తి చేయాలి**

**- నెలవారి నేర సమీక్షలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**
ప్రతి కేసులో నాణ్యమైన, బాధ్యతాయుతమైన దర్యాప్తు జరగడం వల్లనే బాధితులకు న్యాయం చేకూరుతుందని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు. భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలో నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు అందించిన సేవలపై సమీక్ష నిర్వహించి పోలీస్ అధికారులు సిబ్బంది కనబరిచిన పనితీరును ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరస్తులకు తప్పనిసరిగా శిక్ష పడేలా అధికారులు సమర్థవంతంగా పని చేశారని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోయే సంవత్సరంలో కూడా ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన పోలీస్ సేవలు అందించాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, ఎలాంటి జాప్యం లేకుండా విచారణ పూర్తిచేయాలని, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పెట్రోలింగ్ బ్లూ కోల్ట్స్ వాహనాల ద్వారా విజిబుల్ పోలీసింగ్ను మరింత బలోపేతం చేయాలని, అధికారులు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని

ఆదేశించారు. గంజాయి అక్రమ రవాణా, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా పర్యవేక్షణ చేయాలని, దొంగతనాల కేసుల్లో ఆధునిక సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించి సొత్తు రికవరీ చేయాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేలా కార్యక్రమాలు నిర్వహించాలని, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి తగిన ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. మండల కేంద్రాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ట్రాఫిక్ పోలీసింగ్ను కఠినంగా అమలు చేయాలని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టపరంగా కఠిన చర్యలుతీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీసంపత్ రావు, కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, ఇన్స్పెక్టర్లు జిల్లాలోనిఅన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు పాల్గొన్నారు.


## భూపాలపల్లి ఏరియా మైన్స్లో ఎస్టీ లైజర్ ఆఫీసర్ పర్యటన



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**
గిరిజన ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం భూపాలపల్లి ఏరియాలోని అన్ని మైన్స్, డిపార్ట్మెంట్లలో ఎస్టీ లైజన్ ఆఫీసర్ భూక్య మోహన్ పర్యటించారు. ఈ సందర్భంగా గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ఏరియా సెక్రటరీ హేమ నాయక్ ఆధ్వర్యంలో నూతనంగా పదోన్నతి పొందిన వన్ గ్రూప్ ఏజెంట్ తిరుపతి, కేటికే5 ఇన్క్లైన్ గని మేనేజర్ మాచర్ల రమేష్ లను ఘనంగా సన్మానించారు. అనంతరం గిరిజన ఉద్యోగుల సమస్యలపై ఏజెంట్ , గని మేనేజర్ లతో సుదీర్ఘ చర్చలు నిర్వహించి, చట్టం, ఆర్ఓఆర్ ప్రకారం గిరిజనులకు పదోన్నతులు కల్పించాలని కోరారు. సమస్యలపై ఏజెంట్ తిరుపతి , గని మేనేజర్ రమేష్ సానుకూలంగా స్పందించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గిరిజన సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## రంజాన్ మాస వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. అనిల్ కుమార్..



**మహబూబాబాద్ జనవరి 22(నినాదం):** రంజాన్ మాసం వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులతో కలిసి కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. అనిల్ కుమార్, సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 18 నుండి మార్చి 20 వరకు పవిత్ర రంజాన్ మాసం జరగనున్న నేపథ్యంలో ప్రభుత్వం కల్పించే మస్జీద్ ల సుందరీ కరణ, లైటింగ్ త్రాగునీరు తదితర నిర్వహణ కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అందులో స్థానిక అధికారులు సానిటేషన్ తదితర అంశాలను తనిఖీ చేసుకోవాలని, భద్రత కల్పించాలని, అన్ని విభాగాల సమన్వయంతో పండుగ విజయవంతం చేయుటకు కృషి చేయాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో మహబూబాబాద్, తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు క్రిష్ణవేణి, గణేష్, డి.ఎస్.పి తిరుపతిరావు,జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి శ్రీనివాసరావు, మసీద్ కమిటీల అధ్యక్ష కార్యదర్శులు నాయకులు, ముస్లిం మత పెద్దలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వనపర్తి ఆర్టీసీ డిపోలో కార్మికుల నిరసన



**వనపర్తి ప్రతినిధి, జనవరి 22 (నినాదం):**
వనపర్తి ఆర్టీసీ డిపోలో గురువారం స్థాఫ్ &వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా డిపోలో కార్మికులు డిమాండ్స్ డే నిర్వహించారు. ఉదయం 6:00 గంటల నుండి బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి ఎండి.ఖయ్యూమ్, డిపో కార్యదర్శి నాగేశ్వర్, అధ్యక్షులు గోపాలకృష్ణ, సహాయ కార్యదర్శి వై.గోవర్ధన్, కోశాధికారి కుర్మయ్య లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో యూనియన్ల పై ఉన్న ఆంక్షలు ఎత్తివేసి గుర్తింపు ఎన్నికలు జరపాలని, కేంద్రం తెచ్చిన 4 లేబర్ కోడ్ లను రాష్ట్రంలో అమలు చేయబోమని రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసి పంపాలని అన్నారు. విద్యుత్ బస్ ల విధానంలో మార్పులు చేసి ఆర్టీసీ లకు అవకాశం కల్పించాలని, ప్రజలు ఆర్టీసీపై భారాలు మోపే విద్యుత్ సవరణ బిల్లు 2025 ను ఉపసంహరించుకోవాలని, రిటైర్ అయిన వారికి రావలసిన అన్ని రకాల బకాయిలను వెంటనే చెల్లించాలని వారు కోరారు. ఎం వి యాక్ట్ 2019 లో సవరణలు చేయాలని, 2021, 2025 వేతన ఒప్పందాలను అమలు చేయాలని, 2017 వేతనాల ఆధారంగా అలవెన్సులు పెంచాలని, రిటైడ్ అయిన ఆర్టీసీ ఉద్యోగులకు అన్ని రకాల బెనిఫిట్స్ ల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.బిడబ్ల్యుఎస్ & ఎం ఐ ఎస్ స్కీమ్ లలో రిక్రూట్మెంట్ అయిన పిల్లలకుఆర్టీసీలో వెంటనే ఉద్యోగాలు కల్పించాలని కోరారు. హైర్ పింఛన్ వసతులకు సంబందించిన డిమాం డ్ లెటర్ రాక కార్మికులు నానా ఇబ్బందులు పడుతున్నారని,బస్ భవన్ లో వీరి సమస్యలను ఆర్టీసీ అధికారులు పరిస్కరించడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు, ఆరు సంవత్సరాల నుండి రిటైడ్ ఉద్యోగులకు పింఛన్ డబ్బులు రాక అనేక అవస్థలు పడుతున్నారని, ఆర్టీసీలో ఔట్ సోర్సింగ్,కాంట్రాక్టు వ్యవస్థలను పూర్తిగా రద్దు చేయాలని, 4లేబర్ కోర్డ్స్ అమలు వలనకార్మికులకు ఎప్పుడు అడిగినా కూడా లీవులు ఇవ్వడం లేదని చెప్పారు. పనిగంటల పెంపు అధికం అవుతున్నదని, ఎలాంటి పొరపాటు లేకున్నా అనవసర డిపోస్పెర్స్ పెట్టి సతాయిస్తున్నారని అన్నారు. గ్యారేజ్ కార్మికులకు పనిముట్లపై సరైన స్పేర్ పార్ట్స్ లను కల్పించటంలేదని అన్నారు. ఈ డిమాండ్లసాధన కోసం ఫిబ్రవరి 12 న దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మెలో ఆర్టీసీ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా

### -14 వ వార్డు బరిలో పొట్ట ప్రశాంత్



**చేవెళ్ల జనవరి 22 (నినాదం):-** ఆదరించి అవకాశం ఇవ్వండి 14 వార్డును అభివృద్ధి పదంలో ముందుకు తీసుకెళ్తానని కాంగ్రెస్ యువ నాయకుడు పొట్ట ప్రశాంత్ అన్నారు.చేవెళ్ల మున్సిపల్ ఎన్నికల్లో 14 వ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున యువ నాయకుడు పొట్ట ప్రశాంత్ బరిలో నిలుస్తున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే నాయకుడిగా, 14 వ వార్డు ప్రజల ఆశీర్వాదంతో గెలిచి వార్డు అభివృద్ధిని వేగవంతం చేస్తానని ఆయన స్పష్టం చేశారు. అందరి సహకారంతో పారదర్శక పాలన, మౌలిక సదుపాయాల అభివృద్ధి, యువతకు అవకాశాలు కల్పించడమే తన లక్ష్యమని తెలిపారు.14 వ వార్డులో కాంగ్రెస్ జెండా ఎగరేయడమే లక్ష్యంగా ప్రజల మద్దతు కోరారు..

## పార్టీ కోసం కష్టపడ్డ వారికే టికెట్లు ఇవ్వాలి

### -బిఆర్ఎస్వి అధ్యక్షుడు అత్తెల్లి రాఘవేందర్ రెడ్డి.



**చేవెళ్ల జనవరి 22 (నినాదం):-**
బీఆర్ఎస్ పార్టీ కోసం అహర్నిశలు పోరాడిన నాయకులు, కార్యకర్తలకే మున్సిపల్ ఎన్నికల్లో టికెట్లు ఇవ్వాలి అని చేవెళ్ల నియోజకవర్గ బీఆర్ఎస్వి అధ్యక్షుడు అత్తెలి రాఘవేందర్ రెడ్డి స్పష్టం చేశారు.పార్టీని కష్టకాలంలో మోసిన వారికే న్యాయం జరగాలని, అంకితభావంతో పనిచేసిన ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం, అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. కష్టపడ్డ వారిని పక్కన పెట్టి అవకాశాలు ఇస్తే పార్టీ బలహీనపడుతుందని, కష్టపడ్డ వారికే టికెట్లు ఇస్తేనే బీఆర్ఎస్ మరింత బలపడుతుందని అన్నారు. చేవెళ్ల మున్సిపల్ ఎన్నికల్లో 15వ వార్డు అభ్యర్థిగా తాను బరిలో ఉన్నానని, పార్టీ నాయకత్వం తన పోరాటాన్ని గుర్తించి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 23 జనవరి 2026


# ప్రజలకు మెరుగైన సేవలే లక్ష్యం

**-గ్రామాల్లో పారిశుద్ధ్యం, రెవెన్యూ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి**

**-తహసీల్దార్లు, ఎంపిడివోలతో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సమీక్ష**



**ఖమ్మం ప్రతినిధి,జనవరి 22 (నినాదం)**

ప్రజలకు సత్వర న్యాయం అందేలా అధికారులు మరింత బాధ్యతతో పనిచేసి మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తహశీల్దార్లు, ఎంపిడివోలతో గ్రామా ల పారిశుద్ధ్యం, రెవెన్యూ సమస్య లపై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సం దర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చే రెవెన్యూదరఖా స్తులను నిర్దేశిత కాలంలోనే పరిష్కరించాలని, పెండింగ్‌కు అవకా శం ఇవ్వకూడదని ఆదేశించారు. ఇటీవల ఎన్నికైన నూతన సర్పం చుల శిక్షణా కార్యక్రమాన్ని త్వ రితగతిన పూర్తి చేయాలని, గ్రామా ల్లో పారిశుద్ధ్య చర్యలను మరింత బలోపేతం చేయాలని సూచించా రు. అధికారులు ప్రతిరోజూ ఉదయం క్షేత్రస్థాయిలో పర్యటనలు చేపట్టి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవాలన్నారు. గ్రామాల కు కేటాయించిన నిధుల్లో 30 శాతం పారిశుద్ధ్యానికి, 30 శాతం త్రాగు నీటి సరఫరాకు వినియోగించాలని తెలిపారు. వీధి దీపాల మరమ్మ త్తులు, ట్రాక్టర్ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. రిజిస్ట్రేషన్ స్లాట్లను రోజువారీగా పూర్తిచేయాలని, పెండింగ్ స్లాట్లతో ప్రజలకు అసౌకర్యం కలగకూడదని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు సంబంధించి 45 రోజుల్లో గ్రౌండింగ్ కాని ఇళ్లను రద్దు చేసి, ఎమ్మెల్యేల నుంచి తాజా ప్రతిపాదనలు తీసుకోవాలన్నారు. ఆర్థికంగా బలహీనులైన వారికి స్వయం సహాయక సంఘాల ద్వారా రుణసదుపాయం కల్పించి సహాయపడాలని సూచించారు. భూభారతి పోర్టల్‌లో డేటా ఎంట్రీ ఆపరేటర్లు సమయానికి లాగిన్ కావాలని, స్లాట్లు రద్దు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను నిబంధనల మేరకు పరిష్కరించా లని, 60 రోజులకు పైబడి పెండిం గ్‌లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. తహశీల్దార్ కార్యాలయాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అవసర మైన కంప్యూటర్లు, ప్రింటర్లు తది తరాలపై వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. జిల్లాలో ప్రతి మండలంలో పెద్ద సర్వే నెంబర్లపై సర్వే నిర్వహించి ప్రభుత్వ భూముల ఆక్రమణలపై స్పష్టమైన నివేదికలు ఇవ్వాలని సూచించారు. జిల్లాలో 70 గ్రామా ల్లో రీ-సర్వే ప్రక్రియ చేపట్టాలని తెలిపారు. అభివృద్ధి పనుల కోసం భూ సేకరణను వేగవంతం చేయా లని, చింతకానిలో నర్సింగ్ కళా శాల, మధిరలో ఐటీ హబ్‌కు అవ సరమైన భూమిని వెంటనే కేటా యించాలని ఆదేశించారు. అధి కారుల నిర్లక్ష్యాన్ని సహించేది లేదని హెచ్చరిస్తూ, పనితీరును నిరంతరం సమీక్షించి వెనుకబడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకుం టామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ.పద్మశ్రీ, ఖమ్మం ఆ ర్డీవో జి. నర్సింహా రావు, జిల్లా పం చాయతీ అధికారి రాంబాబు, కలెక్టరేట్ ఏవో కె.శ్రీనివాసరావు, తహసీల్దార్లు, ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూరు సిఐగా ఆర్ బన్సీలాల్



**చెన్నూర్ జనవరి 22(నినాదం):** చెన్నూరు పట్టణ పోలీస్ స్టేషన్ లో నూతన ఎస్ హెచ్ వో గా సీఐ. బన్సిలాల్ పదవి బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా కొత్తగా వచ్చిన అధికారికు పోలీస్ స్టేషన్ సిబ్బంది పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం పట్టణ సిఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు ప్రతి ఒక్క పోలీస్ సిబ్బంది పూర్తి సహకారం అందించాలన్నారు సీఐ బన్సిలాల్ అనంతరం పట్టణ ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని కోరారు...

## మాజీ ఎమ్మెల్యే దాసరి ఆశీస్సులతో ఆరో వార్డు బరిలో ఆరేపల్లి రాకేష్



**సుల్తానాబాద్, జనవరి 22(నినాదం):** పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆశీస్సులతో ఆరవ వార్డు బరిలో ఉంటున్నానని ఆశీర్వదించాలని ఆరేపల్లి రాకేష్ ప్రజలను కోరా రు. తాను మీ బిడ్డను అడుగుతు న్నానని ఒక్క సారి అవకాశం ఇవ్వాలని కోరారు. వార్డు అభి వృద్దే లక్ష్యంగా పనిచేస్తానని, ఒక్కసారి అవకాశం ఇస్తే మీ సేవకుడిగా పనిచేస్తూ, వార్డు ప్రజల కష్ట సుఖాలకు 24 గంటలు అందుబాటులోఉంటానని చెప్పారు. ఆరో వార్డు ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దా లనే సంకల్పంతో బరిలో ఉంటు న్నానని ఆశీర్వదిం చాలని కోరారు.

## ఊరూరా సమ్మక్క సారలమ్మ తల్లి తులాభారం




**సుల్తానాబాద్, జనవరి 22(నినాదం):** ప్రతి రెండేళ్లకు ఒకసారి జరిగే శ్రీ సమ్మక్క సారా లమ్మ జాతర లో భాగంగా మేడారం తరలి వెళ్లేం దుకు భక్తులు సిద్ధమవుతున్నారు. అమ్మవార్ల అనుగ్రహం కోసం గద్దల వద్ద నిలువెత్తు బంగారం మొక్కుగా సమర్పించడం, అంతకముందు ఇంటి వద్ద సమ్మక్క సారలమ్మ దేవతలను చేసుకోవడం ఆచారంగా వస్తుంది. గురువారంసుల్తానాబాద్ పట్టణం తో పాటు పలు ప్రాంతాల్లో భక్తులు శ్రీ స మ్మక్క సారలమ్మ తల్లికి సమర్పించే బంగారం తు లాభారం వేయించు కోవడం దర్శనమిస్తోంది. ఆ యా షాపుల వద్ద ప్రత్యేకంగా కాంట (తరాజు) పెట్టి వాటిపై కూర్చున్న తర్వాత తులాభారం వే సుకొని అంత బెల్లం (బంగారం) మొక్కు ప్రకారం గా తీసుకొని గ్రామీణ ప్రాంతాల్లో పంపిణీ చేయడం కనిపి స్తోంది. అలాగే ప్రస్తుతం సమ్మక్క సారలమ్మ జాతర లో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో తల్లికి మే క సమర్పించి ఉత్సవాలు చేసుకోవడం జరుగు తుంది. ఈనెల 27 నుండి 29 వరకు సమ్మక సా లమ్మ జాతర కొనసాగుతుంది. గ్రామాల్లో శ్రీ సమ్మ క్క సారలమ్మ తల్లి పండుగ వాతావరణం నెలకొం ది. తమ కుటుంబం చల్లగా కాపాడాలని వేడుకుం టూ మొక్కులు చెల్లించేందుకు తల్లుల చెంతకు తరలివెళ్తారు. అమ్మవాళ్లకు తమ ఎత్తు బంగారం సమర్పిస్తే ఎలాంటి కోరికైనా నెరవేస్తుందని ప్రగాఢ విశ్వాసం ఉండడంతో బెల్లం విక్రయాలు భారీ డి మాండ్ ఏర్పడింది.

## నేడు వాసవీ కన్యకా పరమేశ్వరిఆలయంలో పవిత్ర నదీ జలాలతో నింపిన 1088 కలశాల అవాహనం



**మిర్యాలగూడ జనవరి 22 (నినాదం):** పట్టణంలోని బంగారు గడ్డలో గలశ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలోనిర్వహిస్తున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అత్మార్పణ దివ్యహితమహాకుంభాభిషేక మహోత్సవాలలో భాగంగాగురువారం ఉదయం 5 గంటలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు శ్రీ వాసవి మాతకు విశేష పూజలు నిర్వహించారు. రాత్రి 8 గంటలకు మహా మంగళహారతి, తీర్థప్రసాద వితరణ గావించారు. ఈనెల 23 శుక్రవారం మధ్యాహ్నం 1గంట నుండి శ్రీ వాసవి మాత మహా ప్రసాదము, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి రథోత్సవ కార్యక్రమం జరుగుతుందన్నారు. పవిత్రమైన కుంభాభిషేకమునకు పెనుగొండ క్షేత్ర వాసవి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ ప్రజ్ఞానందా సరస్వతి బాలస్వామి, శ్రీశ్రీశ్రీ వామన శ్రమ స్వామీజీ వైశ్య గురుమఠం పీఠాధిపతులు విచ్చేయుచున్నారని వారు తెలిపారు. మిర్యాలగూడ వాసవి మాత ఆలయ ఆస్థాన సిద్ధాంతి ఆగమ శిరోమణి బ్రహ్మశ్రీ పీసపాటి లక్ష్మీ గణపతి శాస్త్రి మహోత్సవం కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. భక్తులు సందర్శించి తీర్థ ప్రసాదాలను స్వీకరించేందుకు తరలి రావాల్సిందిగా శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయం కమిటీ ఇదుకుళ్ళ జగదీష్, కర్నాటి రమేష్, తిరునగర్ భార్గవ్, కొండూరు రంగయ్య, గౌరు విజయకుమార్ లు కోరారు. ప్రముఖ పారిశ్రామికవేత్త కర్నాటి లక్ష్మీనారాయణ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్యులు రైస్ మిల్లర్లు, క్లాత్, కిరాణా అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల బలోపేతానికి కృషి



**చింతపల్లి, జనవరి 22(నినాదం) :** అంగన్వాడి కేంద్రాల బలోపేతానికి సమాజంలో ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిడిపిఓ సక్కుభాయి అన్నారు. మండలంలోని వెంకటేశ్వరనగర్ లోని అంగన్వాడి రెండవ , మూడవ కేంద్రాలను గురువారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలోచిన్నారులకు ఆట పాటలతో బోధించడం జరుగుతుందని తెలిపారు. కేంద్రాలకు వచ్చే చిన్నారులకు పోషక ఆహారం సక్రమంగా అందించి సమయపాలన పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు బాదేపల్లి స్వప్న, , ప్రభావతి, పారిజాత, ఆయా బక్కమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కురుక్షేత్ర యుద్ధం మొదలైంది

**మునుగోడు, జనవరి 22 (నినాదం):** మునుగోడు నియోజకవర్గం,చండూర్ మున్సిపాలిటీ చైర్మన్ పీఠం పైన ఎవరి కన్ను పడిందో ప్రజలు అప్పుడే మాట్లాడుకోవడం చేస్తున్నారు . నోటిఫికేషన్ విడుదల కాకుండానే అధికార పార్టీ నేతల అంతర యుద్ధం బహిర్గతం కావడం విమర్శలకు తావిచ్చింది. ఇది బి ఆర్ ఎస్ నాయకులకు మేలు జరగనున్నట్టు, ప్రజలే తీర్పు ఇచ్చే విధంగా మాట్లాడుకుంటున్నారు. మరి ఈసారి కూడ బి ఆర్ ఎస్ పార్టీ నే ఎన్నికల కురుక్షేత్ర యుద్ధం లో చైర్మన్ సీటును కైవసం చేసుకుంటుంది అని ప్రజలు మాట్లాడుకోవడం చర్చగా మారింది. వీటన్నింటికి కారణం నిన్న మొన్న జరిగిన అధికార పార్టీ నాయకుల కలకలం. ఏది ఏమైనా ప్రజలకు మంచి పాలన అందించే నాయకుడు రావాలని అందరము కోరుకుందాం .

### కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

# సంకల్పానికి కదులుతున్న పల్లెలు

**- బెల్ట్ షాపు రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుకోవడానికి ర్యాలీలు**

**-చాటుమాటుగా కిరాణా షాపుల్లో మద్యం అమ్ముతున్న వాళ్లకి యూత్ కౌన్సిలింగ్**


**-మద్యం నియంత్రణ దిశగా మునుగోడు లో మారుతున్న ముఖచిత్రం**




**మునుగోడు, జనవరి 22 (నినాదం):** మునుగోడు నియోజకవర్గంలో మద్యం నియంత్రణపై మద్యం షాపుల సమయపాలన పై వెనక్కి తగ్గేదే లేదని తమ వద్దకు వచ్చిన మద్యం వ్యాపారులకు తేల్చి చెప్పిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సంకల్పానికి మునుగోడు నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ స్పందన వస్తుంది... ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీసే వ్యాపారం ఎందుకని పొద్దంతా మీరు తాగిన తర్వాతే ప్రజలకు తాపించదని మద్యం వ్యాపారులను ఉద్దేశించి అన్న మాటలకు ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు, చదువుకున్న మేధావులు, సామాజిక అనుభవజ్ఞులు శబాష్ అంటున్నారు.. రాజగోపాల్ రెడ్డి మద్యం విషయంలో మాట్లాడే మాటలు అక్షర సత్యాలని మద్యం మహమ్మారి వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడ్డాయని, గ్రామాలలో యుక్త వయసులోనే మహిళలు విధవలు గా మారుతున్నారని సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రజలు తమ అభిప్రాయాన్ని చెబుతున్నారు. 2018లో తాను మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యుడి గా గెలిచిన తర్వాత గ్రామాలలో బెల్ట్ షాపులను నిర్మూలిస్తానని మునుగోడు నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చారు. గెలవగానే బెల్ట్ షాపులను నిర్మూలించాలని పిలుపునిచ్చారు. ఆ పిలుపు అందుకున్న కొన్ని గ్రామ పంచాయతీలు గ్రామ సభ తీర్మానం చేసి బెల్ట్ షాపులను నిర్మూలించాయి.. బెల్టు షాపులను నిర్మూలించిన గ్రామాలకు తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ తరఫున ఐదు లక్షల ఆర్థిక సహాయం కూడా చేశారు.. కానీ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండడం వల్ల గ్రామాలలో బెల్ట్ షాపుల నిర్మూలన అనేది సక్సెస్ కాలేదు... తిరిగి 2023లో గెలిచిన తర్వాత మునుగోడు నియోజకవర్గంలో బెల్ట్ షాపుల నిర్మూలన లేకుండా చేశారు.. అక్కడితో ఆగకుండా నూతన మద్యం పాలసీ రాగానే మునుగోడు నియోజకవర్గంలో వైన్ షాపులు దక్కించుకునే వాళ్లకు పలు సూచనలు చేశారు ఆ సూచనల ప్రకారం మధ్యాహ్నం ఒంటిగంటకు మాత్రమే వైన్ షాపులు తెరవాలని, సాయంత్రం 6 గంటల తరవాతే పర్మిట్ రూములను ప్రారంభించాలని ఆదేశించారు... ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మునుగోడులో మద్యం నియంత్రణ మద్యం షాపుల సమయపాలన కొనసాగుతోంది.. అయితే ఇటీవల కొందరు మద్యం షాపుల యజమానులు సమయపాలనలో కొద్దిగా మార్పులు తీసుకురావాలని కోరడానికి రావడంతో మద్యం షాపుల సమయపాలనలో ఎటువంటి మార్పు ఉండదని మద్యం వ్యాపారులకు తెగేసి చెప్పారు.. తాము ఎన్నుకున్న తమ నాయకుడు ప్రజల ఆరోగ్యం పట్ల కమిట్మెంట్తో పని చేస్తున్న విధానాన్ని చూసి ఆయన సంకల్పానికి అనుగుణంగా మునుగోడు నియోజకవర్గం లోని గ్రామాలలో చాటుమాటుగా బెల్ట్ షాపులను నిర్వహించొద్దని ర్యాలీలు నిర్వహిస్తున్నారు.. గట్టుప్పల్ మండలం వెల్మకన్నే గ్రామంలో బెల్ట్ షాపులు నిర్వహించద్దని ర్యాలీ తీస్తూ ప్రతి ఒక్క కిరాణా షాప్ యజమాని దగ్గరికి వెళ్లి రాజగోపాల్ రెడ్డి సంకల్పానికి మద్దతుగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లో చాటుమాటుగా మద్యం అమ్మకాలు జరిపితే ఊరుకోమని కౌన్సిలింగ్ ఇస్తున్నారు. ప్రకృతికి అనుగుణంగా మనిషి జీవన విధానం కొనసాగుతోంది సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు మనిషి కష్టపడి పని చేయాలని ప్రకృతి నేర్పింది.. ఎన్నో వేల తరాలు ఆ ప్రకృతి నియమాలకు కట్టుబడే జీవనాన్ని కొనసాగిస్తూ తరువాతి తరానికి ఆ జీవన విధానాన్ని అందించారు... కానీ ప్రకృతి విధానానికి విరుద్ధంగా సూర్యోదయం నుంచి తాగడం మొదలుపెడుతున్నారు పనిచేసుకొని పైసలు సంపాదిస్తూ భార్య పిల్లల్ని సాకాల్సిన సమయాన్ని తాగుడుకు కేటాయిస్తూ బానిసలుగా మారి కుటుంబాలను ఆర్థికంగా ఆరోగ్యంగా దెబ్బ తీసుకుంటున్నారు.. సూర్యోదయం నుండి తాగే విధానానికి స్వస్తి పలికి ప్రజలు పొద్దంతా పనిచేసుకున్న తర్వాతే తాగుడు గురించి ఆలోచించాలనే సంకల్పంతోనే మునుగోడు నియోజకవర్గంలో మద్యం నియంత్రణ మద్యం షాపుల సమయాలలో మార్పు విధానాన్ని కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు తీసుకొచ్చారు.. తాను తాగుడుకు వ్యతిరేకం కాదని పొద్దస్తమానం పనిచేయకుండా అతిగా తాగే విధానానికి మాత్రమే వ్యతిరేకమని ఎన్నో వేదికల మీద స్పష్టం చేశారు.. ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీసే వ్యాపారం మంచిదికాదని వైన్ షాపుల యజమానులకు కౌన్సిలింగ్ ఇచ్చారు.. అక్కడితో ఆగకుండా మొదట మనం పాటిస్తేనే ప్రజలు పాటిస్తారని తనతో పాటు తిరిగే తన అనుచరులకు అభిమానులను కూడా పగటిపూట మద్యం సేవించొద్దని హుకుం జారీ చేయడంతో నాయకులు అభిమానులు కూడా పగటి పూట మద్యం తీసుకొనే విధానానికి స్వస్తి పలికారు.

# రాజగోపాల్ రెడ్డి చేసిన అభివృద్ధి శూన్యం

**మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్**



**మునుగోడు, జనవరి 22 (నినాదం):** మునుగోడు నియోజకవర్గం. యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధికి రూ. 200 కోట్ల నిధులు తెచ్చానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చెప్పడం అవాస్తమని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఇక్కడ ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి శూన్యమని విమర్శించారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధికి రూ. 200 కోట్ల నిధులు తెచ్చానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చెప్పడం అవాస్తమని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. తన పాలనా కాలంలోనే ఈ ప్రాంతానికి అధిక నిధులు తెచ్చినట్లు ఆయన తెలిపారు. తేని నిధులను ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తానే తెచ్చినట్లు గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు. ఒకవేళ ఆయన నిధులు తీసుకొచ్చినది వాస్తవమే అయితే నిధుల జీఓ కాపీలను చూపించాలన్నారు. ఈ నిధులపై బహిరంగ చర్చకు తాను సిద్ధమని సవాల్ విసిరారు. గురువారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో అసంపూర్తిగా నిలిచిన వంద పడకల దావఖాన, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వంద పడకల ఆస్పత్రి, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణాలు తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు జరిగిన పనులే ఉన్నాయని తెలిపారు. ప్రస్తుత ఎమ్మెల్యే ఇంతవరకు వాటి వైపు కూడా చూడడం లేదన్నారు. తన హయాంలోనే సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వాటర్ ట్యాంకులు, స్మశాన వాటికలకు నిధులు తీసుకొచ్చినట్లు తెలిపారు. అయినా వాటి పనులు కొన్ని ఇంకా పూర్తి కాలేదని అగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా లక్కారం లోద్దికుంటకు మూసి జలాలను తరలిస్తానని గెలవగానే మాట ఇచ్చి తప్పాడన్నారు. రైతులు డబ్బులు వేసుకుని, దివిస్ పరిశ్రమ పైసలిస్తేనే ఎమ్మెల్యే పనులు ప్రారంభించడానికి ముందుకొచ్చారని ఆయన స్పష్టం చేశారు. ఇన్ని రోజులు ఈ పనులు ఎందుకు చేయలేదని ఆయన ప్రశ్నించారు. ఫ్లై ఓవర్ పనులు ఆలస్యం అవ్వడంతో చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దుమ్ము, దూలికి వ్యాపారాలు నడుపుకునే పరిస్థితి లేదన్నారు. ఈ మున్సిపాలిటీ మంచినీటి కోసం అమృత్ పథకంలో భాగంగా రూ.25 కోట్ల నిధులు తన హయాంలో తెచ్చిన ట్యాంకుల నిర్మాణం పూర్తి కాలేదు అన్నారు. అంతేగాకుండా బెల్ట్ దుకాణాల బంద్ మాటలకే పరిమితమైందన్నారు. రాష్ట్రంలో ఒకలా ఎక్సైజ్ పాలసీ ఉంటే మునుగోడులో ఇంకోలా ఉంటుందా అని ఆయన ప్రశ్నించారు.

## చైనా మాంజా దారానికి చిక్కుకొన్న చిలుకను కాపాడిన ఉపాధ్యాయులు



**చింతపల్లి, జనవరి 22(నినాదం) :** చైనా మాంజా దారానికి చిక్కుకొన్న చిలుకను స్థానిక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కాపాడిన సంఘటన మండల కేంద్రంలో గురువారం జరిగింది. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణ లో ఉన్న చెట్టు పై మాంజా దారానికి చిక్కుకొని ఎంతో బాధతో విల విల లాడుతూ, అరుస్తూ, గబ్బిలం లాగా వేలాడుతున్న చిలుకను పాఠశాల ఉపాధ్యా యులు గమనించి చలించిపోయారు. మానవతా దృక్పథంతో ప్రధానోపాధ్యాయుడు బాలకృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయుడు జగన్ చెట్టు పైకి ఎక్కి చిలుకను కిందికి తీసుకొచ్చే క్రమంలో చిలుక బాధతో, భయంతో ఉపాధ్యాయుడు జగన్‌ను గాయపరిచింది. అయినా గాని చిలుకను కిందికి తీసుకొని వచ్చి, ఉపాధ్యాయులు బుచ్చి రాములు, శ్రీలేఖ లు చిలుక కాళ్లకు చిక్కుకున్న మాంజా దారాన్ని పూర్తిగా తొలగించి, ప్రాథమిక చికిత్స చేసి, చిలుకకు ఆహారము పెట్టి, మంచినీరు త్రాగించి వదిలేశారు. దాంతో చిలుక ఎంతో ఆనందంతో ఎగిరిపోయింది. అనంతరం ప్రధానోపాధ్యాయుడు బాలకృష్ణారెడ్డి చిలుక కొరికి చేసిన గాయానికి ఉపాధ్యాయుడు జగన్ కు స్థానిక ప్రాథమిక వైద్య కేంద్రంలో వైద్యం చేయించారు. చిలుకకు చేసిన సేవల పట్ల ఉపాధ్యాయులను పలువురు అభినందించారు.

## జర్నలిజాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

**-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి ప్రతినిధి, జనవరి 22(నినాదం) :** జర్నలిజాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. గురువారం తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు) డైరీని జిల్లా అధ్యక్షులు డి. మాధవరావు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి, యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జి.మధు గౌడ్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ సమాజంలో జర్నలిజం నాలుగో స్తంభం లాంటిదని, జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ వార్తలను అందించాలని, ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కారమయ్యే విధంగా ఉండాలని సూచించారు. జర్నలిజాన్ని, వాటి విలువలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగా వార్తలు అందించాలన్నారు. జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు కానివారిపై దృష్టి సారిస్తామన్నారు. జర్నలిస్టుల ముసుగులో అక్రమ వసూళ్లకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పనిచేసే జర్నలిస్టులకు మా సహకారం ఎప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. నూతన అక్రిడేషన్లు వచ్చిన వెంటనే తమ పరిధిలో జర్నలిస్టులకు గుర్తింపుగా వారి వాహనాలకు స్టిక్కర్‌లను అందిస్తామని తెలిపారు. ఈ మధ్యకాలంలో జర్నలిస్టులు కాని వాళ్ళు ప్రెస్ అని వాహనాలకు అంటించుకొని తిరుగుతున్నారని, ఈ విషయం తమ దృష్టికి వచ్చిందని, అక్రిడేషన్ కార్డు ఉన్నవారు మాత్రమే వాహనాలకు స్టిక్కర్ ఉండాలని తెలిపారు. జర్నలిస్టులు సమస్య ఉన్న వార్తను మాత్రమే తమ దృష్టికి తేవాలని తెలిపారు. యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జి.మధు గౌడ్ మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిటేషన్ కార్డులు ఇవ్వాలని, జర్నలిస్టు భవన్‌కు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు అయ్యేలా చూడాలని కలెక్టర్‌ను కోరారు. దీనికి కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ సీతారాం, ఎస్పీ పిఆర్ఓ రాజ గౌడు, జాతీయ కౌన్సిల్ సభ్యులు మల్యాల బాలస్వామి, రాష్ట్ర హౌస్ సైట్ కో కన్వీనర్ జి.శ్రీనివాసరావు, సీనియర్ పాత్రికేయులు పోలిశెట్టి బాలకృష్ణ, నాగేంద్ర చారి, వెంకట్ గౌడు, జిల్లా కోశాధికారి మన్యం, జిల్లా కార్యదర్శి కమల్ రెహమాన్, చిన్న రాజు, క్రమశిక్షణ కమిటీ సభ్యులు పికిలి రాము, తిరుపతయ్య, ఎలక్ట్రానిక్ మీడియాజిల్లా కార్యదర్శి నరసింహ రాజు, ప్రచార కార్యదర్శి రవి, పట్టణ అధ్యక్షులు తైలం అరుణ్ కుమార్, కార్యదర్శి సి. ఆంజనేయులు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు .

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## కామ్రేడ్ కట్టాగాంధీ చిత్రపటానికి మధిర ప్రెస్‌క్లబ్ నివాళులు





**మధిర, జనవరి 22 (నినాదం):** సిపిఎం పార్టీలో అనేక పోరాటాలు చేసి అమరులైన కామ్రేడ్ కట్టా గాంధీ చిత్రపటానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, సిపిఎం రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్ తో కలిసి నివాళులర్పించిన మధిర ప్రెస్ క్లబ్బులు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులతో కలిసి మధిర ప్రెస్ క్లబ్ సభ్యులు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## స్నేహ సొసైటీలో మానసిక వికలాంగ విద్యార్థులకు అన్నదానం

**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 22 (నినాదం) :** లయన్స్ క్లబ్ అఫ్ బోధన్ అయ్యప్ప సేవ ఆధ్వర్యంలో స్నేహ సొసైటీలో మానసిక వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గురువారం లయన్స్ క్లబ్ మేడం సంతోష్ రెడ్డి కుమారుడు గౌతమ్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నిజామాబాద్ లోని స్నేహ సొసైటీ లో మానసిక వికలాంగులకు అన్నదానం నిర్వహించి బిస్కెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐ క్యాంప్ మిస్టిక్ చైర్మన్ లయన్ సూరాబత్తుని శ్రీనివాసరావ ు(ఎం.జె.ఎఫ్), కోశాధికారి లయన్ కంచోజీ సత్యనారాయణ, లయన్ ఇంద్ర గౌడ్, లయన్ సిద్దు, లయన్ సంతోష్ రెడ్డి, లయన్ సురేఖ, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



### అసమాన నృత్య కళాకారిణి

# మృణాళిని



ప్రముఖ నృత్య కళాకారిణి,
పద్మ భూషణ్ పురస్కార గ్రహీత మృణాళినీ సారాభాయ్ పేరు శాస్త్రీయ నృత్య రంగంలో ఎరుగని వారు అరుదు. శాంతినికేతన్లో గురు రవీంద్రనాథ్ ఠాగూర్ దగ్గర విద్యా భ్యాసం చేసిన మృణాళిని భరత నాట్యం, మోహినీ యాట్టం, కథాకళి నాట్య రీతులలో శిక్షణ పొందారు. నాట్యకారిణిగానే కాదు, కవయిత్రిగా, రచయితగా, నృత్య దర్శకురాలిగా ఆమె ఖ్యాతి పొందారు. మృణాళినికి భరతనాట్యం పంచ ప్రాణం. నాట్యమే సర్వస్వం. నాట్యం కోసం జీవితంలో అసలు పెళ్లే చేసుకో కూడదని అను కున్నారు. ఆమె కుటుంబానికి సన్నిహితులైన పరమాణు శాస్త్ర వేత్త హోమీ జహంగీర్ భాభానే ... మరో శాస్త్రవేత్త విక్రమ్ సారా భాయ్?ని మృణాళినికి పరిచయం చేశారు. విక్రమ్ ఆమెను కలిసిన తర్వాత ఆమె కూడా మారారు. తర్వాత...
మృణాళిని విక్రమ్ పెళ్లి చేసుకున్నారు.



మృణాళిని సారాభాయ్ (1918 మే 11 - 2016 జనవరి 21) భార తీయ సాంప్రదాయ నృత్య కళా కారిణి, నృత్య దర్శకురాలు, నృత్య గురువు. ఆమె “దర్పణ అకాడమీ ఆఫ్ పెర్?ఫార్మింగ్ ఆర్ట్స్”కు వ్యవ స్థాపకురాలు. అహ్మదాబాదు లోని ఈ సంస్థలో నృత్య రీతులు, నాట కాలు, సంగీతం, తోలుబొమ్మ పాటలపై శిక్షణ ఇవ్వడం జరుగు తుంది. ఆమె 18,000 మంది శిష్యులకు భరత నాట్యం, కథాకళి లలో శిక్షణ ఇవ్వడం సామాన్యమైన విషయం కాదు.

మృణాళిని కేరళ లోని మాజీ పార్లమెంట్ సభ్యులు, సామాజిక కార్యకర్త అయిన అమ్ము స్వామి నాథన్ కుమార్తె. ఆమె బాల్యం స్విట్జర్లాండ్ లో గడిచింది. ఆమె “డాల్?క్రోజ్” పాఠశాలలో తొలి పాఠాలుగా పశ్చిమాది నృత్య భంగిమలను నేర్చుకున్నారు...ఆమె శాంతి నికేతన్?లో రవీంద్ర నాథ్ ఠాగూర్ మార్గదర్శకత్వంలో విద్యా భ్యాసం చేశారు. అక్కడ జీవిత యదార్థాలను గ్రహించే అవకాశాలు కలిగాయి. తర్వాత ఆమె కొంత కాలం అమెరికా సంయుక్త రాష్ట్రా లకు వెళ్ళి... అమెరికన్ అకాడమీ ఆఫ్ ఫ్రెంచ్ ఆర్చివ్స్ ఇంటర్నేషన లాలిస్ డి లా డాన్సె నుండి డిప్లొమా/డ్రామాటిక్ ఆర్ట్స్ లో చేరారు. తర్వాత భారత దేశానికి వచ్చి ఆమె దక్షిణాది సాంప్రదాయక నృత్యం అయిన భరత నాట్యాన్ని “మీనాక్షి సుందరంపిళ్ళై” ద్వారా, కథాకళి నృత్యాన్ని “తకఝి కుంచు కురూప్” ద్వారా శిక్షణ పొందారు.

మృణాళిని 1948 లో దర్పణ అనే సంస్థను స్థాపించారు. ఒక సంవత్స రం తరువాత పారిస్? లో “థియేటర్ నేషనల్ డీ చైల్లోట్” లో ప్రదర్శన ఇచ్చారు.

మృణాళిని సుమారు మూడు వందలకు పైగా నాటకాలకు దర్శకత్వం వహించారు. ఆమె అనేక నవలలు, కవితలు, నాట కాలు, కథలు పిల్లల కోసం రచిం చారు. ఆమె గుజరాత్ రాష్ట్ర హాండీక్రాఫ్ట్స్ అండ్ హాండ్ లూం డెవలప్ మెంట్ సంస్థకు చైర్?పర్సన్ గా, గాంధీ ఆశయాల ప్రోత్సాహం కోసం యేర్పడిన, సర్వోదయ ఇంటర్నేషనల్ ట్రస్ట్ కు ఆమె ఒక ట్రస్టీగా కూడా ఉన్నారు.

మృణాళిని సారాభాయ్ 1965లో పద్మశ్రీ, 1992 లో భారతదేశ విశిష్ట పురస్కారం పద్మభూషణ అవార్డు ను అందు కున్నారు. 1997 లో యు.కె లోని న్యూయాచ్ కు చెందిన అంగిలియా విశ్వ విద్యాలయం ఆమెకు గౌరవ డాక్టరేట్ ను ప్రదానం చేసింది. ఫ్రెంచ్ ఆర్చివ్స్ ఇంటర్నేష నలాలిస్ డి లా డాన్సే నుండి డిప్లొమా, మెడల్ అందుకున్న మొదటి వ్యక్తిగా చరిత్రలో నిలిచారు. 1990 లో పారిస్ లోని ఇంటర్నేషనల్ డాన్స్ కౌన్సిల్ లో ఎగ్జిక్యూటివ్ కమిటీలో నామినేట్ చేయ బడ్డారు. 1994 లో న్యూఢిల్లీ లో సంగీత నాటక అకాడమీ పురస్కారాన్ని అందుకున్నారు. మెక్సికో ప్రభుత్వం నుండి బంగారు పతకాన్ని పొందారు.



సాంప్రదాయిక నృత్య రంగంలో “మృణాళినీ సారాభాయ్ అవార్డ్ ఫర్ క్లాసికల్ ఎక్స్?లెన్స్” అవార్డును ప్రకటించింది. 2013లో కేరళ ప్రభుత్వ వార్షిక పురస్కారమైన నిషాగంధి పురస్కారానికి ఆమె మొదటి గ్రహీత.

మృణాళిని కుటుంబీకులు పేరు మోసిన వారు కావడం విశేషం.
ఆమె తండ్రి డా.స్వామినాథన్ మద్రాసు హైకోర్టులో పేరు పొందిన బారిష్టరు. మద్రాసు లా కాలేజీలో ప్రిన్సిపాల్?గా పని చేశారు. అమె తల్లి అమ్ము స్వామినాథన్ ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధురాలు. మాజీ ఎం.పీ. మృణాళిని సోదరి డా. లక్ష్మి సెహగల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్థాపించిన ఆజాద్ హింద్ ఫౌజ్ లోని “రాణి ఆఫ్ ఝాన్సి రెజిమెంట్” విభాగానికి కమాండర్ గా ఉండేది. ఆమె సోదరుడు “గోవింద స్వామినాథన్” మద్రాసు హైకోర్టులో పేరుమోసిన న్యాయవాది. ఆయన మద్రాసు రాష్ట్ర (తమిళనాడు) కు అటార్నీ జనరల్ బాధ్యతలు కూడా నిర్వహించారు.

మృణాళిని భర్త భారతీయ భౌతిక శాస్త్రవేత్త విక్రం సారాభాయ్? కాగా, భారతీయ అంతరిక్ష కార్యక్రమ పిత విక్రం సారాభాయ్ తన భార్యకు తన కెరీర్ ను పెంపొందించు కునేందుకు సంపూర్ణ స్వాతంత్ర్యం ఇచ్చారు. వారికి ఒక కుమారుడు కార్తికేయ సారాభాయ్, ఒక కుమార్తె మల్లికా సారాభాయ్ ఉన్నారు. కుమార్తె మల్లిక కూడా నృత్య కళాకారిణియే. మృణాళిని అహ్మదాబాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 2016, జనవరి 21న మరణించారు.

రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్, ఇండిపెండెంట్, జర్నలిస్ట్, కాలమిస్ట్... 9440595494

## భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులకు
# శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**కాప్రా, జనవరి 22 (నినాదం) :** నాచారం సర్కిల్ నాచారం డివిజన్ లో 11.55 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం అన్నపూర్ణ కాలనీలోని బుడగ జంగాల స్మశాన వాటికలో 50 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించటం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్, బీఆర?స్ పార్టీ సీనియర్ నాయకులు మేడల మల్లికార్జున్ గౌడ్, గుండు రమేష్ గౌడ్, సంతోష్ గౌడ్, దేవులపల్లి యాదగిరి, విటల్ యాదవ్, ఒబేదు తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు అల్వాల్ ప్రెస్ క్లబ్ భవనానికి మోక్షం



**అల్వాల్, జనవరి 22 (నినాదం) :** అల్వాల్ ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టిన సందర్భం గా గురువారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుని అల్వాల్ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ భవ ఓనానికి అవసరమైన సహకారం అందించినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ ప్రెస్ క్లబ్‌కు చెందిన పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే జీవిత లక్ష్యం

### ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు





**కుత్బుల్లాపూర్, జనవరి 22 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు మేడ్చల్ జిల్లా బీఆర?స్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. అందుకు ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. పలు కార్యక్రమాలలో పాల్గొనాలని ఎమ్మెల్సీ శంబిపూర్ రాజుకు ప్రత్యేక ఆహ్వానాలను అందజేసి ఆహ్వానించారు.

## శివ మార్కండేయ స్వామి ఆలయంలో
## కార్పొరేటర్ రావుల శేషగిరి ప్రత్యేక పూజలు



**కుత్బుల్లాపూర్, జనవరి 22 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ శ్రీరామ్ నగర్ లో గల శివ మార్కండేయ ఆలయంలో తెలంగాణ సాయి ఆధ్వర్యంలో మార్కండేయ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి గాజులరామారం డివిజన్ పద్మశాలి సంఘం అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత ముఖ్య అతిథులుగా హాజరై శివ మార్కండేయ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం తెలంగాణ సాయి ముఖ్య అతిథులకు ఆలయ మర్యాదలతో సత్కరించి స్వామివారి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుడే రాజశేఖర్, గాజులరామారం డివిజన్ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి సారంగి అశోక్, రుద్ర దూలప్ప, బొడ్డు శ్రీనివాస్, కమిటీ సభ్యులు, కుల బాంధవులు, బస్తీ నాయకులు పాల్గొన్నారు.

## 23 నుండి శ్రీ చిత్తారమ్మ దేవి జాతర వేడుకలు ప్రారంభం

**జాతర వేడుకలకు ఏర్పాట్లు పూర్తిచేసిన ఆలయ కమిటీ.**

**భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు.**



**కుత్బుల్లాపూర్, జనవరి 22 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం గ్రామములో దశాబ్దాల కాలంగా నెలకొని ఉండి నమ్మిన భక్తుల పాలుట కొంగుబంగారమై వెలసిన వేడుకలు జనవరి 23 శుక్రవారం ఉదయం 8 గంటలకు గణపతి పూజ పుణ్యావచనం పంచగవ్యప్రాసన కార్యక్రమాలతో ప్రారంభమవుతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా రెండవ రోజు శనివారం గవంత పూజలు మూలమంత్ర జపం ఆవాహ్య దేవత హోమాలు చండీ హోమం పూర్ణాహుతి బలి ప్రధానం రుతిక్ సన్మానం పూలఘటము ఊరేగింపు వంటి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. శ్రీ చిత్తారమ్మ దేవి జాతర ప్రధాన ఘట్టం ఆదివారం ఉదయం 3 గంటలకు అభిషేకం నాలుగు గంటలకు విజయ దర్శనం వేడుకలతో ప్రారంభమై అమ్మవారి తలంబ్రాలు (ఓడి బియ్యం) అమ్మవారి పూజలు ప్రారంభమవుతా యన్నారు. ఉదయం 11 గంటలకు అమ్మవారికి మొక్కులు తీర్చుకోడానికి భక్తులు బోనాలు తీస్థారని, మధ్యాహ్నం 3 గంటలకు గాజుల రామారం నుండి శ్రీ చిత్తారమ్మ దేవి ఆలయం వరకు శ్రీ చిత్తారమ్మ దేవి ఊరేగింపు, రోడ్డు పొడవునా పోతరాజుల నృత్యం వంటి కార్యక్రమాలు ఉంటాయని ఆలయ కమిటీ సభ్యులు వివరించారు.

## కార్పొరేటర్‌తో కలిసి చర్లపల్లి
## డివిజన్‌లో పర్యటించిన జోనల్ కమిషనర్



**కాప్రా, జనవరి 22 (నినాదం) :** కాప్రా సర్కిల్ చర్లపల్లి డివిజన్‌లోని పలు ప్రజా సమస్యలపై ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుని కలిసి వివరించిన జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. ఈ సందర్భంగా మంత్రి తక్షణమే స్పందించి ఎండార్స్ చేయడంతో చర్లపల్లి డివిజన్ లో జోనల్ కమిషనర్ రాధిక గుప్తా పర్యటించి సమస్యలను పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సమస్యలకు ప్రాధాన్యత ఇస్తూ, అభివృద్ధి పనులకు తక్షణ అనుమతులు లభిస్తున్నాయని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకరిస్తున్న ముఖ్యమంత్రికి డివిజన్ ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈ రూప, ఏఈ అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## కోదండరామ స్వామి ఆశీస్సులతో.. ప్రజలంతా ఆనందంగా ఉండాలి

### మాజీ మేయర్ మేకల కావ్య



**జవహర్ నగర్, జనవరి 22 (నినాదం):** కోదండ రామస్వామి ఆశీస్సులతో ప్రజలంతా చల్లంగా ఉండాలని..... దైవ మార్గమే శాంతికి చిహ్నమని మాజీ మేయర్ మేకల కావ్య అన్నారు. అయోధ్యలో కొలువైన శ్రీ రామ్ లల్లా విగ్రహ ప్రాణ ప్రతిష్ట రెండో వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని గ్రేటర్ హైదరాబాద్ పరిధి జవహర్ నగర్ వికలాంగుల కాలనీలోని శ్రీ కోదండ రామస్వామి ఆంజనేయస్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మేయర్ కావ్య హాజరై మాట్లాడుతూ శ్రీరాముడు చూపించిన ధర్మ మార్గాన్ని అనుసరిస్తూ ప్రజలు ముందుకు సాగాలని అన్నారు. సకల గుణాభిరాముడు, తేజ మూర్తి, ఆనంద చిత్తుడు, ఆ సీతారాముడేనని, రాముని పాలన ధర్మ పాలన అని, ధర్మ పాలన ప్రజాపాలన, రాముని శోభితమైన పాలన అన్నారు. పూర్వం రామరాజ్యంలో ప్రజలు సుఖశాంతులతో జీవించేవారని, ధర్మం నాలుగు పాదాలపై నడిచేదని అటువంటి స్వర్ణ యుగ పాలన నేటి పాలకులు అనుసరించాలని తెలిపారు. అయోధ్యలో కొలువైన బాల రాముని విగ్రహం శోభితమై వెలుగొందడం ఆనందదాయకమన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బూడిద వెంకటేష్, రమేష్ చారి, ప్రసాద్ గౌడ్, బాలస్వామి, నరసింహ, కిరణ్, ఆలయ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు కల్యాణ లక్ష్మి చెక్కుల
## పంపిచేయనున్న ఎమ్మెల్యే యాదయ్య



**వికారాబాద్, జనవరి 22 (నినాదం):** నేడు జిల్లా పరిధిలోని నవాబుపేట మండల కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను స్థానిక చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య చేతుల మీదుగా అందజేయనున్నట్లు తహసీల్దార్ బుచ్చయ్య తెలిపారు. లబ్దిదారులు కార్యాలయానికి చేరుకుని చెక్కులు అందుకోవాలని ఆయన అన్నారు. అదే విధంగా ఈ కార్యక్రమానికి సంబంధిత గ్రామా పంచాయతీ సర్పంచ్ లు, తదితర ప్రజా ప్రాజాప్రనిధులు కూడా హాజరు కావాలని ఆయన కోరారు.

## అభివృద్ధి పనులకు
## శంకుస్థాపన చేసిన కార్పొరేటర్



**అల్వాల్, జనవరి 22 (నినాదం) :** అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ వారాహి మాత దేవాలయం దగ్గర ,శక్తి గణేష్ నగర్ రోడ్ నెంబర్ 7 లో సీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మచ్చ బొల్లారం డివిజన్లో ఆదర్శవంతమైన డివిజన్ గా మారుస్తానని, శక్తి గణేష్ నగర్ లో 43.5 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించామని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఇక్కడ రోడ్లు సరిగా లేక ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. పెండింగ్ లో ఉన్న అంతర్గత రోడ్లను త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. సీసీ రోడ్డు పనులను ప్రారంభించినందుకు స్థానిక ప్రజలు మైనంపల్లి హనుమంతరావుకు స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు శైలేందర్ రావు, సుభాష్ రెడ్డి, శ్రీధర్ రావు, శ్రీనివాస్ రావు, రాకేష్ కుమార్ ,రాజేశ్వరరావు, వంశీకృష్ణ, పూర్ణచంద్రరావు, విజయ రెడ్డి మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్,దిడ్ల స్వామి,వెంకటేష్,కొండల్ రెడ్డి,వెంకటేష్ గౌడ్,కొండల్ రెడ్డి, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఉచిత పశు వైద్య శిబిరం





**కొల్చారం జనవరి22(నినాదం) :** మెదక్ జిల్లా కొల్చారం మండలం అంసాన్ పల్లి గ్రామంలో గురు వారం నాడు జిల్లా పశుగణాబి.వృద్ధి సంఘం ఆధ్వర్యంలో జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ సహకారంతో ఉచితం పశువైద్య శిబిరం గ్రామ సర్పంచ్ కన్నెబోయిన గీత రమేష్ జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ వెంకటయ్య ఉచిత గర్భ కోశ నివారణ శిబిరం ప్రారంభించారు డాక్టర్ వెంకటయ్య మాట్లా డుతూ.. పాడి పశువులలో గర్భ కోశ వ్యాధి నివారణ చికిత్సలు చేయించుకొని సకాలంలో చూడికట్టేలా చూసుకోవాలన్నారు పాడి పశువు ఈనిన తర్వాత 90 రోజుల ఎద లక్షణాలను గుర్తించి గోపాలమిత్ర ద్వారా కృత్రిమ గర్భధారణ చేయించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సెక్స్ సాటర్డే సెమెన్ ద్వారా కృత్రిమ గర్భధారణ చేయించుకోవడం 90 శాతం ఆడ దూడలు జన్మిస్తాయని మేలు జాతి లేగ దూడలు జన్మించ డం వలన పాడి రైతులు లాభం పడతారని పుట్టిన లేగ దూడలకు 15 రోజు ల తర్వాత నుండి ఆరు నెలల వరకు నట్టల నివారణ మందులు తాగించుకోవా లన్నారు. కార్యక్రమంలో రంగంపేట్ పశువైద్య అధికారి డాక్టర్ ప్రియాంక ఎల్ .ఎస్. ఏ చెన్నయ్య ,వి ఎ కీర్తి, మెదక్ జిల్లా గోపాల మిత్ర సూపర్ వైజర్ యం.శ్రీనివాస్ రెడ్డి గోపాల మిత్రులు మానయ్య , శ్రీకాంత్ , ప్రవీణ్ , సిబ్బంది మైపాల్ , వెంకటేశం, చంద్ర శేఖ ర్ ఉపసర్పంచ్ మన్య నాగరాజ్ వార్డ్ మెంబర్లు సురేష్, శ్రీనివాస్ గౌడ్, షేకులు బోయిని మధు గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

### నెమలి అనిల్ కుమార్



**కాప్రా, జనవరి 22 ( నినాదం ) :** నాచారం సర్కిల్ మల్లాపూర్ డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ కాలనీలో తాగునీరు, డ్రైనేజ్ సమస్యలపై జలమండలి మేనేజర్ సిరాజ్ గారితో కలిసి బస్తీబాట కార్యక్రమం నిర్వహించి, కాలనీలో నెలకొన్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించామని ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ తెలిపారు. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ కాలనీలో తాగునీరు, డ్రైనేజ్ సమస్యలపై జలమండలి మేనేజర్ సిరాజ్ తో కలిసి బస్తీబాట కార్యక్రమం నిర్వహించి, కాలనీలో నెలకొన్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించామని నెమలి అనిల్ కుమార్ తెలిపారు. బస్తీలో నివసిస్తున్న ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడం, వాటికి శాశ్వత పరిష్కారాలు తీసుకురావడమే లక్ష్యంగా బస్తీబాట కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలు వినడం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం పరిష్కారం వచ్చే వరకు నిరంతరం పర్యవేక్షణ చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని స్పష్టం చేశారు. అన్నపూర్ణ కాలనీలో తాగునీటి సరఫరా లోపాలు, డ్రైనేజ్ సమస్యలపై కాలనీ ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చారని, వాటి పరిష్కారానికి అధికారులతో సమన్వయం చేస్తూ త్వరితగతిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని నెమలి అనిల్ కుమార్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ తండ్రా శ్రీకాంత్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు శేఖర్ బాబు, భాను చంద్ర రెడ్డి, పాషా, ముబీన్, ప్రసాద్, హరీష్తో తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలు జాగ్రత్తగా నిర్వహించండి.

### జిల్లా కలెక్టర్ మన చౌదరి ఆదేశం





**మేడ్చల్ మల్కాజిగిరి, జనవరి 22 (నినాదం) :** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా 2002 నుండి ఉన్న ఓటరు జాబితాను 2025 ఓటరు జాబితాకు అనుగుణంగా సవరించే మ్యాపింగ్ ప్రక్రియలో నిర్లక్ష్యం వహించే సూపర్ వైజర్లను, బిఎల్ఓలను సస్పెండ్ చేయడం జరుగుతుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశించారు.గురువారం మల్కాజిగిరి డిప్యూటి కమీషనర్ కార్యాలయంలో ఓటరు జాబిత అనుసంధాన ప్రక్రియ పురోగతి పై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా మ్యాపింగ్ ప్రక్రియలో రాష్ట్రంలోనే మన జిల్లా చివరిస్థానంలో ఉందని, ఈ నెలాఖరు వరకు ప్రక్రియలో ప్రత్యేక శ్రద్ధ వహించి పురోగతి సాధించాలని సూపర్ వైజర్లను ఆదేశించారు. తమ తమ బిఎల?లతో సమావేశమై వారికి ప్రక్రియ పై పూర్తి అవగాహన కల్పించాల్సిన బాధ్యత సూపర్ వైజర్లదే అన్నారు. మ్యాపింగ్ ప్రక్రియ పై సింగిల్ నంబరు శాతం ఉండడానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. బిఎలలు వైద్య, వ్యక్తిగత కారణాల వల్ల హాజరు కాని వారి స్థానంలో చురుకుగా పనిచేసే వారిని నియమించి ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పూర్తి బాధ్యత తీసుకొని సూపర్ వైజర్లకు, బిఎలలకు రోజువారి లక్ష్యాలను ఇచ్చి ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. బిఎలలతో ఇంటింటికి వెళ్లి ప్రత్యక్షంగా పరిశీలన చేయాలని ఆదేశించారు. మ్యాపింగ్ ప్రక్రి యలో నిర్లక్ష్యం వహించిన వారిని సస్పెండ్ చేయడం జరుగు తుందని కలెక్టర్ హెచ్చరించారు.ఈ సమావేశంలో మల్కాజిగిరి డిప్యూటి కమీషనర్ ఝకీరా సుల్తానా, మల్కాజిగిరి ఆర్డిఓ శ్యాం ప్రకాష్, మల్కాజిగిరి తహసీల్దారు సీతారామ్, ఏఈఐఓలు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కమిషనర్‌కు వినతి



**కాప్రా, జనవరి 22 (నినాదం):** మల్లాపూర్ పారిశ్రామిక ప్రాంతంలో మాణిక్చంద్ చౌరస్తా నుంచి నాచారం చౌరస్తా వరకు సరైన వీధి దీపాలు లేకపోవడం వల్ల కార్మికులు, ఉద్యోగులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు నెమలి అనిల్ పేర్కొన్నారు. సమస్యపై తక్షణ చర్యలు తీసుకోవాలనే ఉద్దేశంతో నెమలి అనిల్ ఆధ్వర్యంలో ఐలా కమిషనర్ ప్రభాకర్ ని కలిసి కొత్త వీధి దీపాల ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. మాణిక్చంద్ రోడ్, శాహీ ఎక్స్?పోర్ట్స్, రహేజా విస్టాస్, నాచారం ఎక్స్ రోడ్స్ వరకు సరైన లైటింగ్ లేకపోవడం వల్ల రాత్రి వేళ ప్రమాదాలు, భద్రతా సమస్యలు పెరుగుతున్నాయని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కార్మికుల భద్రత, ప్రజల రక్షణతో పాటు పారిశ్రామిక ప్రాంత అభివృద్ధి దృష్ట్యా తక్షణమే వీధి దీపాల ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రటరీ వుండం శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నీటి బొట్టును ఒడిసి
## పట్టుకోవడం అంటే ఇదేనా?

**పైపుల లీకేజీలతో రోడ్లపై పారుతున్న గోదావరి జలాలు**

**కేజీలు అరికట్టడంలో అధికారుల నిర్లక్ష్యం**



**కుత్బుల్లాపూర్, జనవరి 22 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ జలమండలి పరిధిలో గోదావరి జిల్లాలు సరఫరా చేసే పైపులు లీకేజీ తో పలు ప్రాంతాలలో ఇండ్లకు సరఫరా చేసే విలువైన నీరు కొన్ని నెలలుగా రోడ్లపై పారుతున్న అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టుకోవాలని ప్రభుత్వము ఆదేశాలు జారీ చేస్తున్న ఎంతో విలువైన నీరు రోడ్లపై పారుతున్నప్పటికీ పట్టించుకోకపోవడం జలమండలి అధికారులు సిబ్బంది నిర్లక్ష్యానికి నిదర్శనమని ప్రజలు అధికారుల తీరును తప్పుపడుతున్నారు. గాజులరామారం వెళ్లే రహదారిలో చిల్డ్రన్స్ హాస్పిటల్ పక్కకెళ్ళిలో కొన్ని మాసాలుగా పైపులు పగిలి విలువైన తాగునీరు ఆ రోడ్ల వెంట పారుతున్నా చర్యలు చేపట్టకపోవడం నీటి వృధాను అరికట్టకపోవడం జలమండలి అధికారులు ఉన్నట్టా లేనట్టా అని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రతి దినం ఆ కాలనీలో గోదావరి జలాలు వృధాగా పోతుండడంతో రోడ్డంతా పాకురుగా మారి జారిపడతామని పిల్లలు వృద్దులు నడవాలంటే జింకుతున్నారు. లీకేజీలు జరిగిన చోట చేపట్టిన మరమ్మత్తులు కనీసము 15 రోజుల నుండి నెలలోపే తిరిగి అదే చోట పైపులు పగిలి లీకేజీలు కావడం ఈ ప్రాంతంలో ప్రత్యేకతగా చోటు చేసుకున్నది. లీకేజీల నివారణకు చేపట్టే పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడమే కారణమా అని ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు లీకేజీలపై ప్రత్యేక దృష్టి సారించి లీకేజీల నివారణకు చేపట్టే పనుల్లో నాణ్యతను పాటించేలా చూడాలని ఎక్కడ పైపులు లీకేజీ అయినా వెంటనే గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని సూచిస్తున్నారు.

## శేరిలింగంపల్లిలో రూ.4.35
# కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లి విలేజ్, రాజీవ్ గృహకల్ప, నెహ్రూ నగర్, గుల్?మోహర్ సిగ్నల్ చౌరస్తా, మసీదు బండ, రోలింగ్ మెడోస్, స్ప్రింగ్ వ్యాలీ కాలనీలలో రూ.4 కోట్ల 35 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణం, కమ్యూనిటీ హాల్, పార్క్ అభివృద్ధి పనులకు పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ, కార్పొరే టర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, శేరిలింగంపల్లి నియోజకవర్గం సమగ్ర అభివృద్దే తమ ధ్యేయమని తెలిపారు. మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తూ సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాల్, పార్కులు, వాకింగ్ ట్రాక్‌లను నాణ్యత ప్రమాణాలతో చేపడతామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. అభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన, మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ అనేది మన ప్రాణాలకు రక్షణ కవచం

***- ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్***

***- అరైవ్-అలైవ్ రోడ్డు భద్రతపై షాపింగ్ మాల్ లో ట్రాఫిక్ పోలీస్ అవగాహన***




**పెద్దపల్లి ప్రతినిధి జనవరి 22 (నినాదం)**

రోడ్డు ప్రమాదాల నివారణ,ప్రజలు, వాహనదారులు సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన అరైవ్-అలైవ్" కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై పెద్దపల్లి ట్రాఫిక్ సీఐ ఆధ్వర్యంలో వేంకటేశ్వర షాపింగ్ మాల్ లో యాజమాన్యం,సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ,ప్రతి రోజు బయటకు అవసరాల నిమిత్తం, ఉద్యోగ రీత్యా వచ్చినప్పుడు రోడ్డు దాటే సమయంలో ప్రతి ఒక్కరూ ఎడమ-కుడి వైపు జాగ్రత్తగా చూసుకొని మాత్రమే రోడ్ క్రాస్ చేయాలని సూచించారు.చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాపాయానికి దారితీయవచ్చని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అన్నారు.హెల్మెట్ అనేది కేవలం జరిమానా తప్పించుకునేందుకు కాదు,మన ప్రాణాలను కాపాడే రక్షణ కవచం అని వివరించారు.ప్రతి ఒక్కరి వెనుక కుటుంబం ఉంటుందని,మన సురక్షిత ప్రయాణమే వారి భవిష్యత్తుకు భరోసా అని తెలిపారు. అలాగే వాహనాలకు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ ఉండటం ఎంతో అవసరం, ప్రమాద సమయంలో అది ఆర్థిక భద్రతను కల్పిస్తుందని పేర్కొన్నారు. అందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, బాధ్యతాయుతంగా వ్యవహరించి అరైవ్-అలైవ్ లక్ష్యాన్ని సాధిద్దాం అని అధికారులు ప్రజలకు పిలుపునిచ్చారు.

## యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యం

***- మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు***

***- ముస్త్యాలలో స్మారక క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం***



**యైటింక్లయిన్ కాలనీ, జనవరి 22(నినాదం):**

గ్రామీణ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించి, క్రీడా నైపుణ్యాలను వెలికితీసేందుకు స్మారక క్రికెట్ పోటీలు ఎంతగానో దోహదపడతాయాన్ని రామగిరి మండలం ముస్త్యాల గ్రామ మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు అన్నారు. గురువారం గ్రామంలో స్వర్గీయ రామగిరి నంబమ్మ, కన్నం బొందయ్య స్మారకార్థం ముస్త్యాల, సుందిళ్ల గ్రామాల యువత సహకారంతో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ ను ముఖ్య అతిథిగా హాజరై టాస్ వేసి ప్రారంభించారు. ముందుగా టీమ్స్ ను పరిచయం చేసుకొని టోర్నమెంట్ లో పాల్గొన్న ప్రతీ టీంలోని క్రీడాకారులందరికి టీషర్ట్స్ అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామీణస్థాయి యువతలో దాగి ఉన్న క్రీడానైపుణన్ని వెలికితీయడమే స్మారక టోర్నమెంట్ ముఖ్య ఉదేశ్యం అన్నారు. క్రీడలు శారీరక దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయన్నారు. క్రీడాలతో స్నేహాభావం పెంపొందుతుందన్నారు. పోటీల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని, ఓటమిపాలైన క్రీడాకారులు నిత్యం సాధన చేస్తే గెలుపు తప్పక వరిస్తుందన్నారు. టోర్నమెంట్ లో ప్రథమ బహుమతి రూ. 10,000/- తోపాటు విజేత ట్రోఫీ, ద్వితీయ బహుమతి రూ. 5,000/- తోపాటు రన్నరప్ ట్రోఫీ లను అందజేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువజన సంఘాల సభ్యులు మరియు గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

### భక్తులకు ఎలాంటి అవాంఛనీయ

## సంఘటనలు కలగకుండా భారీ బందోబస్తు

***పెద్దపల్లి డీసీపీ రాం రెడ్డి - సమ్మక్క సారలమ్మ పోస్టర్ ఆవిష్కరణ***



**సుల్తానాబాద్, జనవరి 22 (నినాదం):**

సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎ లాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటుకు చర్యలు చేపట్టామని పెద్దపల్లి డిసిపి రాంరెడ్డి పేర్కొన్నారు. గురువారం సుల్తానాబాద్ మండలం నీరుకుల్ల గ్రామంలో జరు గుతున్న మినీ మేడారం సమ్మక్క సారలమ్మ జాత ర పోస్టర్ ను పెద్దపల్లి డీసీపీ రాం రెడ్డి, ఏసీపీ గజ్జి కృష్ణ, సీఐ సుబ్బారెడ్డి, జాతర కమిటీ చైర్మన్ పో న్నం చంద్రయ్య గౌడ్, గ్రామ సర్పంచ్ కాంపల్లి స తీష్ లతో కలిసి గురువారం ఆవిష్కరించారు. అ నంతరం ఆయన మాట్లాడు తూ, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అవాంఛనియా సంఘటనలు కలుగకుండా బందోబస్త్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జాతరలో ఎలాంటి అల్లర్లు జరగకుం డా ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సె చంద్రకు మార్ తోపాటు కార్యనిర్వాహక అధికారి ఎం శంక ర్ తోపాటు జాతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అమరవీరుల స్థూపం తొలగింపు సరికాదు

### ప్రజా సంఘాల నాయకుల ఆగ్రహం

**మహాముత్తారం, జనవరి 21(నినాదం):**

తెలంగాణ అమరవీరుల జ్ఞాపకార్థంగా నిర్మించిన అమరవీరుల స్తూపాన్ని కాంట్రాక్టర్లు, ఆర్ అండ్ బి అధికారులు ధ్వంసం చేసి తొలగించడం సిగ్గుచేటని తెలంగాణ అసంఘటిత కార్మిక సంఘాల సమైక్య రాష్ట్ర కార్యదర్శి ఐత బాపు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యమ కాలంలో మహాముత్తారం మండలం యామన్ పల్లి చౌరస్తాలో 2013 లో నిర్మించిన తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని తొలగించడం హేయమైన చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు. తొలగించిన అమరవీరుల స్థూపాన్ని వెంటనే నిర్మించాలని పూర్తి బాధ్యత కాంట్రాక్టర్ అధికారుల వహించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్మితమైన తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని కూల్చివేసిన అధికారులను సస్పెండ్ చేయాలని అలాగే కాంట్రాక్టర్ పై కేసు నమోదు చేసి కాంట్రాక్టు లైసెన్సులు రద్దు చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా పూల్ సింగ్ నాయక్ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు పీక కిరణ్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి లింగమల్ల సదవల్లి రావు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు రామగిరి రాజు, ప్రధాన కార్యదర్శి పుల్యాల సురేష్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల కార్యదర్శి కాసర్ల రాజ్ కుమార్, భానోత్ రాజు నాయక్, ఏఐఏవైఎస్ కార్యవర్గ సభ్యులు పులియాల దుర్గేష్ జనగం రాజయ్య పాల్గొన్నారు.



# ప్యాక్స్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించాలి

### పి.హెచ్.సీ పనులు వెంటనే పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**మంథని జనవరి 22( నినాదం):**

ఫ్యాక్స్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.సహకార సంస్థల ఆధ్వర్యంలో చేపడుతున్న పీఎం-కుసుమ్ సోలార్ ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచాలని, ఫిబ్రవరి నెలాఖరు లోగా గ్రిడ్ కు అనుసంధానం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గురువారం మంథని మండలంలో విస్తృతంగా పర్యటించారు.మండలంలోని కన్నాల గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, నాగారం గ్రామంలో ఎంపిపిఎస్, పీ.హెచ్.సి సబ్ సెంటర్ , గుంజపడుగు గ్రామంలో నిర్మాణంలో ఉన్న పీ.హెచ్.సి భవనం, జడ్పీహెచ్ఎస్, 1 మెగా వాట్ సోలార్ ప్లాంట్ నిర్మాణం, మంథని లోని ఆర్డిఓ కార్యాలయ నిర్మాణ పనులు, జడ్పీహెచ్ఎస్ బాలికలు, బిట్టుపల్లి లోని ఆర్ అండ్ ఆర్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కన్నాల పాఠశాలలో ప్రహరి గోడ, గేట్ ఏర్పాటు, మైనర్ మరమ్మత్తు పనులు త్వరగా పూర్తి చేయాలని ఆయన సూచించారు. నాగారం గ్రామం లోని పాఠశాలలో మంజూరు చేసిన పనులు, సబ్ సెంటర్ నిర్మాణ పనులు నెల రోజుల్లో లోగా పూర్తి చేయాలని అన్నారు. గుంజపడుగు జడ్పీహెచ్ఎస్ లో మంజూరు చేసిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని రావాలని తెలిపారు.గుంజపడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రహరీ గోడ నిర్మాణ పనులు, అవసరమైన పరికరాల బిగింపు పూర్తి చేసి మార్చి నాటికీ హ్యాండ్ ఓవర్ చేయాలని అన్నారు.సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుతో పాటు, సమాంతరంగా విద్యుత్ రవాణా కోసం ట్రాన్స్ మిషన్ లైన్ నిర్మాణ పనులు కూడా రెండు రోజుల్లో మొదలు పెట్టాలని, దీనికి డిస్కం



అధికారులు సహకరించాలని పేర్కొన్నారు. రెడ్కో, విద్యుత్ శాఖలను మంచి సమన్వయం చేస్తున్నారని డిసీఓ ను అభినందించారు.తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారిగా సహకార రంగంలో నిర్మిస్తున్న తొలి ప్రాజెక్టులు పెద్దపల్లి జిల్లాలో చేపట్టడం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నామని, అందుకు సంబంధిత అధికారులు సంకల్ప సిద్ధితో కృషి చేయాలని సూచించారు.రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా గోదాముల ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు. బిట్టు పల్లి ఆర్&ఆర్ కాలనీ లో పెండింగ్ పనులు యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయాలని అన్నారు. ఆర్&ఆర్ కాలనీ లో అంతర్గత రోడ్లు, స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.ఆయన వెంట డీసీఓ శ్రీమాల, రెడ్కో జిల్లా మేనేజర్ దురిశెట్టి మనోహర్, కేడీసీసీ బ్యాంకు సీఈఓ సత్యనారాయణ రావు, ఎంపిడిఓ శ్రీజ, తహశీల్దార్ అరీఫోద్దిన్, ఏడీఈ వెంకటనారాయణ, రెడ్కో డిఓ మునీందర్, ఏడీఓ లక్ష్మీకాంత్, గ్రీన్ సెక్యూర్ రమాకాంత్ , ఏఈ పి.ఆర్. అనుదీప్, విక్రమ్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

### అర్జీ-2 ఏరియా జీఎం బండి వెంకటయ్య - వివిధ విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం

**యైటింక్లయిన్ కాలనీ, జనవరి 22(నినాదం):**

ఈ నెల 26న స్థానిక అబ్దుల్ కలాం స్టేడియంలో నిర్వహించు గణతంత్ర దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని రామగుండం రీజియన్-2 ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య ఆదేశించారు. గురువారం జీఎం కార్యాలయంలోని తన ఛాంబర్లో వివిధ డిపార్ట్మెంట్స్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు విభాగాల వారిగా కమిటీలను ఏర్పాటు చేసి బాధ్యతలు అప్పగించారు. మొదట జాతీయ జండా ఆవిష్కరణ, సెక్యూరిటీ సిబ్బంది, వివిధ పాఠశాల విద్యార్థులచే గౌరవ వందనం స్వీకారణ, ఏరియా నుండి ఎంపికైన ఉత్తమ ఉద్యోగులకు సన్మాన కార్యక్రమం అనంతరం పాఠశాల విధార్థిని విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వేడుకలను తిలకించేందుకు వచ్చే వారికి కావలసిన సౌకర్యాలు, వసతులు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే డివిజన్ లోని కార్మికులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతమయ్యే విధంగా జాగ్ర త్తలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఎస్వోటూ జీఎం మాలోత్ రాముడు, ఏరియా అధికార ప్రతినిధి, ఏజీఎం(పర్సనల్) అరవింద్ రావు, ఏరియా



సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్, డీజీఎం (ఐఈడి)చంద్రశేఖర్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, డీజీఎం (ఫైనాన్స్ అండ్ అకౌంట్స్)వెంకటరాంచంద్ర, డీజీఎం (అఫ్టీ) హుస్సేన్, డీజీఎం(సివిల్) బాలరాజు, ఎస్ఈ (వర్క్ షాపు) చక్రవర్తి, , సీని యర్ ఎస్టేట్ ఆఫీసర్ సునీత, పర్యావరణ అధి కారి వేణుగోపాల్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహ్మద్ లతో పాటు వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

# వైన్స్ షాప్ నిర్వాకుల అత్యుత్సాహం

### నేరుగా గ్రామాలకే మద్యం - చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న ఎక్సైజ్ పోలీస్ శాఖ

***గుడుంబా స్థావరాలపై దాడులు చేసే ఎక్సైజ్ శాఖకు... గ్రామాలకే నేరుగా మద్యం తరలించే వైన్స్ షాప్ లపై చర్యలు తీసుకోరా?***

**డోర్నకల్/మరిపెడ జనవరి 22(నినాదం):**

నేరుగా గ్రామానికే మద్యాన్ని తరలిస్తున్న దృశ్యాలు మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో చోటు చేసుకుంటుంది.వైన్స్ షాప్ నిర్వాహకులు టాటా ఏసీ ఆటోల ద్వారా మద్యాన్ని నేరుగా బెల్ట్ షాపులకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు.ఈ తతంగం అంతా జరుగుతున్న ఎక్సైజ్ మరియు పోలీస్ శాఖ చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు.వైన్స్ షాప్ నిర్వాహకులు నియమాలను తుంగలో తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న కూడా ఎక్సైజ్ శాఖ వారు మాకు ఏమీ తెలియనట్టుగా చూస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో గుడుంబా స్థావరాలు పై మెరుపు దాడులు నిర్వహించి అడ్డగోలు కేసులు పెట్టి గుడుంబా తయారు దారులను ఇబ్బంది పెట్టే ఎక్సైజ్ పోలీస్ శాఖకు,వైన్స్ షాప్ నిర్వాహకులు మద్యాన్ని గ్రామాల్లో తరలిస్తున్నప్పుడు ఎందుకు చర్యలు తీసుకుంటాలేరో అర్థం కావడం లేదని



ప్రజలనుకుంటున్నారు? ఎక్సైజ్ శాఖ సిఐ కి ఫోన్ ద్వారా సమాచారం తెలిపిన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఆచార్యాన్ని గురిచేస్తుందని ప్రజలనుకుంటున్నారు.! ఇప్పటికైనా గ్రామాల్లో తిరిగి మద్యాన్ని విక్రయిస్తున్న వైన్ షాపులపై చర్యలు తీసుకుంటారా లేదో వేచి చూడాల్సిందే!

# పురపాలికల ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

### కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడి

**వనపర్తి ప్రతినిధి, జనవరి 22 (నినాదం) :**

త్వరలో జరుగబోయే మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం చేసుకున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు.గురువారం మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎన్నికల సన్నద్ధత పై సమీక్ష నిర్వహించారు. ఫోటో తో కూడిన ఎలక్టరల్ రోల్ పబ్లిష్ చేయడం, డిస్ట్రిబ్యూషన్ సెంటర్, కౌంటింగ్ సెంటర్, రిటర్నింగ్ అధికారుల ఎంపిక, పోలింగ్ సిబ్బంది, తదితర అంశాల పై కలెక్టర్లతో సమీక్ష నిర్వహించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బ్యాలెట్ పేపర్ ముద్రణ విషయంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకొని పకడ్బందీగా ముద్రణ జరిగే విధంగా చూడాలని సూచించారు. నామినేషన్ సమయంలో వెబ్ క్యాస్టింగ్ లేదా వీడియో కవరేజీ చేయించాల్సిందిగా సూచించారు. కౌంటింగ్ కొరకు పకడ్బందీగా ముందస్తు ప్రణాళికలు చేసుకోవాలన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో జరగబోయే ఐదు మున్సిపాలిటీల ఎన్నికలకు సంబంధించి ఇప్పటికే ఫోటో తో కూడిన ఎలక్ట్రల్ రోల్ విడుదల చేయడం జరిగిందని, ప్రజల నుండి వచ్చిన దాదాపు 200 అభ్యంతరాలను పరిశీలించి పరిష్కరించినట్లు తెలిపారు.జిల్లాలోని 5 మున్సిపాలిటీల్లో 80 వార్డులకు గాను 1,17,441 ఓటర్లకు సరిపడా 191 పోలింగ్ కేంద్రాలను గుర్తించి మున్సిపల్ అధికారులు




పరిశీలించి వాటిలో మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.రేపు రిటర్నింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, పోలింగ్ సిబ్బంది వివరాలు ఇప్పటికే టి పోల్ లో నమోదు చేసినట్లు తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ చేయించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇప్పటికే పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, కౌంటింగ్ సెంటర్లను గుర్తించి తగిన ఏర్పాట్లకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.వనపర్తి జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ఎప్పుడు వచ్చిన పకడ్బందీగా ప్రశాంతంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) యాదయ్య, డిపిఒ రఘునాథ్, మున్సిపల్ కమిషనర్లు తదితరులు విసిలో పాల్గొన్నారు.

# పదోన్నతులు పోలీసులకు గౌరవంతో పాటు బాధ్యతలు పెంచుతాయి

### నిజాయితీ క్రమశిక్షణతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి - ఎస్పీ డి.సునీతా రెడ్డి విజ్ఞప్తి

**వనపర్తి ప్రతినిధి, జనవరి 22(నినాదం)**

పదోన్నతులు పోలీసులకు గౌరవంతో పాటు బాధ్యతలను పెంచుతాయని, నిజాయితీ, క్రమశిక్షణతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా ఎస్పీ డి.సునీతా రెడ్డి విజ్ఞప్తి చేశారు. పోలీసు శాఖలో క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ పదోన్నతి పొందడం ప్రతి పోలీసు సిబ్బందికి గర్వకారణమని ఎస్పీ అన్నారు. కొత్తకోట పోలీస్టేషన్లో హెడ్ కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తూ ఏఎస్సైగా పదోన్నతి పొందిన కె.వెంకట్రాం రెడ్డి గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ వెంకట్రాం రెడ్డికి పదోన్నతి చిహ్నంగా ఒక స్టార్ను అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు శాఖలో పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయని, పదోన్నతి పొందిన ప్రతి పోలీసు అధికారి రెట్టింపు ఉత్సాహంతో, నిజాయితీతో ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. క్రమశిక్షణ, బాధ్యత, విధుల పట్ల అంకితభావంతో పని చేసే ప్రతి పోలీసు సిబ్బందికి శాఖ పరంగా తగిన గుర్తింపు, గౌరవం, ప్రోత్సాహం తప్పకుండా లభిస్తాయని ఆమె స్పష్టం చేశారు



## మద్యం మత్తులో డ్రైవింగ్

### ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న మందు బాబులు



**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి 22 (నినాదం):**

మద్యం మత్తులో వాహనం నడుపుతూ నలుగురు వ్యక్తులు పెద్దపల్లి ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడ్డారు.అ నలుగురు వ్యక్తులను కోర్ట్ ముందు హాజరుపరచగా,పెద్దపల్లి న్యాయమూర్తి మంజుల వారికి జరిమానా గా రూ.500/- విధించడంతో పాటు, 2 రోజులు ట్రాఫిక్ డ్యూటీ నిర్వహించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా పెద్దపల్లి పట్టణంలో మందు బాబులు ట్రాఫిక్ విధులు నిర్వర్తించారు.డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో విచారణ ఎదుర్కొన్న మందుబాబుల తీర్పుకు అనుగుణంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ సమక్షంలో కమాన్,బస్టాండ్ కూడలిలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ విధులు నిర్వర్తించారు.

## ప్రజా బాటలో విద్యుత్ సమస్యల పరిష్కారం



**పెద్దపల్లి రూరల్ జనవరి 22 (నినాదం) :**

గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ ఏ.ఈ, సంపత్ కుమార్ రెడ్డి అన్నారు.గురువారం ర్యాకల్ దేవ్ పల్లి గ్రామంలో ప్రజా బాట కార్యక్రమాన్ని విద్యుత్ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వినియోగదారులు రైతులు గ్రామీణ ప్రాంతంలో ఉన్న విద్యుత్ సమస్యల గురించి 1912 ద్వారా ఫోన్ కాల్ చేస్తే తక్షణమే పరిష్కారం జరుగుతుందన్నారు.ఈ అవకాశాన్ని అందరూ సద్వి నియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మద్దెల రమాదేవి సంపత్,ఉప సర్పంచ్ బోడిగి శివకృష్ణ గౌడ్,ఎల్ వార్డ్ మెంబర్స్ ఎం భాస్కర్,ఏ.ఎల్.ఎం. లక్ష్మణ్ జి.పి. కార్యదర్శి డాక్టర్ హరిబాబు విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు

***- గర్రెపల్లి సర్పంచ్ వీరగోని రమేష్ గౌడ్***

***- సీఎం కప్.. యూత్ క్రీడలను ప్రారంభించిన సర్పంచ్***



**సుల్తానాబాద్, జనవరి 22 (నినాదం):**

క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని గర్రెపల్లి సర్పంచ్ వీరగోని రమేష్ గౌడ్ క్రీడాకారులకు సూ చించారు. గురువారం సుల్తానాబాద్ మండలం జడ్.పి.హెచ్.ఎస్ గర్రెపల్లి పాఠశాలలో సీఎం కప్ యూత్ క్రీడలను ఉప సర్పంచ్ నవీన్ తో కలిసి ప్రారంభించారు. ఇందులో భాగంగా వాలీబాల్ క్రీడలను స్వయంగా సర్వీస్ చేస్తూ ప్రారంభించా రు. అనంతరం ఆయన మాట్లాడుతూ, క్రీడలతో శారీరక, మానసిక వికాసానికి ఎంతగానో తోడ్పడతాయని, విద్యార్థులలో పోటీతత్వం, ఉమ్మడి సహకారం, నాయకత్వ లక్షణాలు పెంపొందు తా యని తెలియచేశారు. చదువుతోపాటు విద్యార్థు లు ఆటల పట్ల శ్రద్ధ వహించాలని ఆరోగ్యకరమైన భావి భారత పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. పాఠశాల హెచ్ఎం కవిత మాట్లాడుతూ, జిల్లా, రాష్ట్రవ్యాప్తంగా జరిగిన అనేక క్రీడా పోటీల్లో గర్రెపల్లి పాఠశాల విద్యార్థుల యొక్క ప్ర తిభను వారు సాధించినటువంటి విజయాలను కొనియాడారు. అనంతరం ఉపాధ్యాయులు వీర గోని అంజయ్య , మాట్లాడుతూ పాఠశాల అభివృ ద్ధి పట్ల గ్రామ సర్పంచితీసుకుంటున్నటువంటి శ్రద్ధకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు ఆసి యా బేగం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పదవి మీద ఆశతో కాదు..

***- అభివృద్ధి అనే ఆశయంతో వస్తున్నా***

***- నిండు మనసుతో ఆశీర్వ దించండి***

***- 3 వార్డు బిజెపి కౌన్సిలర్ బరిలో కందునూరి సమత కుమార్***

***- ప్రజాసేవకుడిగా పనిచేయడమే లక్ష్యం***



**సుల్తానాబాద్, జనవరి 22 (నినాదం):**

పదవి మీద ఆశతో కాదు.. అభివృద్ధి అనే ఆశ యంతో ప్రజలకు ముందుకువస్తున్నాని 3 వార్డు బిజెపి కౌన్సిలర్ బరిలో ఉంటున్నానని ప్రజలం దరూ ఆశీర్వదించాలని కందునూరి సమత కు మార్ కోరారు. ప్రజలందరూ ఒక్కసారి ఆశీర్వదిస్తే గడపగడపకు తిరిగి సమస్యల పరిష్కారానికి కృ షి చేస్తానని అన్నారు. దీర్ఘకాలంగా మూడో వార్డు అభివృద్ధికి నోచుకోక కొట్టుమిట్టాడుతున్న తరు ణంలో తాను మూడో వార్డు కౌన్సిలర్ గా పోటీ చేయాలనే దృఢ సంకల్పంతో బరిలో నిలుస్తున్నా నని అన్నారు. వార్డు అభివృద్ధి చెందాలంటే యు వతకు పట్టం కట్టాలని కౌన్సిలర్ గా గెలిపిస్తే వార్డు ప్రజల కష్టసుఖాలకు అందుబాటులో ఉంటానని, మూడో వార్డు ఆదర్శవార్డుగా తీర్చిదిద్దుతానని కందునూరి సమత కుమార్ హామీ ఇచ్చారు.

### జాతర ఏర్పాట్లను పరిశీలించిన

## ఉమ్మడి జిల్లా సహాయ కమిషనర్ సుప్రియ

**సుల్తానాబాద్, జనవరి 22 (నినాదం):**



శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ను పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లాలోని నీరుకుల్ల, హనుమంతుని పేట, మీర్జం పేట, కొలనూరు గ్రామాలను ఉమ్మడి కరీంనగర్ జిల్లా సహాయ కమిషనర్ ఎం సుప్రియ పరిశీలకులు పి సత్యనారాయణ, కే శ్రీనివాస్ లు జాతర ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ సందర్భం గా జాతర యందు పారిశుద్ధ పనులు నీటి వసతి భక్తులకు ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సంబంధిత ఈవోలకు కమిటీ సభ్యులకు సూచిం చారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికా రులు సదయ్య, ఎం శంకర్, పాల్గొన్నారు.



## ఫిట్నెస్ లేని బస్సులపై
# కలెక్టర్ ఉక్కుపాదం

**నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**రోడ్డుభద్రతా మాసోత్సవాలపై సమీక్ష**



**ఖమ్మం ప్రతినిధి, జనవరి 22 (నినాదం):** విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి స్పష్టం చేశారు. ఫిట్నెస్ సర్టిఫికెట్ లేని పాఠశాల బస్సులను రోడ్లపైకి అనుమతించబోమని కఠిన ఆదేశా లు జారీచేశారు. రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా కలెక్టరేట్‌లో రవాణా శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహిం చి పలు సూచనలు చేశారు. ఇటీ వల పెనుబల్లిలో చోటు చేసుకున్న పాఠశాల బస్సు ప్రమాదాన్ని దృష్టిలో పెట్టుకుని జిల్లాలోని అన్ని విద్యాసంస్థల బస్సులపై ప్ర త్యేక రీ–ఇన్‌స్పెక్షన్ చేపట్టినట్లు అధికా రులు కలెక్టర్‌కు వివరించా రు. జిల్లాలో మొత్తం 764 పాఠశాల బస్సులు ఉండగా, వాటిలో మెజా రిటీ బస్సుల తనిఖీలు ఇప్పటికే పూర్తయ్యాయని తెలిపారు.ఫిట్ నెస్ సర్టిఫికెట్ లేని, బ్రేకులు, టైర్లు, లైట్లు, ఎమర్జెన్సీ డోర్లు వంటి అంశా ల్లో సాంకేతిక లోపాలు ఉన్న బస్సు లను గుర్తించి ఆయా యాజమాన్యాలకు నోటీసులు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. లోపాలు సరిచేసే వరకు సంబంధిత బస్సు లను నిలిపివేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లల ప్రాణ భద్రత ముఖ్యమని, రవాణా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. భవిష్యత్తులో కూడా ఆకస్మిక తని ఖీలు నిర్వహి స్తూ ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్‌లు కొనసాగించాలని రవాణా శాఖకు సూచించారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్య తని, విద్యాసం స్థల యాజమాన్యాలు, డ్రైవర్లు, తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా రవాణాశాఖ అధికారి జగదీష్, మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్స్ వరప్రసాద్, స్వర్ణలత తదితర అధికారులు పాల్గొన్నారు.






# మహిళలను కోటీశ్వరులను చేయడమే
# మా ప్రభుత్వ లక్ష్యం

**ఎక్సైజ్ పర్యాటక సంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు**





**నాగర్ కర్నూల్ ప్రతినిధి డిసెంబర్ 22( నినాదం)** కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని తమ ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం కొల్లాపూర్ పట్టణంలోని రాజు గారి కోట ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభా సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తో కలిసి కొల్లాపూర్ పట్టణ పరిధిలోని మెప్మా పరిధిలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశారు. మంత్రి, కలెక్టర్ తో కలిసిముందుగా జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పట్టణంలోని 153 స్వయం సహాయక మహిళా సంఘాలకు రూ. 47,15,000 విలువ గల జంబో చెక్ అందించారు. పట్టణంలోని 10 వేల మంది రాష్ట్ర ప్రభుత్వం తరపున మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ... రాష్ట్రంలో మహిళల ఆత్మ గౌరవాన్ని పెంపొందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం మొదటి సంతకం మహాలక్ష్మి పథకం అమలు చేసి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిందని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను మహిళాభివృద్ధికి ఇస్తుందన్నారు. మహిళలు గ్రామాల్లో పట్టణాల్లో పిల్లల చదువులు, ఫంక్షన్ ల పేరుతో దుబార ఖర్చులు తగ్గించుకొని ఆర్థికంగా బడపడాలని ఆయన సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించి విద్యాభివృద్ధి చెందాలని సూచించారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో అన్నిరకాల పథకాలను మహిళల పేరు మీదనే అమలు చేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, మహాలక్ష్మి పథకం, సోలార్ పవర్ ప్లాంట్‌లు, పెట్రోల్ బంక్, మహిళలకు వడ్డీ లేని ఋణాలు, అద్దెకు బస్సులు అందిస్తుందన్నారు. మహిళలకు నైపుణ్య శిక్షణ, సమావేశ నిర్వహణ కోసం ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణం త్వరలో పూర్తికాబోతున్నదని తెలిపారు. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించడానికి, పేదరికాన్ని తగ్గించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను అందిస్తోందన్నారు. ఈ పథకం ప్రధానంగా స్వయం సహాయక సంఘాల ద్వారా అమలులో ఉందన్నారు. ఈ పథకం ముఖ్య లక్ష్యం మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం, చిన్న వ్యాపారాలు మరియు కుటీర పరిశ్రమలను ప్రోత్సహించడం అని తెలిపారు. వడ్డీ లేని రుణాల వల్ల మహిళలు అప్పుల భారమే లేకుండా తమ ఆర్థిక కార్యకలాపాలను విస్తరించగలుగుతున్నారన్నారు. రుణాలను కిరాణా దుకాణాలు, పాడి పరిశ్రమ, పశుపోషణ, వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలు, హస్తకళలు, కుటీర పరిశ్రమలు వంటి పనుల కోసం వినియోగిస్తారన్నారు. దీనివల్ల మహిళల ఆదాయం పెరిగి కుటుంబ ఆర్థిక స్తితి మెరుగుపడుతుందని, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ వల్ల మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంపొంది, నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ.....

రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాలతో నాగర్ కర్నూల్ జిల్లాలోని మహిళలు ఆర్థికంగా అభ్యున్నతి దిశగా సాధిస్తున్నారని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. జిల్లాలో మహిళల వ్యాపార రంగాల్లో రాణించేలా ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా జిల్లా వ్యాప్తంగా 300 కోట్ల రూపాయల రుణాలను అందించి వ్యాపారులుగా చేయడం జరిగిందని తెలిపారు కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలో ఏడు కోట్ల రూపాయలను మహిళలకు రుణాలు అందజేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు.

జిల్లాలో మహిళలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తులతో పాటు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లను సమర్థవంతంగా నిర్వర్తించే ఆర్థికంగా ఎదుగుతున్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు అదే విధంగా మరింతగా అభివృద్ధి చెందేలా మహిళలు తమ వ్యాపార అభివృద్ధిని సాధించాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.

ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్, మెప్మా అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# సమ్మక్కకు పుట్టింటి సారే...

**ఓడి బియ్యం సమర్పించిన చంద వంశీయులు**





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/ మేడారం (నినాదం):** రెండేళ్లకోసారి జరుపుకునే గిరిజన ఆదివాసీల ఆరాధ్యదైవాలపై సమ్మక్క సారలమ్మ మహాజాతర సందర్భంగా గురువారం సమ్మక్కకు పుట్టింటి సారెను సమర్పించారు. సమ్మక్క సారలమ్మ మహాజాతరకు ఆరు రోజులు ఉండటంతో మండ మెలుగె పండుగ మరుసటి రోజైన గురువారం సమ్మక్క తల్లి పుట్టిన గ్రామమైన బయ్యక్కపేట చంద వంశీయులైన చందా పరమయ్య, లక్ష్మి దంపతులు సారెను సమర్పించారు. ఇంటి నుంచి డోలు వాయిద్యాలతో సమ్మక్క పూజారులు చందా వంశీయులు ఆడబిడ్డలు పిల్ల పాపలతో మేడారం తరలివచ్చి వచ్చి సమ్మక్క గద్దె చేరుకొని పుట్టింటి చీర సారె, ఒడిబియ్యం, పసుపు . కుంకుమ, కొబ్బరి, బెల్లం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సారలమ్మకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చందా వంశీయులు పూజారులు గోపాల్ రావు, రఘుపతిరావు, కళ్యాణ్ కుమార్, వెంకటేశ్వర్లు, గణేష్ స్వామి, కిషన్ రావు, కృష్ణా రాంప్రసాద్, చందా వంశీయుల కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



NINADAM CINEMA

## బోర్డర్-2 విడుదలకు
# గల్ఫ్ దేశాలు నిరాకరణ

సన్నీ డియోల్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'బోర్డర్ 2' జనవరి 23న శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. తాజాగా దీనికి సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో షేర్ అవుతోంది. ఆరు గల్ఫ్ దేశాల్లో 'బోర్డర్ 2' పై నిషేధం విధించినట్లు వార్తలు వస్తున్నాయి. బహ్రెయిన్, కువైట్, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియాతో పాటు యూఏఈ లోనూ 'బోర్డర్ 2'ను నిషేధించినట్లు తెలుస్తోంది. గల్ఫ్‌లోని అన్ని థియేటర్లలో దీన్ని విడుదల చేయడానికి నిర్మాతలు ప్రయత్నిస్తున్నట్లు బాలీవుడ్ మీడియా పేర్కొంది. పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా తెరకెక్కించడం వల్లే ఆయా దేశాలు దీన్ని బ్యాన్ చేసినట్లు తెలుస్తోంది గతేడాది చివర్లో విడుదలై సంచలనం సృష్టిస్తోన్న 'ధురంధర్'పై కూడా ఈ దేశాలు బ్యాన్ విధించిన విషయం తెలిసిందే. దీనిపై జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ చిత్రబృందం ప్రధాని మోదీకి కూడా లేఖ రాసింది. దీన్ని ఎక్కడైనా విడుదల చేసుకోవచ్చని ఎలాంటి అభ్యంతరకర సన్నివేశాలు లేవని సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ ఇచ్చిందని.. ఆ దేశాల్లో దీనిపై నిషేధం విధించడం భావ ప్రకటనా స్వేచ్ఛను అణిచివేయడమేనని ఆ లేఖలో మూవీటీమ్ పేర్కొంది. 'బోర్డర్ 2' విషయానికొస్తే.. భారత్–పాకిస్థాన్ యుద్ధం నేపథ్యంతో తెరకెక్కిన హిట్ మూవీ 'బోర్డర్' 28 ఏళ్ల తర్వాత దానికి సీక్వెల్‌గా రూపొందింది సన్నీ దేవోల్ ప్రధాన పాత్రలో తొలి పార్ట్‌ను జె.పి.దత్తా తెరకెక్కించగా.. రెండో భాగాన్ని అనురాగ్ సింగ్ రూపొందించారు. సీక్వెల్‌లో వరుణ్ ధావన్, దిల్జీత్ దొసాంజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.

# ఓటిటి నెట్‌ఫ్లిక్స్‌లోకి దురంధర్



బాలీవుడ్‌లో ఎలాంటి భారీ అంచనాలు లేకుండా విడుదలై సంచలన విజయాన్ని నమోదు చేసిన లేటెస్ట్ సెన్సేషన్ 'దురంధర్'. దర్శకుడు ఆదిత్య ధర్ తెరకెక్కించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఊహించని రీతిలో దూసుకెళ్లింది. ఇప్పటివరకు ప్రపంచ వ్యాప్తంగా రూ.1400 కోట్లకు పైగా వసూళ్లు సాధించి సరికొత్త రికార్డ్స్ క్రియేట్ చేసింది. ఈ చిత్రంలో రణ్‌వీర్ సింగ్ పవర్‌ఫుల్ పాత్రలో నటించి మరోసారి తన స్టార్‌డమ్‌ను నిరూపించుకోగా, సారా అర్జున్ హీరోయిన్‌గా ఆకట్టుకుంది. దురంధర్ మూవీ త్వరలోనే నెట్‌ఫ్లిక్స్ లో విడుదల కానుంది. తాజా సమాచారం ప్రకారం జనవరి 30 నుంచి దురంధర్ సినిమాను నెట్‌ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ చేయనున్నారు.

# 26న డేవిడ్ రెడ్డి ఫస్ట్ లుక్ విడుదల



మంచు మనోజ్ అభిమానులు ఎప్పుడెప్పుడా ఎదురుచూస్తున్న ఆసక్తికరమైన అప్‌డేట్ వచ్చేసింది. కొంతకాలంగా సినిమాలకు దూరంగా ఉన్న మనోజ్, ఇప్పుడు తన తదుపరి ప్రాజెక్టతో బాక్సాఫీస్ వద్ద గట్టి దెబ్బ కొట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'డేవిడ్ రెడ్డి' కి సంబంధించి కీలక ప్రకటన చేశారు. ఈ సినిమా ఫస్ట్ లుక జనవరి 26న, అంటే రిపబ్లిక డే సందర్భంగా విడుదల చేయబోతున్నట్లు మనోజ్ తన సోషల్ మీడియా ఖాతా ద్వారా అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రకటనతో మెగా యాక్షన్ కోసం ఎదురుచూస్తున్న అభిమానుల్లో ఒక్కసారిగా జోష్ పెరిగింది. ఒక భీకరమైన శకం మొదలవుతోంది అంటూ మనోజ్ పెట్టిన క్యాప్షన్ సినిమా ఏ రేంజ్ లో ఉండబోతుందో హింట్ ఇస్తోంది. ఈ చిత్రానికి హనుమ రెడ్డి దర్శకత్వం వహిస్తుండగా, 'కె.జి.ఎఫ్' ఫేమ్ రవి బస్రూర్ సంగీతాన్ని అందిస్తున్నారు. అంతేకాకుండా, ఎడిటర్ ఉజ్వల్ కులకర్ణి, సుప్రీమ్ సుందర్ వంటి అగ్రశ్రేణి సాంకేతిక నిపుణులు ఈ సినిమా కోసం పనిచేస్తుండటం విశేషం. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, హ్యాష్ ట్యాగ్‌లు చూస్తుంటే మనోజ్ ఈసారి మాస్ అండ్ వయొలెంట్ లుకలోకనిపించబోతున్నట్లు అర్థమవుతోంది.



'వాల్తేరు వీరయ్య' తర్వాత అగ్ర కథానాయకుడు చిరంజీవి, దర్శకుడు బాబీ కలిసి మరో సినిమా చేయబోతున్నారు. . కూతురు సెంటిమెంట్ ప్రధానంగా సాగే కథతో ఈ చిత్రం రూపొందనున్నట్టు

# చిరు మూవీలో కృతిశెట్టి

సమాచారం. ఇందులో కూతురు పాత్ర కోసం కృతిశెట్టి ఎంపిక దాదాపు ఖరారైనట్టు తెలుస్తోంది. ఈ సినిమాలోనే మలయాళ స్టార్ మమ్ముట్టి కూడా ఓ కీలక పాత్రని పోషిస్తున్నారు. దీనిపై త్వరలోనే ప్రకటన రానుంది.



## హిందీ సంక్రాంతికి
# వస్తున్నాంలో రాశీఖన్నా

దక్షిణాదితోపాటు అటు హిందీలోనూ అప్పుడప్పుడూ అవకాశాల్ని అందుకుంటున్న రాశీఖన్నాకి అక్షయ్ కుమార్‌తో కలిసి నటించే అవకాశం సొంతమైనట్టు సమాచారం. తెలుగులో విజయవంతమైన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాని హిందీలో అక్షయ్ కుమార్ కథానాయకుడిగా రీమేక చేస్తున్నారు. ఇందులో భార్య పాత్రలో విద్యాబాలన్ నటిస్తుండగా, ప్రియురాలి పాత్రలో రాశీఖన్నా నటించనున్నట్టు సమాచారం. తెలుగులో మీనాక్షి చౌదరి చేసిన పాత్ర రాశి సొంతమైందన్నమాట. మొదట మీనాక్షి పేరునే పరిశీలించిన చిత్రబృందం, ఆ తర్వాత ఆ పాత్ర కోసం రాశిని ఎంపిక చేసినట్టు తెలుస్తోంది.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787